

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 281, పేజీలు : 10+4 వెల : 6.50



160 మందితో బిజెపి గుజరాత్ అభ్యర్థుల జాబితా 7లో

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. ఐదుగురి మృతి


## ఢిల్లీ లిక్కర్ స్కాం:

# మరో ఇద్దరు అరెస్టు

### వారం రోజుల కస్టడీ

### శరత్‌చంద్రారెడ్డి కీలక సూత్రధారి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్10:** ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన శరత్ చంద్రారెడ్డి, మద్యం వ్యాపారి వినయ్‌బాబును అరెస్ట్ చేసినట్లు ఈడీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఇద్దరికి రూ.కోట్ల విలువైన మద్యం వ్యాపారం ఉందని ఈడీ పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీకి అనుగుణంగా ఈఎండీలు చెల్లించినట్లు శరత్‌పై అభియోగాలున్నాయి. శరత్ చంద్రారెడ్డి అరబిందో గ్రూపులోని కంపెనీలకు,ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ సంస్థలోనూ డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్‌ను ఎఫ్ఆర్ఐలో గతంలో సిబిఐ ఎఫ్ఆర్ఐలో చేర్చింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా సెప్టెంబర్ 21,22,23 తేదీల్లో ఢిల్లీలో శరత్ చంద్రారెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి అనుగుణంగా ఈఎండీలను శరత్ చెల్లించారు. ఈ క్రమంలోనే ఆయన్ను విచారించిన ఈడీ... గురువారం డిల్లీలో అరెస్ట్ చేసింది. ఈ కేసులోనే గతంలో హైదరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పీ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్‌ను సిబిఐ ఆరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. శరత్ చంద్రారెడ్డి,వినయ్‌బాబులను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టుకు తీసుకెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఇద్దరినీ 14 రోజుల కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని ఈడీ తరఫు న్యాయవాది కోరారు. అయితే వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతించింది. ఇరు పక్షాల వాదనలు విన్న స్పెషల్ సిబిఐ కోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. ఇరువురి నిందితులను వారి భార్యలు కలిసేందుకు కోర్టు అనుమతించింది. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్య కుటుంబ సభ్యులు వారిని కలవవచ్చని స్పష్టం చేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డిని కీలక సూత్రదారిగా పేర్కొన్నట్లు ఈడీ ≫2

### యుజిసి నిబంధనల మేరకే నియామకాలు

### యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుపై గవర్నర్‌కు మంత్రి సబిత వివరణ

### ఎటువంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తవు

### 45 నిమిషాల పాటు కొనసాగిన భేటీ

### సమావేశంలో పాల్గొన్న విద్యాశాఖ కార్యదర్శి కరుణ, బోర్డు చైర్మన్ లింబాద్రి



గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైతో సమావేశమైన విద్యామంత్రి సబిత, ఇతర ఉన్నతాధికారులు

## సిఆర్‌బితో రిజర్వేషన్లకు

# సమస్య రాదు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లోని బోధన, బోధనేతర సిబ్బంది నియామకం కోసం ఏర్పాటు చేసిన కామన్ యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు (సిఆర్‌బి)పై గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు ఉన్న అనుమానాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివృత్తి చేశారు. రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లుపై సందేహాలున్నాయని.. వాటిని నివృత్తి చేయాలంటూ గవర్నర్ ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. యూనివర్సిటీ బిల్లుపై సందేహాలను నివృత్తి చేసేందుకు సమయ ఇస్తే.. వచ్చి చర్చిస్తామని విద్యాశాఖ అధికారులు బుధవారం గవర్నర్ కార్యాలయాన్ని కోరారు. గవర్నర్ కార్యాలయాన్ని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఫోన్ ద్వారా గవర్నర్ సమయాన్ని కోరారు. సమయం ఇస్తే విద్యా శాఖ అధికారులతోపాటు విద్యా శాఖ మంత్రి కూడా గవర్నర్‌ను కలిసి వివరణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. దీంతో గవర్నర్ కార్యాలయం గురువారం సాయంత్రం 5 గంటలకు రావాలని సమయం కేటాయించారు. దీంతో గురువారం సాయంత్రం 5 గంలకు విద్యాశాఖమంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ కామన్ యూని వర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల ≫2



## ఎమ్మెల్యేలకు ఎర కేసు:

# ఆ ముగ్గురిని ప్రశ్నిస్తున్న 'సిట్'

### వారి స్టేట్‌మెంట్లతో మరికొందరిని విచారించే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 10:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో ముగ్గురు నిందితులను మొయినాబాద్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సింహయాజీ, రామచంద్రభారతి,నందకుమార్‌ను చంచల్‌గూడ జైల్ నుంచి కస్టడీకి తీసుకొని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భారీ భద్రత నడుమ చంచల్‌గూడ జైలు నుంచి నిందితులను తరలించారు. బయటకు కనిపించకుండా బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనంలో వారిని తీసుకెళ్లారు. నిందితుల న్యాయవాదులసమక్షంలో విచారణ కొనసాగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు నిందితులను విచారిస్తున్నారు.వారి స్టేట్‌మెంట్‌ను వీడియో రికార్డు చేస్తున్నారు. గతంలో నిందితులు పలువురు ప్రముఖుల పేర్లు ప్రస్తావించడంతో దానిపై సిట్ ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉంది. రామచంద్ర భారతి నకిలీ ఆధార్, పాన్,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నారని బంజారాహిల్స్ పోలీస్ట స్టేషన్‌లోనూ మరో కేసు నమోదైంది. దీనిపైనా సిట్ అధికారులు దర్యాప్తు చేసే అవకాశం ఉంది.

# సిట్‌పై భయమెందుకు?

### మొన్న సిబిఐ కావాలని, ఇప్పుడు సిట్ వద్దంటున్న బిజెపి

### వారికి తెలంగాణ వాసులపై విశ్వాసం లేదా?

### సంబంధం లేకుంటే దర్యాప్తు వద్దనడమెందుకు?

### ప్రగతి భవన్‌లో మీడియాతో మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్10:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసు అంశంపై ప్రగతి భవన్‌లో మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బిజెపి నేతలు అడ్డంగా దొరికిపోయారని.. వారి పరిస్థితికుడితిలో పడ్డ ఎలుక చందంగా తయారైందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. గురువారం సాయంత్రం వారు ప్రగతి భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలను కొనేందుకు వచ్చిన మఠాధిపతులు,స్వామీజీలు తెలియదని బిజెపి చెప్పిందని,మరి సంబంధం లేని కేసులో ఎందుకు హైకోర్టు,సుప్రీం కోర్టుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. దర్యాప్తు ఆపాలని ఎందుకు కోరుతున్నారని నిలదీశారు. దీని వెనక ఉన్నది బిజెపినే.. అందుకే సిట్ విచారణ ఆపాలని కోరుతున్నారని ఆరోపించారు. 8 రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేసిందని, తెలంగాణలో కొనుగోలుకు వచ్చి బిజెపి అడ్డంగా దొరికిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం దొంగలను పట్టుకుని జైల్లో పెట్టిందని, ఈ కేసుకు సంబంధం లేకుంటే బిజెపి ప్రధాన కార్యదర్శి కోర్టుకు ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. దర్యాప్తు జరిగితే బండారం బయటపడుతుందని బిజెపికి భయం పట్టుకుందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రస్తావించిందని, వీడియోల సంభాషణల్లో అర్థమైన వ్యక్తి రాహుల్‌గాంధీపై పోటీ చేసిన తుషార్, గవర్నర్ తమిళిసై తుషార్ పేరు ఎందుకు ప్రస్తావించారో తెలియదన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని సిబిఐకి ఇవ్వాలని బిజెపి అంటోందని, తెలంగాణ పోలీసులపై బిజెపికి నమ్మకం లేదా అని ≫2



గురువారం ప్రగతిభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి



ఎమ్మెల్యేగా కూసుకుంట్లచేత ప్రమాణం చేయిస్తున్న స్పీకర్ పోచారం

## ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రమాణ స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్10:** మునుగోడు శాసన సభ్యుడిగా ఎమ్మెల్యే కూసుకుంట్లప్రభాకర్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన ఛాంబర్‌లో ప్రభాకర్‌రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమలు,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఆర్థిక,వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, హోమ్‌శాఖ మంత్రి మహమ్మద్ అలీ, రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు పాల్గొన్నారు. తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, ఇతర ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు,ప్రజాప్రతినిధులు తదితరులు కూడా ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్యేగా గెలుపొందడంపట్ల అభినందనలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నల్లగొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నేత యామ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'మునుగోడు' ఖర్చు

# రూ.627 కోట్లు

### ఓటు అమ్ముకున్న వారిపై కేసులు నమోదు చేయాలి

### అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్10:** మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థులు,ఆయా పార్టీల వారు సుమారు రూ. 627 కోట్లు ఖర్చు చేసినట్లుగా తమ ప్రాథమిక విచారణలో తేలిందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ స్పష్టం చేసింది. పోలైన ఓట్లు రూ.2.25 లక్షలు కాగా, అందులో 75శాతం ప్రజలు ఓట్లు అమ్ముకున్నారని, అంటే1.687 లక్షలు ప్రజలుఓటుకు రూ.9000 చొప్పున ఓట్లు అమ్ముకున్నారని ఈ మేరకు దీని ఖర్చు రూ.152 కోట్లు, మద్యంపై అయిన ఖర్చు (పత్రికలలో వచ్చిన సమాచారం ఆధారంగా) రూ.300 కోట్లు, ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు,మీటింగ్‌లు పెద్ద ఎత్తున జరిగాయని, ప్రతి మీటింగ్‌కు రూ.2.5లక్షల చొప్పున 50 ర్యాలీలు,మీటింగ్‌లకు అయిన ఖర్చు రూ.125కోట్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు, స్థానిక సంస్థల అధిపతులు చేసిన ఖర్చు రూ.50 కోట్లు, మొత్తంగా రూ.627 కోట్లు ఖర్చు అయినట్లుగా లెక్కలు తేలుస్తున్నాయని పేర్కొంది. ఈ వివరాలతో కూడిన మూడు పేజీల లేఖను గురువారంనాడు ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డి రాశారు. మునుగోడు ఎన్నికలపై సమగ్ర విచారణ జరిపించాలని, డబ్బులు అడిగి ఓటు అమ్ముకున్న వారిపై కేసులు వేయాలని ఆయన కేంద్ర ఈసీని డిమాండ్ చేశారు. వచ్చే ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయని,మునుగోడులో జరిగే అవకతవకలు పునరావృతం కావద్దని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరుతున్నదన్నారు. మునుగోడు ఎన్నికల సమయంలో చాలా అవకతవకలు జరిగాయని, రెండు ప్రధానపార్టీలు స్థానికనాయకులను కొనుగోలు చేయడం ప్రారంభించారన్నారు. ఈ విషయాలను పత్రికలలో విస్తారంగా ప్రచురించడం జరిగిందని, వీటన్నింటిని తెలంగాణ ≫2

## కాళేశ్వరంపై 16న

# కేంద్రం సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో పెండింగ్ అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అపరిష్కృతంగా ఉన్న వివిధ అంశాలకు సంబంధించి వాటిని సాధ్యమైనంత త్వరితగతిన పరిష్కరించే దిశగా కేంద్ర దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వాటిపై ఈ నెల 16వ తేదీన కేంద్రం సమీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్ర అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఢిల్లీ నుండి కేంద్ర అధికారులు ఈ సమీక్షను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వెబ్ పోర్టల్‌లో తెలంగాణ ప్రభుత్వం పొందు పరిచిన, కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శాఖలు పేర్కొన్న పలు అంశాలపై కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ ఈ సమీక్షను చేయనుంది. ప్రధానంగా కాళేశ్వరానికి జాతీయ హోదా, ఐటీఐఆర్ ఏర్పాటు, ≫2



## ప్రధాని పర్యటనపై

# కెసిఆర్‌కు లేఖ ఇచ్చాం

### -కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రధానమంద్రి నరేంద్రమోడి పర్యటన గురించి ముందుగానే ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ పంపించామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాముగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభానికి సంబంధించి స్వయంగా కేంద్ర మంత్రి లేఖ రాశారన్నారు. రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు వచ్చిన సిఎం కెసిఆర్ ప్రారంభోత్సవానికి రావడానికి సాకులు చెబుతున్నారన్నారు. ఈనెల 11, 12 తేదీలలో మోడీ పర్యట ఉంటుందన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణతో పాటు ≫2




## రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో

# లీకేజ్

### నిలిచిన యూరియా ఉత్పత్తి

### యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 12న ప్రారంభించనున్న రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలో లీకేజ్ సంఘటన కలవరానికి గురి చేసింది. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారంలో అమ్మోనియా ప్లాంట్‌లో లీకేజ్ ఏర్పడింది. దీంతో బుధవారం రాత్రి నుండి యూరియా ఉత్పత్తి ప్రక్రియ నిలిచిపోయింది. అయితే యుద్ధ ప్రాతి పదికన మరమ్మతులు చేసి గురువారం సాయంత్రం నుండి యూరియా ఉత్పత్తిని తిరిగి ప్రారంభించడంతో ఊపిరి ≫2



గురువారం భువనేశ్వర్‌లో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్

# ప్రధాని పర్యటనపై కెసిఆర్‌కు లేఖ ఇచ్చాం

≫ ఏపిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మోడి పాల్గొంటారన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారులకు భూమి పూజతో పాటు రాముగుండం ఎరువుల కర్మాగారం, రైల్వే ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభిస్తారన్నారు. తెలంగాణలో రూ.9596 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోడి ప్రారంభిస్తారన్నారు.రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణలో యూరియా కొరత లేకుండా పోయిందన్నారు. యూరియా కోసం దేశంలో ఏ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాల్సిన అవసరం లేదన్నారు. యూరియా తయారీలో దేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా సాగుతుందన్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ను అడ్డుకునేందుకు నీమ్ కోటెడ్ యూరియాను ప్రవేశపెట్టామన్నారు. రామగుండం పరిశ్రమ పునరుద్ధరణ కోసం రూ.6300కోట్లు కేంద్రం ఖర్చు చేస్తుందన్నారు. 300 మెగావాట్ల క్యాప్టివ్ పవర్ ప్లాంట్, కార్మికుల కోసం టౌన్‌షిప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 50కేజీల బస్తా యూరియా, తయారీ ఖర్చు రూ.3000 అయితే రైతులకు కేవలం రూ.600లకే ఇస్తున్నామన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పేరుతో రామగుండం ఎరువుల పరిశ్రమ ప్రారంభం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకునే పనులు చేసి విఫలం అయిందన్నారు. పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం తగ్గించేందుకు ప్రధాని ఆదేశాలతో గ్రీనరి పెంచే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అనేక రకాలుగా ఏర్పడిన సమస్యలను అధిగమించి గత రెండు,మూడునెలలుగా ట్రయల్ రన్ చేసి విజయవంతం అయ్యామన్నారు. అటు తెలంగాణలో 2014 నుంచి ఇప్పటి వరకు జాతీయ రహదారులను లక్షా నాలుగువేల కోట్లతో అభివృద్ధి చేసామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రింగ్ రోడ్డు పూర్తయితే తెలంగాణ ముఖ చిత్ర మారిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ఎంత త్వరగా పూర్తిచేస్తే రింగ్ రోడ్డుపనులు అంత త్వరగాపూర్తవుతాయన్నారు.

## గూడెం బాణాసంచా
# కేంద్రంలో పేలుడు
### నలుగురు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబర్10,ప్రభాతవార్త:** పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో గురువారం రాత్రి భారీ విస్ఫోటనం సంభవించింది. అన్నవరం అనే వ్యక్తికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో ఈ భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో నలుగురు చనిపోగా, మరి కొందరు తీవ్రంగా గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. మృతులు, గాయపడిన వారు ఎంతమంది అనేది పూర్తిగా తెలియరాలేదు. ఈ పేలుడు ధాటికి కడియద్ద గ్రామానికి సుమారు పది కిలో మీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించిందంటున్నారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను రెండు ఫైర్ ఇంజిన్లతో అగ్ని మాపక సిబ్బంది అదుపు చేస్తున్నారు. ఘటనా స్థలంలో చెల్లా చెదురుగా మాంసం ముద్దలుగా పడి ఉన్న మృతులు అవయవాలు, తీవ్రంగా కాలిన గాయాలతో హాహాకారాలతో భీతావహ పరిస్థితి నెలకొంది.

## స్వరం మార్చిన సంజయ్‌రౌత్

**ముంబయి, నవంబరు 10:** మనీలాండరింగ్ కేసులో 100 రోజుల జైలు జీవితం తర్వాత, శివసేన ఉద్ధవ్ థాకరే వర్గానికి చెందిన ఫైర్‌బ్రాండ్, ఎంపి సంజయ్‌రౌత్ స్వరంలో మార్పు వచ్చింది. వీలు చిక్కినప్పుడల్లా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను, బిజెపి నేతలను ఆయన విమర్శిస్తుంటారు. కానీ, ప్రస్తుతానికి ఆయన విమర్శలను పక్కన పెట్టినట్లు కనిపిస్తోంది. జైలు నుంచి విడుదలైన తర్వాత గురువారం ముంబైలోని బంధూప్‌లో తన నివాసం బయట మీడియాతో రౌత్ మాట్లాడారు. ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్‌ను ఈ రోజు కలుస్తాను. ప్రజలకు సంబంధించి పనుల కోసం రెండు నుంచి నాలుగు రోజుల్లో డిప్యూటీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను సైతం కలుస్తా. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోనూ సమావేశం అవుతాను అని చెప్పారు. ఇక అందరినీ ఆశ్చర్యానికి గురిచేసే మరో అంశం ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని కూల్చి ఏర్పాటైన ప్రస్తుత సర్కారును రౌత్ ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మంచి నిర్ణయాలు తీసుకుందంటూ, వ్యతిరేకించాలన్న దృష్టితో వ్యతిరేకంగా మాట్లాడబోనన్నారు.

# రిజర్వేషన్లకు సమస్య రాదు

≫ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ గవర్నర్‌తో భేటీ అయ్యారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు మూలంగా రిజర్వేషన్లను ఎలా అమలు చేస్తారని గవర్నర్ ప్రశ్నించగా.. కామన్ బోర్డు ద్వారా జరిగే రిక్రూట్‌మెంట్‌లో రిజర్వేషన్లకు ఎటువంటి ఇబ్బంది రాదని.. గతంలో కొనసాగిన మాదిరిగానే కొనసాగుతాయని తెలిపారు. అలాగే రిక్రూట్‌మెంట్ నిబంధనలు కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిబంధనలకు అనుగుణంగా జరుగుతాయని స్పష్టం చేశారు. వీటితోపాటు నియామకాల సందర్భంగా ఎటువంటి న్యాయ పరమైన సమస్యలు కూడా తలెత్తవని గవర్నర్‌కు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యా శాఖ ఉన్నతాధికారులు గవర్నర్‌కు వివరించారు. అలాగే గతంలో ఉన్న విధానం కాకుండా కొత్తగా చేపట్టనున్న విధానం మూలంగా ఎటువంటి సౌలభ్యం ఉండనుందో.. నియామకాలు జరిపే పద్ధతి ఎలా కొనసాగించనున్నారో కూడా గవర్నర్ వివరించారు. గవర్నర్‌తో విద్యా శాఖ మంత్రి, అధికారుల భేటీ సుమారు 45 నిమిషాలపాటు కొనసాగింది. గవర్నర్‌తో జరిగిన సమావేశం మొత్తాన్ని కూడా రాజ్‌భవన్ సిబ్బంది వీడియో రికార్డింగ్ చేసినట్టు సమాచారం.

**పూర్తి పారదర్శకతతో నియామకాలు చేపట్టాలి: గవర్నర్ సూచన**

రాష్ట్రంలోఇ 10 యూనివర్సిటీల్లో కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా చేపట్టబోయే నియామకాల్లో పూర్తి పారదర్శకత ఉండాలని గవర్నర్ తమిళసై సౌందరరాజన్ మంత్రి, అధికారులకు సూచించారు. నిష్పాక్షిక పద్ధతిలో వీలైనంత త్వరంగా రిక్రూట్‌మెంట్‌ను చేపట్టాలన్నారు. యూజీసీ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో లైబ్రరీ సౌకర్యాలు మరియు డిజిటల్ వనరులను ప్రాధాన్యతా క్రమంలో విద్యార్థులకు అందజేయాలన్నారు. యూనివర్సిటీల సర్వతోముఖాభివృద్ధికి పూర్వ విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కోసం అన్ని యూనివర్సిటీల్లో ఛాన్సలర్ కనెక్ట్ ద్వారా చేపట్టాలని సూచించారు.

# 'మునుగోడు' ఖర్చు రూ.627 కోట్లు

≫ ఎన్నికల అధికారికి తాము తెలిపినప్పటికీ చర్యలేమీ తీసుకోలేదని పేర్కొన్నారు. గత నెల నుంచి రాజకీయ పార్టీలు మునుగోడు ప్రజలను అవినీతిపరులుగా, తాగుబోతులుగా తయారు చేశారని, మునుగోడులో మద్యం ఏరులై పారిందని, అలాగే వడగళ్ల వానలాగ కరెన్సీ నోట్లు కురిశాయని పేర్కొన్నారు. ఈ విషయాలు అందరికీ కనిపించినా రిటర్నింగ్ అధికారికి, వారి ఎన్నికల సిబ్బందికి కనిపించలేదన్నారు. టీవీ చానెళ్లలో మునుగోడు ప్రజలు ఏ విధంగా డబ్బులు అడుగుతున్నారో అలాగే రాజకీయ పార్టీలు ఏ విధంగా వారికి డబ్బులు పంచుతున్నారో వివరంగా రికార్డు చేయబడ్డాయని తెలిపారు.. కొన్ని గ్రామాల్లో ప్రజలు నో మనీ నో ఓటు అని ప్లకార్డులు పట్టుకుని అసలు పోలింగ్ స్టేషన్‌కే వెళ్లలేదన్నారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత పార్టీ ఏజెంట్లు వచ్చి వారికి డబ్బు ఇచ్చిన తర్వాతే మూడు గంటలకు పోలింగ్ మొదలై రాత్రి 11 గంటల వరకు జరిగిందన్నారు. ప్రజలు టీవీ కెమెరాల ముందుకు వచ్చి ఒక పార్టీ మొదట తమకు ఓటుకు 3వేలు ఇవ్వగా 2వ పార్టీ 4వేలు ఇచ్చిందని, దానిపై మొదటి పార్టీవారు మరో రెండు వేలు అనగా, మొత్తంగా ఐదువేలు ఇచ్చినారని, రెండు పార్టీలు కలిపి రూ.9వేలు ఇచ్చారని తెలిపారని, ఈ విధంగా మునుగోడు ప్రజలు తమ ఓటును రూ. 9వేలకు అమ్ముకున్నారని,విందులు,మద్యం వంటివి అదనమని వివరించారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఎన్నికలలో పార్టీ తరఫున పనిచేశారని వార్తలు వచ్చాయని ఆ లేఖలో పేర్కొన్నారు.

# మరో ఇద్దరు అరెస్టు

≫ అధికారులు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ మార్కెట్‌లో 30శాతం తన గుప్పిట్లో పెట్టుకున్నారని,బినామీ కంపెనీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా 9 రిటైల్ జోన్స్‌ను శరత్‌రెడ్డి పొందారని కస్టడీ రిపోర్ట్‌లో ఈడీ పేర్కొంది, శరత్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సౌత్ గ్రూప్ ఏర్పాటు చేశారని ఈడీ స్పష్టం చేసింది. సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లు, వినయ్‌నాయర్ ద్వారా రూ.100 కోట్లు ముడుపులు చెల్లించారని,శరత్‌చంద్రారెడ్డికి చెందిన 3 కంపెనీల ద్వారా ఇప్పటి వరకు రూ.64.35 కోట్లు అక్రమంగా సంపాదించారని ఈడీ తెలిపింది. రూ.60 కోట్లు ఇండో స్పిరిట్స్ కంపెనీకి తరలించాలని ఈడీ వెల్లడించింది. ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ క్లీయర్‌గా కనిపిస్తున్నందునే ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోరుతున్నామని కోర్టుకు విన్నవించారు.

**ఈడీ అధికారులు ఉద్యోగుల్ని వేధిస్తున్నరు**

కేసుకు సంబంధించిన వాదనలు వినిపించిన శరత్‌చంద్రారెడ్డి తరఫు లాయర్..లిక్కర్ స్కామ్‌లో ట్రైడెంట్, ఆర్గోనామిక్స్,అవంతిక కంపెనీల పాత్ర ఉందని ఈడీ ఆరోపిస్తోందని అన్నారు. వాటిపై శరత్‌రెడ్డి కంట్రోల్ ఉన్న విషయాన్ని సదరు కంపెనీ ఉద్యోగులు చెప్పారని ఈడీ పేర్కొన్న విషయాన్ని కోర్టుకు తెలిపారు. శరత్ వద్ద పనిచేసే ఉద్యోగి విచారణకు వెళ్లి వచ్చిన తర్వాత అతని వినికిడి శక్తి దెబ్బతిందని,దీన్ని బట్టి స్టేట్‌మెంట్స్ ఎలా రికార్డు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కేసు విషయంలో ఈడీ ప్రొసీజర్ ఫాలో కావడం లేదన్న లాయర్... శరత్‌చంద్రారెడ్డి కంపెనీ ఉద్యోగులను ఈడీ అధికారులు వేధిస్తున్నందున చాలామంది ఉద్యోగాలు వదిలివెళ్తున్నారని కోర్టుకు చెప్పారు. శరత్‌రెడ్డి కంపెనీ ఉద్యోగిని గాయపరిచారంటూ ఆయన తరఫు లాయర్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. శరత్‌రెడ్డి అరెస్ట్ అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడం వెనుక అంతర్యం ఏంటని ఈడీ ఈరఫు న్యాయవాది ప్రశ్నించారు.



గురువారం హిమాచల్ ప్రదేశ్‌లోని గురుద్వారాను సందర్శించిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# సిట్‌పై భయమెందుకు?

≫ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఓట్లు కావాలని కానీ, తెలంగాణ పోలీసుల విచారణ అక్కర లేదా? అని ప్రశ్నించారు. బిజెపికి నిజాయితీ,చిత్తశుద్ధి ఉంటే సిట్ విచారణకు సహకరించాలని చెప్పారు. ఎమ్మెల్యేలు కొనుగోలు అంశంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు సిట్ వేశామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బిజెపి పెద్దలు ఉన్నారని మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.

**సంబంధం లేకపోతే సిట్ ఆపాలని ఎందుకు కోర్టుకు వెళ్లారు?**

ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో బిజెపికి సంబంధం లేకపోతే సిట్ ఆపాలని ఎందుకు కోర్టుకు వెళ్లారని మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. పార్టీ పెద్దలకు సంబంధం లేకుంటే బిజెపి నేతలు ఎందుకు వణుకుతున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం బయట పడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో బిజెపి చర్యలతో సానుకూల ఫలితాలు సాధించిందని నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో మాత్రం ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయారని విమర్శించారు. తప్పుని ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తమ విధానాలతోనే ప్రజాస్వామ్య ఫలితాలు అందుతాయని,మంచి పాలనను ప్రజలు హర్షిస్తేనే పార్టీల మనుగడ ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల మద్దతు లేకున్నా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను బిజెపి కూలదోస్తుందని ఆరోపించారు. బిజెపి తమదైన ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటోందని, పలు రాష్ట్రాల్లో మెజారిటీ లేకున్నా బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తోందన్నారు.

# ఎరువుల ఫ్యాక్టరీలో లీకేజ్

≫ పీల్చుకున్నారు. రామగుండం ఫెర్టిలైజర్స్‌ను ఈ నెల 12వ తేదీన ప్రధానమంత్రి మోదీ జాతికి అంకితం చేయనున్న తరుణంలో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఫ్యాక్టరీలో ఎరువుల ఉత్పత్తి ప్రక్రియకు అంతరాయం ఏర్పడడం చర్చనీయాంశమైంది. కాగా బొగ్గుతో నడిచే రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నష్టాల కారణంగా 1990లో మూసివేశారు. తదుపరి గ్యాస్ ఆధారితంగా పునరుద్ధరణకు కేంద్రం చర్యలు చేపట్టింది.

ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) 26 శాతం, ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ (ఈఐఎల్) 26 శాతం, ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్‌సీఐఎల్) 11 శాతం, తెలంగాణ ప్రభుత్వం 11 శాతం, డెన్మార్క్ దేశానికి చెందిన ల్డార్ టాప్స్ కంపెనీ 11.7 శాతం, గ్యాస్‌ను సరఫరా చేసే గెయిల్ సంస్థకు 14.3 శాతం చొప్పున వాటాలతో కూడిన భాగస్వామ్య విధానంలో రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ పున:నిర్మాణానికి ఏర్పాట్లు జరిగాయి. ఇందులో భాగంగా 2015 సెప్టెంబరు నెల 25వ తేదీన ఈ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభించారు. 2016 అగస్టు 7వ తేదీన ప్రధానమంత్రి మోదీ ఈ ప్లాంట్ కోసం శంకుస్థాపన చేశారు. 2018 డిసెంబర్ నాటికి ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి ఎరువుల ఉత్పత్తి చేయాలనుకున్నప్పటికీ వర్షాలు వంటి కారణలతో జాప్యం జరిగింది. చివరకు 2020 సంవత్సరంలో ఫ్యాక్టరీని ప్రారంభించాల్సిన తరుణంలో కరోనా వైరస్ కారణంగా వీటి పనులు నిలిచిపోయాయి. క్రమేపీ కరోనా నుండి కోలుకుంటున్న తరుణంలో రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి చేసి 2021 సంవత్సరం మార్చి నెలలో ట్రయల్ రన్ చేశారు. ఏటా 13 లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో దీన్ని నిర్మించారు.

దేశ వ్యాప్తంగా ఏటా 300 లక్షల టన్నుల యూనియా వినియోగిస్తుండగా, 240 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. ఈ లోటును భర్తీ చేసేందుకు దేశ వ్యాప్తంగా మూతపడిన 5 ఫ్యాక్టరీలను పున:ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మొదటిగా తెలంగాణలో రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యాయి. ఇక్కడ తయారు చేసే యూరియాలో తెలంగాణకు 6.50 లక్షల టన్నులు, మిగిలింది ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు సరఫరా చేయనున్నారు.

## వారం - వర్జ్యం

11-11-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
తదియ సా.05-49; మృగశిర ఉ.06-00
వర్జ్యం ఉ.10-00 ల 11-44
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**సింహం:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** చిరు వ్యాపారులకు పెట్టుబడులు లాభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. వ్యాపారులకు పోటీ అధికం.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 30

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్10:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 30 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,732పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6819మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79, 95,386మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36, 300మంది కోలుకోగా (99.47శాతం) బుధవారం 66 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 321కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 18 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కేంద్రం సమీక్ష

≫ గిరిజన విశ్వవిద్యాలయం స్థాపన, పెండింగ్‌లో ఉన్న ఎన్డీఆర్ఎఫ్ నిధులు, బీఆర్‌జీఎఫ్ నిధులు, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, హ హైదరాబాద్ అభివృద్ధికి నిధుల సమస్య, ఐఐఎం ఏర్పాటు, కొత్త విమానాశ్రయాలను నెలకొల్పడం, ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ వంటి అంశాలపై సమీక్ష జరపనున్నారు. ఈ విధంగా వెబ్ పోర్టల్‌లో రాష్ట్ర ప్రభుత్వం 24 అంశాలను పొందుపరచగా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన మరో 13 అంశాలు మొత్తం 37 అంశాలు ఉన్నాయి. వీటిపై కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్‌కు చెందిన ఉన్నతాధికారులు రాష్ట్ర అధికారులతో చర్చించనున్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:10/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 172347
2nd Prize Rs.7000/- 21160
3rd Prize Rs.3500/-
00100 12585 16457 20322 45762
57127 61795 71025 71240 95103
4th Prize Rs.200/-
1091 1468 2329 3654 4406 4443 6820
7477 9593 9941
5th Prize Rs.100/-
1835 2303 2540 4335 4664 6007 7325
7643 8171 8590
6th Prize Rs.50/-
0040 1935 4184 5835 6868 7742 9322
0063 2025 4495 6005 6971 7759 9334
0106 2039 4537 6023 6995 7775 9537
0168 2050 4538 6144 7067 7787 9587
0191 2386 4821 6228 7096 7828 9610
0403 2848 4893 6268 7098 7923 9654
0532 2856 4988 6272 7134 8003 9661
0629 3003 5036 6319 7149 8156 9735
0963 3024 5101 6401 7311 8247 9919
1168 3129 5626 6405 7355 8815 9939
1294 3172 5668 6443 7427 8915
1343 3327 5699 6540 7545 9000
1467 3454 5719 6591 7548 9006
1676 3517 5727 6760 7639 9130
1843 3519 5734 6786 7725 9140

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 797468
2nd Prize Rs.7000/- 10469
3rd Prize Rs.3500/-
23130 28430 49396 64436 77943
81397 90089 92634 93152 97187
4th Prize Rs.200/-
0491 0612 1140 2308 3390 3546 6234
7267 7664 8210
5th Prize Rs.100/-
0935 1737 3087 3439 4978 5148 5522
7520 7535 8790
6th Prize Rs.50/-
0011 1663 2752 4313 5884 7200 8805
0176 1898 2890 4600 5893 7333 8830
0340 1994 3158 4722 5934 7556 8851
0353 2013 3244 4768 5993 7729 8919
0463 2016 3296 4911 6053 7755 9136
0547 2131 3431 4980 6097 7798 9409
0549 2160 3531 5023 6135 7982 9470
0641 2163 3542 5042 6300 8147 9604
0725 2341 3886 5173 6345 8207 9810
0751 2505 4057 5279 6657 8213 9812
0784 2527 4130 5445 6754 8413
0865 2662 4168 5446 6755 8480
0941 2669 4213 5504 7014 8561
1046 2687 4220 5625 7025 8650
1645 2732 4250 5665 7163 8764

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:10/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 243873
2nd Prize Rs.7000/- 23396
3rd Prize Rs.3500/-
09829 12800 26430 30045 43852
48759 62323 64751 78987 85103
4th Prize Rs.200/-
0148 0450 2034 2590 2976 3523 5669
6085 6183 9608
5th Prize Rs.100/-
0961 2970 3443 3918 4853 5422 5927
9017 9489 9759
6th Prize Rs.50/-
0301 1393 2948 4408 6397 7612 9170
0433 1533 3101 4556 6404 7640 9309
0489 1728 3108 4649 6497 7785 9350
0671 2056 3220 4720 6499 7906 9390
0678 2246 3257 4869 6516 7929 9648
0763 2297 3459 5196 6577 7957 9690
0804 2303 3592 5320 6652 8006 9717
0959 2347 3606 5369 6761 8090 9726
0986 2351 3636 5459 6806 8447 9734
1159 2364 3940 5633 6971 8754 9872
1179 2365 3998 5842 7017 8823
1240 2583 4115 5988 7120 8824
1268 2618 4133 6000 7144 8832
1281 2733 4141 6046 7168 8872
1372 2815 4269 6282 7263 8882

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 742396
2nd Prize Rs.7000/- 24118
3rd Prize Rs.3500/-
13493 15010 18958 23971 46911
61720 79709 83979 84212 89753
4th Prize Rs.200/-
2139 2219 2601 3054 4016 4484 5022
6515 7408 8838
5th Prize Rs.100/-
0371 1036 2623 2942 3746 3792 5550
6698 6990 9419
6th Prize Rs.50/-
0063 1928 3007 4284 6675 7938 9373
0124 1960 3072 4545 6804 7994 9413
0192 2003 3193 4796 7102 8267 9462
0298 2010 3291 4959 7152 8293 9476
0436 2167 3433 5160 7186 8312 9478
0460 2182 3552 5305 7369 8490 9657
0518 2250 3629 5315 7459 8491 9747
0576 2295 3645 5350 7496 8494 9815
0886 2336 3723 5609 7511 8582 9846
0894 2378 3790 5615 7632 8794 9939
0915 2442 3842 5655 7693 8827
0981 2489 3878 5731 7778 8985
1069 2649 3890 5790 7811 9026
1189 2734 4152 6056 7828 9144
1343 2968 4190 6356 7936 9171

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:10/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 567423
2nd Prize Rs.7000/- 54003
3rd Prize Rs.3500/-
01210 12307 13276 26128 26990
36326 38539 43285 59968 67668
4th Prize Rs.200/-
1766 3665 3737 4536 4611 5479 6952
8690 9572 9747
5th Prize Rs.100/-
0040 0181 0373 1598 2220 4522 6955
7234 7677 9275
6th Prize Rs.50/-
0098 1725 2968 4442 5708 7159 8692
0241 1751 3151 4505 5724 7286 8747
0255 1919 3420 4507 5850 7328 8829
0317 1924 3425 4726 5882 7732 8848
0386 1938 3478 4813 5943 7783 8865
0454 1982 3485 4844 5957 7896 9038
0679 2010 3596 4853 6210 7989 9157
0818 2273 3715 4880 6249 8003 9297
1071 2388 3789 4907 6265 8109 9499
1092 2454 3923 5149 6381 8197 9634
1175 2505 3988 5164 6538 8221
1177 2595 4111 5316 6703 8330
1266 2695 4213 5577 6834 8479
1526 2703 4318 5601 6926 8617
1695 2915 4378 5669 7021 8652

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 386742
2nd Prize Rs.7000/- 23016
3rd Prize Rs.3500/-
09339 12100 17174 25262 31484
47962 70447 77869 86011 92360
4th Prize Rs.200/-
0502 1881 2981 6177 6277 6356 6534
7312 7877 9704
5th Prize Rs.100/-
0426 1439 2671 3107 3773 4511 5258
7624 8568 8601
6th Prize Rs.50/-
0330 2052 3596 5471 6799 7469 9358
0456 2064 3599 5509 6829 7496 9382
0457 2128 3672 5558 6854 7526 9387
0512 2168 3901 5665 6887 7844 9446
0663 2333 3909 5713 6930 8204 9496
0695 2372 3916 5812 7041 8215 9535
0800 2412 3966 5845 7102 8322 9613
1146 2428 4186 5970 7142 8384 9672
1150 2707 4596 6038 7163 8469 9701
1368 2754 4846 6095 7207 8562 9711
1397 2918 4853 6118 7210 8581
1535 3119 5194 6358 7247 8693
1664 3220 5311 6517 7269 9037
1846 3246 5364 6518 7395 9087
1901 3529 5393 6792 7446 9289

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:10/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 643308
2nd Prize Rs.7000/- 08172
3rd Prize Rs.3500/-
01869 23482 41496 44211 50053
57418 64851 73518 87803 89336
4th Prize Rs.200/-
0750 4865 5003 5908 7884 8299 8951
9042 9447 9914
5th Prize Rs.100/-
1287 1329 1478 2229 2555 2594 6821
9408 9847 9995
6th Prize Rs.50/-
0039 1899 3829 4911 6326 7763 9285
0204 2163 4076 4955 6403 7857 9324
0223 2494 4084 5038 6451 7954 9339
0308 2678 4096 5048 6597 7984 9592
0337 2773 4097 5098 6615 7991 9693
0737 2810 4150 5153 6808 8101 9713
1104 2867 4203 5240 6875 8226 9761
1193 2929 4412 5247 6999 8298 9926
1219 2954 4432 5465 7119 8398 9960
1365 3079 4453 5784 7215 8443 9984
1467 3139 4658 5822 7224 8528
1475 3394 4680 5946 7301 8624
1505 3432 4735 6051 7333 8723
1594 3631 4746 6144 7417 9092
1884 3635 4841 6263 7668 9148

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 822519
2nd Prize Rs.7000/- 02123
3rd Prize Rs.3500/-
12633 36035 46451 46669 53619
54320 57445 63200 73510 93037
4th Prize Rs.200/-
0380 0688 0694 0987 1862 2281 3265
4611 9002 9250
5th Prize Rs.100/-
0335 0795 4298 5228 7188 7735 7981
8575 8842 9643
6th Prize Rs.50/-
0041 1721 3087 4132 5376 7508 8993
0077 1904 3161 4196 5413 7559 9173
0161 1907 3225 4271 5880 7659 9369
0399 1923 3304 4309 5902 7802 9562
0471 1979 3450 4562 6186 8133 9713
0524 2045 3466 4589 6204 8173 9718
1038 2046 3528 4771 6250 8200 9795
1421 2084 3533 4835 6343 8221 9840
1427 2366 3599 4948 6552 8227 9977
1432 2524 3629 5050 6794 8323 9988
1433 2650 3654 5112 6820 8473
1470 2717 3745 5185 7337 8474
1497 2725 3821 5231 7340 8503
1532 2889 4014 5256 7380 8856
1681 2961 4080 5372 7428 8967

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:10/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 825147
2nd Prize Rs.7000/- 48920
3rd Prize Rs.3500/-
10905 16232 17723 22980 52894
59426 83533 92893 96127 99858
4th Prize Rs.200/-
2617 3201 3672 4133 4139 4571 6737
6797 8651 9672
5th Prize Rs.100/-
0743 1397 1764 1807 3625 3747 4273
5442 8997 9887
6th Prize Rs.50/-
0024 1721 3499 4973 6438 7732 8501
0109 1818 3567 5027 6476 7781 8656
0516 1847 3813 5081 6591 7894 8695
0567 1983 4070 5174 6806 7906 8718
0608 2054 4124 5195 6887 7934 8937
0622 2113 4159 5340 6920 7948 9193
0731 2436 4243 5347 6951 7976 9492
0813 2465 4248 5436 7127 8039 9730
0840 2801 4323 5448 7171 8055 9740
1233 2839 4500 5601 7242 8072 9747
1280 2967 4684 5835 7305 8190
1420 2969 4727 5991 7373 8250
1480 3243 4735 6263 7383 8271
1513 3302 4831 6389 7534 8358
1661 3485 4891 6403 7659 8361

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 336427
2nd Prize Rs.7000/- 68607
3rd Prize Rs.3500/-
10831 19216 20466 32146 50630
56939 62918 82598 93728 98951
4th Prize Rs.200/-
0770 1236 2177 3138 3946 4550 6866
7723 8410 8608
5th Prize Rs.100/-
0375 0621 1213 2251 6235 7480 7551
9101 9201 9711
6th Prize Rs.50/-
0606 2277 4042 5532 7111 8293 9157
0622 2324 4046 5550 7183 8408 9170
0969 2411 4188 5653 7363 8575 9220
1058 2865 4235 5679 7479 8609 9230
1254 2889 4343 5839 7549 8662 9258
1451 3030 4375 5905 7602 8672 9567
1501 3226 4392 5954 7675 8792 9710
1506 3358 4483 6110 7744 8880 9803
1618 3450 4535 6203 7937 8908 9818
1642 3498 4627 6406 8003 8968 9939
1748 3642 4681 6467 8055 8989
1783 3745 4932 6572 8072 9006
1905 3809 5002 6605 8110 9023
1979 3829 5115 6809 8149 9026
2145 3955 5219 6926 8283 9058

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:10/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 241529
2nd Prize Rs.7000/- 63740
3rd Prize Rs.3500/-
17316 28237 28739 39407 41135
52301 63247 74547 85622 96705
4th Prize Rs.200/-
0749 2668 3448 4084 5399 5981 6646
7453 7767 8831
5th Prize Rs.100/-
1044 2481 3107 3183 3569 4664 5321
5651 7547 8733
6th Prize Rs.50/-
0033 1660 2486 4553 5895 6822 8369
0040 1692 2507 4617 6163 6840 8452
0115 1724 2535 4639 6187 7312 8632
0293 1750 2574 4717 6337 7485 8723
0525 1773 2826 4858 6379 7523 8843
0825 1774 2863 4938 6385 7631 8978
0891 1839 3005 5060 6407 7754 9076
0951 1904 3130 5200 6502 7783 9667
0966 1905 3576 5269 6505 7863 9793
1070 1925 3702 5329 6592 7866 9815
1072 2036 3833 5447 6610 7886
1116 2043 3995 5607 6612 7935
1405 2210 4218 5664 6739 8158
1446 2241 4313 5728 6749 8202
1593 2430 4346 5880 6819 8351

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 816635
2nd Prize Rs.7000/- 73136
3rd Prize Rs.3500/-
16331 27377 38528 38743 49560
51124 62388 73949 84989 95434
4th Prize Rs.200/-
1165 3148 3224 4212 5252 7058 8006
8385 9023 9057
5th Prize Rs.100/-
3004 4198 4329 6065 6243 6896 7572
7763 8125 8418
6th Prize Rs.50/-
0152 1881 3294 4343 6265 7347 8705
0201 1915 3385 4520 6425 7427 8727
0328 2079 3410 4658 6447 7766 8783
0461 2081 3450 4818 6457 7782 8843
0603 2136 3451 5010 6762 7805 8971
0639 2168 3480 5017 6832 7985 9084
0653 2269 3545 5146 6835 8063 9234
0693 2300 3692 5150 6840 8080 9321
0734 2535 3695 5335 6915 8086 9500
0885 2622 3992 5435 6985 8355 9732
0933 2653 4026 5606 7051 8361
1541 2740 4039 5764 7128 8423
1543 3035 4113 5949 7219 8620
1664 3094 4160 6117 7228 8629
1810 3137 4323 6218 7313 8675



## ప్రచారంలో ఆగిన బస్సును ముందుకు తోసిన కేంద్రమంత్రి ఠాకూర్!

**సిమ్లా, నవంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీఎ న్నికల వేళ అభ్యర్థులతో పాటు ప్రచారానికి వచ్చిన కేంద్ర మంత్రులు, ప్రతినిదులుసైతం చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తుంటారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ తమకు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తిచేయడం సహజమైన పరిణామం. ఇదేక్రమంలో రాష్ట్రంలో పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ తన పర్యటనలో రోడ్డుపై ఒక బస్సు ఆగిపోయి ఉండటాన్ని గమనించారు. సహచర నేతలతో కలిసి ఆ బస్సును ముందుకుతోసి స్టార్ట్ అయ్యేందుకు సహకరించడంతోపాటు రాష్ట్రంలో బిజెపికి మరొక్కసారి అవకాశం ఇవ్వాలని బస్సులోని ప్రయాణీకులకు విజ్ఞప్తిచేసారు. అంతేకాకుండా రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మరింతగామెరుగుపరిచి ప్రజలకు మరిన్న సౌకర్యాలు కల్పిస్తామని, గతంలో అధికారంలోకి వచ్చిన బిజెపి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ బస్సులో ప్రయాణికుల వద్ద ఏకరువుపెట్టారు. ఇరుకురోడ్డులో బస్సుబ్రేక్‌డౌన్ అయి ట్రాఫిక్ ఇబ్బంది రావడంతోకాన్వాయ్ వాహనంనుంచి కిందకు దిగి మంత్రి అనురాగ్‌ఠాకూర్ సమాచారం తెలుసుకున్నారు. డ్రైవర్, ప్రయాణీకులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు కూడా తెలుసుకున్నారు. బస్సు కదిలిన తర్వాత ట్రాఫిక్ క్లియర్ కావడంతో తన ప్రచార కాన్వాయ్‌తో మంత్రి ఠాకూర్ వెళ్లిపోయారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలి

### కొమురవెల్లి మల్లన్నస్వామిని దర్శించుకున్న గవర్నర్ తమిళిసై

**కొమురవెల్లి, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంతోపాటు దేశంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని కొమురవెల్లి మల్లన్నస్వామిని వేడుకున్నట్లు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని అమె గురువారం దర్శించుకుని మల్లన్నకు పట్నాలువేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమె మాట్లాడుతూ పురాతన, అతిశక్తివంతమైన మల్లికార్జునస్వామిని కార్తీక మాసంలో దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొమురవెల్లికి రైల్వేలైన్ త్వరగా పూర్తి య్యేలా రైల్వేశాఖ మంత్రితో మాట్లాడి త్వరగా పనులు పూర్తయ్యేలా చూస్తానని తెలిపారు. అంతకుముందు గవర్నర్‌కు అలయవర్గాలు ఘనస్వాగతం పలికారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా స్వామివారిని దర్శించుకు న్నారు. గవర్నర్‌కు అలయ అర్చకులు తీర్థప్రసాదాలు, స్వామివారి మెమెం టోను అందజేశారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ గీస బిక్షపతి, ఇఒ బాలాజీ, జడ్పీటిసి సిద్దప్ప, ఎంపిపి తలారి కీర్తనకిషన్, సర్పంచ్ సార్ల లత కిష్టయ్య, అలయ అధికారులు, డైరెక్టర్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చందానగర్‌లో మానేపల్లి జ్యుయెలర్స్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ మంది అభిమానించే అభరణాల బ్రాండ్ మానేపల్లి జ్యువెలర్స్ తమ ఐదవ ప్రత్యేక ఆభరణాల స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. దీంతో పాటుగా తమ ప్రత్యేక వివాహ, వధువుల ఆభరణాలను సైతం విడుదల చేసింది. మానేపల్లి జ్యువెలర్స్ సిఎండి మానేపల్లి రామారావు సతీ సమేతంగా హైదరాబాద్ చందానగర్‌లో గురువారం అతి పెద్ద వివాహ ఆభరణాల షోరూమ్‌ను ప్రారంభించారు. నటి, మానేపల్లి జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ మెహ్రీన్ కౌర్ ఈ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్టోర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆభరణాల కలెక్షన్‌తో పాటు వివాహాభరణాలను మోడల్స్‌తో కలిసి మెహ్రీన్ కౌర్ ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మానేపల్లి జ్యువెలర్స్ డైరక్టర్లు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణలు మాట్లాడుతూ చందానగర్ వద్ద తమ ప్రత్యేకమైన ఆభరణాల షో రూమ్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. వివాహ ఆభరణాలతో పాటుగా, ఈ షోరూమ్‌లో ప్రత్యేకంగా వజ్రాభరణాలు, లైట్ వెయిట్ గోల్డ్ జ్యువెలరీ, సంప్రదాయ ఆభరణాలు కూడా ప్రదర్శిస్తామని వివరించారు. త్వరలోనే సుచిత్ర సర్కిల్ వద్ద మరో షోరూమ్‌ను తెరువనున్నామని తెలిపారు. వినియోగదారులు తమ పట్ల చూపుతున్న అభిమానం కారణంగానే ఈ మైలు రాళ్లను చేరుకోగలుగుతున్నామని తెలియచేశారు.



## తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్‌గా సోమ భరత్‌కుమార్

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్‌గా సోమ భరత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. లాలాపేట్‌లోని విజయా డెయిరీలో నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, హాజరై భరత్‌కుమార్‌ను శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్‌రెడ్డి, పశుసంవర్థక శాఖ కార్యదర్శి అదర్‌సిన్హా, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సంస్థానం విముక్తికి బాటలు వేసిన వీరబైరాన్‌పల్లి

## రజాకార్లకు ఎదురొడ్డి ప్రాణాలు వదిలిన వీరులు : గవర్నర్ తమిళిసై

**మద్దూరు, నవంబరు 10, ప్రభాతవార్త :** చారిత్రాత్మక వీరబైరాన్‌పల్లిని సందర్శించడం.. హైదరాబాద్ స్వాతంత్ర సమరయోధులను సన్మానించడం సంతోషంగా ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సిద్దిపేట జిల్లా దూళ్‌మిట్ట మండలం వీరబైరాన్‌పల్లి గ్రామంలోని చారిత్రాత్మక బురుజును సందర్శించి బైరాన్‌పల్లి అమరవీరులకు గురువారం నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు కొనసాగించిన దుశ్చర్యలను వీరబైరాన్‌పల్లి వీరులు వీరోచితంగా ఎదుర్కొని తమ ప్రాణాలను అర్పించి హైదరాబాద్ సంస్థానం విముక్తికి బాటలు వేశారని తెలిపారు. హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వీరబైరాన్‌పల్లి చరిత్ర అందరికీ తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువత బైరాన్‌పల్లి అమరత్వం తెలుసుకోవడం మూలంగా వారిలో దేశభక్తి భావం పెరుగుతుందన్నారు. గ్రామాన్ని అందరూ సందర్శించేలా పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఈ గ్రామ విద్యార్థి ద్వారా గ్రామ చరిత్రను తెలుసుకున్నానని పేర్కొన్నారు. విద్యార్థి విజ్ఞప్తి మేరకు గ్రామాన్ని సందర్శించానని వివరించారు.

**బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి: గ్రామస్తులు**

వీరబైరాన్‌పల్లి చారిత్రాత్మక స్వాతంత్ర పోరాటంలో గ్రామంలోని అన్ని ఇళ్లల్లోని ప్రజలు పాల్గొని తమ ప్రాణాలను కోల్పోయారని గ్రామస్తులు గవర్నర్ తమిళిసైకి వివరించారు. 20 మందికి మాత్రమే స్వాతంత్ర్య సమరయోధుల పింఛను వస్తున్నదని తెలిపారు. ప్రతి ఇంటికి స్వాతంత్ర సమరయోధుల పింఛన్ వచ్చేలా చూడాలని, అలాగే గ్రామాన్ని పర్యాట కంగా అభివృద్ధి చెందేలా చేయాలని గ్రామస్తులు వివరించారు. అమె స్పందిస్తూ ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాతో మాట్లాడి పింఛన్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అమె వెంట ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు బండి శ్రీనివాస్, గిరికొండల్‌రెడ్డి, బాల్‌రాజు, కనకచంద్రం తదితరులు ఉన్నారు.

**గవర్నర్ పర్యటనలో ప్రొటోకాల్ పాటించని అధికారులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లన్న దర్శనంతోపాటు వీరాబైరాన్ పల్లిలో బైరాన్‌పల్లి అమరవీరులకు నివాళులర్పించడానికి గురువారం విచ్చేసిన గవర్నర్ తమిళిసై పర్యటన సందర్భంగా ప్రభుత్వ అధికారులు కనీస ప్రొటోకాల్ పాటించ లేదు. పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ప్రకారం కలెక్టర్, సీపీ ఇతర ఉన్నత అధికారులు రావాల్సి ఉండగా ఎవరూ కనిపించలేదు. గవర్నర్ పర్యటన సందర్భంగా అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంపై జిల్లా ప్రజలతోపాటు బిజెపి శ్రేణులు మండిపడ్డారు. గవర్నర్ తమిళిసై కొమురవెల్లి మల్లన్న దర్శనంతోపాటు వీరాబైరాన్‌పల్లి అమరవీరులకు నివాళులర్పించడానికి విచ్చేసిన సందర్భంగా ప్రభుత్వం కనీస మర్యాదలు పాటించకుండా గవర్నర్‌ను అవమానించడం సరికాదని జిల్లా బిజెపి అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.



వీర బైరాన్‌పల్లి గ్రామస్తులను జ్ఞాపికలతో సన్మానిస్తున్న గవర్నర్ తమిళిసై

### సామాజిక, కళా సేవలకు పునరంకితమైన వారే

# నిజమైన నాయకులు

- హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- పలువురు ప్రఖ్యాతులకు ఇట్‌క్లా జీవనసాఫల్య పురస్కారాలు, ప్రముఖ సేవలకు ఇట్‌క్లా రజతోత్సవ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 10, ప్రభాతవార్త:** సమాజమంటే కేవలం రాజకీయమే కాదు, ప్రతీరోజు రాజకీయంలో కనబడేవారే నాయకులు కాదని, తమ జీవితాలను నిస్వార్ధ నిష్టాత, ఆరాధనతో ఏవిధమైన లాభాపేక్ష లేకుండా కీర్తికోసం వెంపర్లాడకుండా ప్రజా, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య కళాసేవలకే ధార పోస్తున్న కళాకారులు, సాంస్కృతిక, సాహితీమూర్తులు, సామాజిక సేవామూర్తులు అసలైన నిజమైన నాయకులని మనస్ఫూర్తిగా నమ్ముతున్నానని, ఇలాంటి వారే దేశానికి గర్వకారణమని హర్యాన రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న నిజమైన నాయకులను ఎంపికచేసి ఈరోజు ఇట్‌క్లా జీవిత సాఫల్య పురస్కారాలు, ఇట్‌క్లా రజతోత్సవ అవార్డులతో ఘనంగా సత్కరించడం అభినందనీయమని, పురస్కార గ్రహీతలను ఎంతగానో అభినందించి ఇంతటి గొప్పకార్యాన్ని స్వీకరించి, వేదికమీదికి తీసుకొచ్చి గౌరవించిన వీరి సేవలు విశ్వవ్యాప్తం చేస్తున్న కె.ధర్మారావు సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. సాహిత్య, సంప్రదాయ, సాంస్కృతిక వారసత్వాలను పుణికిపుచ్చుకొని అహర్నిశలు కాపాడుతున్న వీరిని సన్మానిస్తున్నామంటే భారతీయతను సన్మానిస్తున్నట్లేనని స్పష్టం చేశారు. సమీకృత (అంతర్జాతీయ) తెలుగు సాంస్కృతిక-సారస్వత సంఘం-ఇట్‌క్లా ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాంస్కృతికరత్న డా. కె.ధర్మారావు నిర్వహణలో బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పలువురు ప్రముఖులకు ఇట్‌క్లా జీవన సాఫల్య పురస్కారాలు, ఇట్‌క్లా రజతోత్సవ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి.

ముందుగా పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్యాన రాష్ట్ర గరవ్నరు బండారు దత్తాత్రేయ విశిష్ట అతిథులుగా డా. ఆనందశంకర్ జయంత్, సి.రామకృష్ణ, కామేశ్వరి, బండారు విజయలక్ష్మి, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి, ఇట్‌క్లా ఛైర్మన్ బండారు సుబ్బారావు, పివిఎస్.ప్రసాదరావు, పి.యుగంధర్, భుజంగరావు తదితరులతో కలిసి అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డా. శోభారాజు, సహస్రాధిక లలితగీతాల గేయకవి డా. ఎం.కె.రాము, నాట్యగురువు డా. రాజేశ్వరి సాయినాథ్, హస్తకళా శిరోమణి డా. పివిఎస్.కమల ప్రసాదరావు, డా. చోడవరపు శంకరరావు, గాంధేయవాది డి.దోగిపర్తి శంకరరావులను ఘనంగా సత్కరించి ఇట్‌క్లా జీవన సాఫల్య పురస్కారాలు, వివిధరంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులు డా. మహ్మద్‌రఫీ, సుమధురగాయని ఆమని, ఎల్.లక్ష్మీ నారాయణ, ఎ.మల్లికార్జునరావు, రాజ్యలక్ష్మి తదితరులను ఘనంగా సత్కరించి ఇట్‌క్లా రజతోత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం పురస్కార గ్రహీతల విషయాలను దృశ్యశ్రవణ పరిచయం కావించగా, పురస్కార గ్రహీతలను తమ స్పందనలను తెలియజేశారు.



ఇట్‌క్లా జీవన సాఫల్య, రజతోత్సవ పురస్కార గ్రహీతలతో బండారు దత్తాత్రేయ, కొలకలూరి ఇనాక్, కె.ధర్మారావు తదితరులు

### తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాకే

## రాష్ట్రంలో అడుగుపెట్టాలి

**కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్**

**ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహిరంగ లేఖ**

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదించుకున్నాని తెలంగాణ ప్రజలను అగౌరవపరిచే విధంగా ప్రధాని నరేంద్రమోడి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తరువాతే తెలంగాణలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడికి బహిరంగ లేఖ రాసారు. తెలంగాణలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు, అమరవీరులకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఆరు దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో ప్రాణాల్పించిన ఎన్నో సంవత్సరాల పోరాటం చేశారని, దీనినన కాంగ్రెస్ పార్టీ, ఆ నాటి ప్రతిపక్షనాయకురాలు బిజెపి నాయకురాలు సుష్మస్వరాజ్ లోకసభలో మద్దతు ఇచ్చిన తరువాత పార్లమెంటులో బిల్ పాస్ అయిందన్నారు. తెలంగాణ బిల్లును కించపరిచే విధంగా పార్లమెంటులో తలుపులు మూసి దొంగతనంగా తెలంగాణ బిల్లుఉ ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ బిల్లులపై అవమానపరిచారని దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ విభజన హామీలు ఆనాడు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాదని, రాజకీయ పార్టీలుగా ఇచ్చిన హామీలుకాదని, ఆ విభజన హామీలను తప్పకుండా అమలుపరిచే విధంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ ఎరువుల కర్మాగారం అప్పటి యుపిఏ ప్రభుత్వ హయాంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ కృషి వల్లనే అనే మాటలను విస్మరించవద్దని అన్నారు.

## గ్రానైట్ కంపెనీలపై జరిపిన దాడుల్లో కీలకపత్రాలు స్వాధీనం చేసుకున్న ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలంగాణలోని గ్రానైట్ కంపెనీలపై ఈడీ అధికారులు జరిపిన దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్,కరీంనగర్‌లోని పలు గ్రానైట్ కంపెనీలకు చెందిన యజమానుల ఇళ్లు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు సోదాలు జరిపిన అధికారులు పలు డాక్యుమెంట్లు,ల్యాప్‌టాప్‌లు,హార్డ్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీటన్నింటినీ హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి తరలించారు. వాటిని విశ్లేషించిన తర్వాత ఈడీ అధికారులు సంబంధిత గ్రానైట్ కంపెనీల యజమానులకు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉంది.హవాలా, మనీలాండరింగ్, నిబంధనలకు విరుద్ధంగా ఎగుమతులు చేసినట్లు ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత సదరు గ్రానైట్ కంపెనీల యజమానులకు బాధ్యులు చేసే అవకాశం ఉంది.

**టిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర ఇంట్లో ఇడి సోదాలు**

టిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని ఆయన ఇంట్లో గురువారం ఉదయం నుంచీ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రానైట్ వ్యాపారాలతో ఎంపీ రవిచంద్రకు సంబంధం ఉన్న నేపథ్యంలో ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు మరికొందరు గ్రానైట్ వ్యాపారుల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

**ఇడి, ఐటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా: ఎంపి రవిచంద్ర**

గ్రానైట్ కంపెనీల కార్యాలయాలపై ఈడీ,ఐటీ దాడులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. తన కుటుంబ సభ్యులు,దగ్గరి బంధువు గంగుల కుటుంబానికి సంబంధించిన గాయత్రి,శ్వేత గ్రానైట్ కంపెనీలపై ఈడీ,ఐటీలు దాడులకు దిగడం శోచనీయమన్నారు. వాస్తవంగా ఈ పరిశ్రమలతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, తమకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిదిలోకి మాత్రమే వస్తుందని వివరించారు. కరోనా మహమ్మారి కారణంగా మార్కెట్ దారుణంగా దెబ్బతిని గ్రానైట్ పరిశ్రమ తీవ్ర కష్టాలలో ఉందన్నారు.

## మూడోసారి పేలిన మావోయిస్టు తుపాకి?

### ఇన్‌ఫార్మర్ గోపాల్‌ను గొడ్డలితో నరికి తుపాకీతో కాల్చారు

**తాడ్వాయి/ వెంకటాపురం, ప్రభాతవార్త :** తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఇన్‌ఫార్మలపై మావోయిస్టులు తుపాకీ గురిపెట్టి హతమార్చడం మూడవసారిగా జరిగిందని అంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం అయిన ములుగు జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో వరుసగా ఇన్‌ఫార్మర్‌లపై తుపాకీ గురిపెట్టడంతో హల్‌చల్‌గా మారింది. రెండు నెలల క్రితం చర్ల మండలంలో ఓ యువకుడిని ఇన్‌ఫార్మర్ అని డీజీపీ పర్యటించి వెళ్లగానే హతమార్చిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు ఆరునెలల ముందుగానే భీమేశ్వరరావు అనే వ్యాపారిని ఇన్‌ఫార్మర్ అని తుపాకీతో కాల్చి చంపారు. తాజాగా వెంకటాపురం మండలం కొండాపురం గ్రామానికి చెందిన సబక గోపాల్‌ను కత్తులతో పొడిచి, గొడ్డళ్ళతో నరికి దాడి చేసి తుపాకీతో కాల్చి చంపారు. అతి కిరాతకంగా నరబలి ఇచ్చిన చందంగా హత్యగావించారు.

**వరుస ఘటనలతో వణుకుతున్న సరిహద్దులు**

ఇన్‌ఫార్మర్ నెపంతో వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ఏడాది కాలంలోనే మూడు దఫాలుగా హత్యఘటనలకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఇద్దరు ప్రజాప్రతినిధులు కాగా మరొకరు కిరాణాషాపు నిర్వహించే పొట్టపోసుకునే చిన్నవ్యాపారి. చెప్పుడు విని ఇన్‌ఫార్మర్‌గా ముద్ర వేశారు. అతనిని ఏప్రిల్ మే నెలలో తుపాకీతో కాల్చి హతమార్చారు. తాజాగా గోపాల్ అనే వ్యక్తిని అతికిరాతకంగా చంపడం సంచలనం అయ్యింది. ఆదివాసీ గిరిజనులను ఇన్‌ఫార్మర్‌ల నెపంతో చంపడంతో పలు గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నారు. పొంగిన పాలు పొయ్యి పాలు కావడం ఖాయమని, సమాజం చూస్తుందని అంటున్నారు.

**ఉలిక్కిపడిన ఏజెన్సీ గ్రామాలు**

వెంకటాపురం సంఘటనతో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలు ఉలిక్కి పడ్డాయి. ప్రశాంతంగా జీవిస్తున్న ఏజెన్సీ ప్రజలు ఈ సంఘటనతో భయాందోళనకు గురవుతున్నారు. వెంకటాపురం మండలం కొందూరు గ్రామస్తులు గోపాల్‌ను అతికిరాతకంగా చంపిన సంఘటన దారుణంగా వ్యాపించింది. దీంతో ఏజెన్సీ గ్రామాలలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కు బిక్కుమంటున్నారు. ములుగు జిల్లాలోని గోదావరి సరిహద్దు ప్రాంతాలైన చర్ల, వెంకటాపురం, గోదావరి తీర ప్రాంతాలలో ఇన్‌ఫార్మర్‌ల పేరుతో వరుసగా మావోయిస్టులు విరుచుకుపడుతున్నారు. తుపాకీలతో కాల్చడంతో సరిహద్దు గ్రామాలు బిక్కు బిక్కుమంటున్నారు. ఇద్దరు ప్రజాప్రతినిదులు కావడంతో పలు పార్టీలలోని నాయకుల్లో గుబులు నెలకొంటుందని గ్రామాలు వదిలి పట్టణాలకు తరిలి వెళ్ళిపోతున్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు గ్రామాలలో ఉండవద్దని, ఏ సమయాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పాఠశాలస్థాయి నుంచే సైనిక శిక్షణ

### రష్యా విద్యా శాఖ

**మాస్కో, నవంబరు 10 :** రష్యా అధ్యక్షుడు పుతిన్ తన దేశ చిన్నారులకు పాఠశాలస్థాయి నుంచే సైనిక శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారు. ఈమేరకు రష్యా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సోవియట్‌కాలంనాటి ప్రాథమిక సైనిక శిక్షణను పునరుద్ధరిస్తామని రష్యా విద్యాశాఖమంత్రి సెర్గీ క్రావ్‌త్సోవ్ తెలిపారు. ప్రాథమిక సైనిక శిక్షణను పాఠ్యాంశాల్లో చేర్చనున్నట్లు ఆయన వెల్లడించారు. తుపాకీని ఎలా పట్టుకొని షూట్ చెయ్యాలి..? ఎలా లాక్ చెయ్యాలి..? గాయాలకు ప్రథమ చికిత్స ఎలా నిర్వహించాలి..? శత్రువులు రసాయన దాడులు జరిపితే.. తమను తాము ఎలా కాపాడుకోవాలి లాంటి అంశాల్లో చిన్నారులకు పాఠశాలస్థాయి నుంచే శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సైనిక విద్యను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.



పాఠశాల స్థాయి నుంచే తమ దేశ రక్షణ కోసం ఎలా యుద్ధం చేయాలో చిన్నారులకు నేర్పాలని రష్యా నిర్ణయించడానికి కారణం ఉక్రెయిన్‌పై యుద్ధంలో ఎదురైన చేదు అనుభవాలేనని భావిస్తున్నారు. అయితే, ఈ నిర్ణయం పట్ల చిన్నారుల తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. పాఠశాలలు యుద్ధరీతులు నేర్చుకోవడానికి కాదు, విజ్ఞానం కోసమంటూ వారు హితవు పలుకుతున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎలాగైనా సాధించాలన్న పట్టుదలతో ఉన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల పలు చర్యలు చేపట్టారు. తమ సైనిక బలాన్ని పెంచుకోవడం కోసం ఈ ఏడాది సెప్టెంబర్ 21న ప్రత్యేక డ్రైవ్‌ను పుతిన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా రష్యా సైన్యంలోకి కొత్తగా రెండు లక్షలమందికిపైగా చేరారని ఆ దేశ రక్షణమంత్రి సెర్గీ షోయిగు ఈ నెల ప్రారంభంలో వెల్లడించారు.

CHURCH OF SOUTH INDIA - MEDAK DIOCESE
CSI INSTITUTE OF TECHNOLOGY
(Approved by Council of Architecture, New Delhi.)
(Affiliated to Jawaharlal Nehru Architecture & Fine Arts University - Hyderabad)
Opp. Anand Theatre, 145 McIntyre Road, Secunderabad-03, Telangana State - India. e-mail : csiit.ts02@gmail.com
Ph.:040-27817548
9849508489, 9440540988
B.Arch. Spot Admissions- Under 'A' Category
on 15-11-2022 (at 11.00 am)
For Vacancy Position and Spot Admission Guidelines, visit barchadm.tsche.ac.in or Contact: CSIIT
MANAGER

OLA
PUBLIC NOTICE
ANI Technologies Pvt. Ltd. (Ola Cabs) 15 నవంబర్ 2022 నుండి భారతీయ మార్కెట్ నుండి 'OLA PLAY' పేరుతో తన ఒక రైడ్ విభాగాన్ని నిలిపివేస్తోంది మరియు మార్కెట్ నుండి కూడా ఈ విభాగాన్ని తీసివేయడానికి తగిన చర్యలు తీసుకుంది.
ప్రత్యేకించి రైడ్ హేలింగ్ సర్వీసెస్ సమయంలో ఏదైనా మూడవ పక్షానికి డివైస్ ని ఉపయోగించడం, సవరించడం లేదా బదిలీ చేయడం Ola నిషేధిస్తుంది.
ప్రభావవంతమైన తేదీ తర్వాత డివైస్ యొక్క ఏదైనా అనధికారిక ఉపయోగం సంభవించినట్లయితే, Ola లేదా దాని అనుబంధ సంస్థలు, దాని డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు ఎవరైనా ప్రత్యక్ష, పరోక్ష మరియు దాని నుండి ఉత్పన్నమయ్యే ఏదైనా పర్యవసానమైన నష్టాలకు బాధ్యత వహించరు.

వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త.

-ఉమాపతి పద్మనాభశర్మ

# గిట్టుబాటుకాని సేద్యం!

అదునెరిగి సేద్యం చేయాలి, పదునెరిగి విత్తనం వేయాలి. ఈసూత్రాన్ని ఆచరించాలంటే అవసరమైన వనరులు ముందుగానే సమకూర్చుకోవాలి. ఈ విషయం తెలియని రైతులు ఉండరు. అధికారులకు కూడా ఈ సంగతి స్పష్టంగా తెలుసు. అందుకే వ్యవసాయ సీజన్ ఆరంభంతోనే వనరులను సమకూర్చుకోవడంలో రైతులు ముమ్మరం చేస్తారు. ఎందుకోఏమోకానీ అధికారయంత్రాంగం మాత్రం సకాలంలో రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందివ్వడంలో విఫలమవుతూనే ఉంది. రుణాలు ఇస్తున్నాం, లక్ష్యాలు నిర్ణయించాం, ఎరువులు పుష్కలంగా ఉన్నాయి, విత్తనాలకు కొరత లేదంటూ ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉంటారు. అందుకు ఎంతో ముందుగా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్తుంటారు. ఖరీఫ్‌కు సంబంధించి రోహిణికార్తెకు ఎంతో ముందునుండే సమావేశాలు, సమీక్షలు జరిపి లక్ష్యాలు నిర్దేశిస్తారు. ఎన్నివేల కోట్ల రుణాలు ఇవ్వబోయేది ప్రకటిస్తారు. ఇదంతా యేటా జరిగే తంతే. ఈ యేడాది కూడా ఏమాత్రంలోపంలేకుండా పూర్తి చేశారు. కానీ ముఖ్యంగా రుణాల విషయంలో మాత్రం బ్యాంకర్లు అధికారుల సలహాలను అంతగా పట్టించుకున్నట్టు కన్పించదు. బుక్అడ్జెస్ట్‌మెంట్‌తోనే అంకెల గారడీతో కాలం గడుపుతారు. ఇక రుణమాఫీ అనేది రైతులకు అర్థంకానీ సమస్యగా తయారైంది. ఎప్పుడు చేస్తారో, ఎలా చేస్తారో చెప్పేవారు ఉండరు. దీంతో ఆ రుణమాఫీ వస్తుందనే ఆశతో అప్పులు కట్టకపోవడంతో వడ్డీలు పెరిగిపోతున్నాయి. మళ్లీ అప్పులు ఇవ్వరు. ఇక తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పుతెచ్చి చెల్లించలేక సకల అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులను కట్టడిచేయడం మంచిదే. కానీ అమ్మపెట్టదు, అడుక్కోనివ్వదు అన్నట్టు ప్రభుత్వపరంగా రుణాలు ఇప్పించలేకపోవడం ప్రైవేట్ అప్పులు దొరక్కపోవడంతో రైతుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. ఒకనాడు సహకార సంఘాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటరుణాలు అందించేవి. వాటిలో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో సహకార వ్యవస్థ అస్తవ్యస్తమైపోతున్నది. ఇక ఎరువుల పంపిణీ దుర్భరంగా తయారవుతున్నది. నిబంధనల ప్రకారం నిర్ణీత ధరల కంటే ఎక్కడైనా ఎక్కువ అమ్ముతున్నట్లు తమదృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు పదేపదే చెబుతున్నా అవేమీ పాటించడం లేదు. మరొకపక్క కూలీల కొరత తీవ్రమైంది. ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది, చూపుతున్నది. ఇలాంటి కష్టాలు ఎన్నో దాటుకొని, ఈసారి ఖరీఫ్‌లో అతివృష్టిని తట్టుకొని పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడంలో రైతులకు కష్టాలు తిరిగి ఆరంభమయ్యాయి. ఒకపక్కవర్షాలు వస్తున్నాయనే భయంతో, మరొకపక్క కోతులతో ఎదురవుతున్న ఇబ్బందులు భరిస్తూ ధాన్యాన్ని అమ్ముకునేందుకు సకల అవస్థలు పడుతున్నారు. ఈ ధాన్యాన్ని ఎంత తొందరగా అమ్ముకొని, డబ్బులు వస్తే మళ్లీ రబీ పెట్టుబడికి సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇందులో జాప్యం జరిగితే రబీ సాగుపై ఆ ప్రభావం పడుతుందనే ఆందోళనలు రైతుల్లో వ్యక్తమవుతున్నది. ధాన్యాన్ని మీన మేషాలు లెక్కపెట్టకుండా యుద్ధప్రాతిపదికపై కొనుగోలు చేసి డబ్బులు సకాలంలో రైతులకు అందించగలిగితేనే రబీ సాగు అదునులో మొదలవుతుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు. ఇక గిట్టుబాటుధర అనేది రైతులకు అందని ద్రాక్షపండుగా తయారైంది. ప్రధానంగా గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి చేరుకొంటాయి. దళారుల వద్దకు చేరుకోగానే ఆకాశానికి ఎగబాకుతాయి. నిన్న మొన్నటి వరకు కిలో అరవైరూపాయలు పైగా పలికిన టమోట ధరలు ఇప్పుడు ఒక్కసారిగా పడిపోయాయి. కర్నూల్ జిల్లా పత్తికొండ హోల్‌సేల్ మార్కెట్లో బుధవారం కిలోకు కేవలం రెండురూపాయలకు పడిపోయింది. దీంతో వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను రెండురూపాయలకు అమ్ముకోలేక ఆ అన్న దాతలు రోడ్లపై పారబోశారు. వాస్తవంగా చూస్తే తొమ్మిదో దశకంలో వ్యవసాయరంగ సంక్షోభం మొదలై రైతుల ఆత్మహత్యలకు అంకురార్పణ చేసిందని చెప్పొచ్చు. మన దేశంలో1991లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, ఆర్థికసంస్కరణలు సరళీకరణ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెట్టాయి. రైతులు యేటా పంటల మీద ఆశలతో వేలకువేలు అప్పులు తెచ్చి పంటచేతికి రాకపోవడం వచ్చినా గిట్టుబాటు ధర లభించకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలు దారుణంగా పెరగడంతో అన్నిరకాల వ్యవసాయోత్పత్తుల ఉత్పాదక ధరలు ఆకాశాన్ని అంటాయి. యేడాదికియేడాది పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పంటను మార్కెట్‌కు తరలించాలంటే రవాణా ఛార్జీలే రైతులకు మోయలేని భారంగా పరిణమిస్తున్నాయి. గతంలోఎకరాకు నాలుగువేల రూపాయల లోపలే నాట్లు వేసేందుకు ఖర్చు అవుతుందంటే ఇప్పుడు తొమ్మిదివేలకు పెరిగిపోయింది. ఎరువుల ధరలు ఊహించని విధంగా కొండెక్కాయి. దీనికి తోడు అవగాహన లేక అవసరాని కంటే మించి ఎరువుల వాడకం కూడా పెరిగిపోతున్నది. రైతుల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంలో మెలుకువలు అందించడంలో వ్యవసాయశాఖ విఫలమవుతున్నది. ఇలాంటి కారణాలు ఎన్నో కలిసి వ్యవసాయరంగాన్ని నష్టాల ఊబిలోకి నెడుతున్నది. ఏదిఏమైనా రైతులపై నేతలు మాటల్లో వొలుకబోస్తున్న ప్రేమలో పదోవంతు ఆచరణలో చూపిస్తే వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడం పెద్ద కష్టం కాకపోవచ్చు.



మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.

ఆర్నాల్డ్ హెచ్ గ్లాసో



తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.

ఏంగెల్స్

## ప్రజావాక్కు



### మద్యం, బెల్ట్‌షాపులు నిషేధించాలి

మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది. రాష్ట్రంలోమద్యం, మత్తుపదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులూ దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు, ఘర్షణలకు పాల్పడుతున్నారు. చిన్నాపెద్ద ముసలిముతక తేడా లేకుండా అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నారు. దాంతో ఉదయం మొదలుకొని అర్థరాత్రి దాటేదాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసిడ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధ నలు, చట్టాలు అమలు చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### విషమిస్తున్న పరిస్థితులు

రోజులు రోగగ్రస్తమైపోయాయి. అది నివారణకు నోచుకోని వ్యాధిలా భయం పుట్టిస్తోంది. కులాలు, మతాలు సమాజంలో తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. చట్టాలు, న్యాయాలు నిస్సహాయంగా చతికిలపడిపోతున్నాయి. దానితో బలహీనవర్గాల బతుకులు బజారునపడుతున్నాయి. తమకు ఓటు వేయని వారిపై అధికారాన్ని చేజిక్కించుకున్నవారు చేసే దుష్కృత్యాలకు హద్దులు చెరిగిపోతున్నాయి. మానవత్వం ముంపునకు గురి అవుతోంది. తమ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో అధికారాన్ని అందుకున్న నాయకులు ఒక కుటుంబానికి చెందిన బాలికను పాఠశాలకు రానీయకుండా అడ్డుకోవడం దూరంచేయడం వంటికక్షపూరిత రాజకీయక్రీడలు భవిష్యత్తుపైఉన్న ఆశల్ని ధ్వంసంచేస్తున్నాయి. ప్రజలను అమాయకంగా, నిస్సహాయంగా మిన్నకుండిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వాయుకాలుష్యం

నేడు విపరీతంగా వాయు కాలుష్యం పెరిగిపోతుంది. పరిశ్రమల వ్యర్థాలతో, పంటవ్యర్థాల దహనాలతో వాహనాలు వదిలే పొగతో, చెత్తవ్యర్థాల దహనాలతో, ఇలా అనేక వాటివల్ల గాలి కలుషితమై ప్రజల ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ వాయుకాలుష్యంతో ఊపిరితిత్తులు, మూత్రపిండాలు దెబ్బతింటున్నాయి. శిశువుల ఎదుగుదలకు అడ్డంకిగా మారి అనేక జబ్బులకు కారణమవుతుంది. కాబట్టి ఈ వాయు కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దళారుల ఉచ్చులో పడొద్దు!

రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పడిగాపులు పడుతున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులనుంచి పెద్దమొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. ప్రభుత్వం కూడా ఇదిగోభర్తీఅదిగో భర్తీ అంటూ ఊరింపు ప్రకటనలు చేయడం కూడా నిరుద్యోగుల్లో ఆశలు పెంచుతుంది. నిజానికి రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసే పరిస్థితిలేదు. ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అప్పులు తీసుకురావడం చూస్తున్నాం. ఇంకా వివిధశాఖల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఉద్యోగుల టి.ఎ., డి.ఎల బకాయిలే ఆరువేల కోట్ల రూపాయలు దాటిపోయాయి. వాస్తవ పరిస్థితి ఇలావుంటే ఇక ఉద్యోగాల భర్తీ ఎండమావే! నిరుద్యోగులు దళారుల ఉచ్చులో పడి మరిన్ని కష్టాలు కొని తెచ్చుకోవద్దు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అమలుకాని సిఫార్సులు

ఇటీవల పార్లమెంటరీ స్థాయీ సంఘాలు సమర్పించే రిపోర్టులు అమలుకాకపోవడమూ, అమితజాప్యాలపాలవడం జరుగుతున్నాయి. ఈపిఎఫ్‌ఓ పింఛనుపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ప్రస్తుతమున్న రూ.1000 కనీస పింఛను ఏమాత్రంసరిపోదని, ఆమొత్తాన్నిపెంచాలని సిఫార్సు చేసింది. దీనిని ఆర్థిక మంత్రిత్వశాఖ తిరస్కరించింది. పిఎఫ్ సంస్థలో సమృద్ధిగా నిధులున్నా కనీస పింఛను పెంచకపోవడం పిఎఫ్ పింఛనుదార్లకు తీవ్రఅన్యాయమే. అలాగే కేంద్ర పింఛనుదార్లకు 65,70,75 ఏళ్లకు 5,10,15 శాతం చొప్పున అదనపు పింఛను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంటల్ పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సులు, వృద్ధులకు రైళ్లలో రద్దయిన రాయితీని పునరుద్ధరించాలని మరోకమిటీ చేసిన సిఫార్సులపైనా కదులూ మెదులూ లేదు. సిఫార్సులను అమలు చేయకపోవడం తాత్సారం చేయడం కమిటీల నియామకాలకే అర్థంలేకుండాపోతోంది.

-పి.వి.ప్రసాద్, విజయవాడ

### పథకాలే కాదు, నిధులకు గ్రహణం పట్టింది!

రాష్ట్రంలో కేంద్రపథకాలు సరిగ్గాఅమలు కావడంలేదని, కనీసం రికార్డులు కూడా సరిగా నిర్వహించడం లేదని కేంద్రమంత్రి ఆగ్రహం వెలిబుచ్చారు. నిజానికి పథకాలే కాదు, నిధులు కూడా దారిమళ్లుతున్నాయి. కేంద్ర తనిఖీవ్యవస్థ 'కాగ్' అడిగిన సమాచారం కూడా రాష్ట్ర అధికారులు ఇవ్వని దుస్థితినెలకొంది. ఇందుకు కేంద్రం కూడా బాధ్యత వహించాలి. నిబంధనల విషయంలో రాజకీయ అవసరాల మేరకు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా పాటిస్తున్నందువల్లనే ఈ దుస్థితి దాపురించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సత్వర న్యాయసేవే సర్వోన్నతం

**నేడు ఈన్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పువచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యంవల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు, అందులో తీర్పుఆలస్యం మూలంగాకక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడంలేదని కొందరువాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగావస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలో కేసులు కుప్పలుకుప్పలుగా పెరిగిపోతున్నాయి. కానీ దీనికి అనుగుణంగా కోర్టుసిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు. అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది.**

డా.ఎ.కుమారస్వామి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలహక్కులను, రాజ్యాంగ పరిరక్షణకు న్యాయస్థానాల పనితీరు గీటురాయి. ప్రభుత్వాలు, సంస్థలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉండే చట్టాలను నిర్వీర్యం చేయడంలో న్యాయస్థానాల తీర్పులు ఎంతో హర్షణీయం. బ్రిటిష్ కాలం నుండి స్వతంత్ర భారతంలో న్యాయస్థానాలు హక్కుల, రాజ్యాంగ పరిరక్షణతోపాటు అనేక అంశాలలో అత్యున్నతమైన తీర్పులకు నిలయాలుగా మారాయి. ఇది నాణానికి ఒక వైపు మాత్రమే. కానీ మరోవైపు పరిశీలించినట్లయితే న్యాయస్థానాల ద్వారా బాధితులు న్యాయాన్ని పొందడం న్యాయం పేదవాళ్లకి అందని ద్రాక్షగానే మారుతుంది. దీనికి కారణం కోర్టు ద్వారా న్యాయాన్ని పొందడం ఎంతో ఖర్చుతోకూడకున్న పని. దీనితో భారత రాజ్యాంగంలో అధికరణం 39ఎలో పేదలకి ఉచితన్యాయ సహాయం అందించాలని నిబంధనను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. దీని అమలుకై భారత ప్రభుత్వం 1987 సంవత్సరంలో జాతీయ న్యాయసంస్థను ప్రారంభించింది. ప్రజలలో ఉచిత న్యాయసేవలపై అవగాహన కలిగిస్తూ న్యాయాన్ని అందించడంలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి పేదలకు ఉచితంగా న్యాయసేవలను అందించడం కోసం కేంద్రస్థాయిలో జాతీయ న్యాయసేవా సంస్థ ఏర్పాటు చేశారు. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తు నేతృత్వం వహించగా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంస్థకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తారు. ప్రతిరాష్ట్రంలో జాతీయ న్యాయసేవాసంస్థ విధానాలు, ఆదేశాలు అమలు చేయడానికి, ప్రజలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, రాష్ట్రంలో లోక్ అదాలత్‌లను నిర్వహించడానికి రాష్ట్ర న్యాయసేవల అథారిటీ ఏర్పాటు చేయబడింది. స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీకి సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం వహిస్తారు. హైకోర్టులోని ఒక సీనియర్ న్యాయమూర్తి దీనికి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నామినేట్ చేయబడతారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో న్యాయసేవల కార్యక్రమాలను అమలు చేయడానికి జిల్లా న్యాయసేవల అథారిటీని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఆ జిల్లాలోని జిల్లా జడ్జి అధ్యక్షతన పనిచేస్తుంది. కానీ నేడు ఈ న్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యం వల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు, అందులో తీర్పు ఆలస్యం మూలంగా కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడం లేదని కొందరు వాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగా వస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలోకేసులు కుప్పలు కుప్పలుగా పెరిగిపోతున్నాయి. కానీ దీనికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు. అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది. 30 జులై 2022 నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన జిల్లాస్థాయి లీగల్‌సర్వీసెస్ అథారిటీ మొట్టమొదటి సమావేశం ఇది. దీనికి ప్రధాని నరేంద్రమోడీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణగారు, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానంగా జిల్లాస్థాయిలో కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లాస్థాయి న్యాయసిబ్బందికి సూచించారు. 2020 డిసెంబర్ నాటి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలోని 25 హైకోర్టులు, 647జిల్లాస్థాయి న్యాయస్థానాలు ఉన్నాయి. దేశంలో 25,628 మంది న్యాయమూర్తులు ఉండవలసి ఉండగా కేవలం 19,543మంది జడ్జిలున్నారు. న్యాయవ్యవస్థ శాసన వ్యవస్థలో కూడా అనేక సందర్భాలలో పోటీని ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయి. న్యాయవ్యవస్థ ఇటు రాజకీయ



నాయకులతోనూ నానాటికీ పెరుగుతున్న కేసులు పరిష్కరించడం వలన ఒక పెద్ద పోరాటమే చేస్తుంది అని చెప్పవచ్చు. జులై 30న న్యూఢిల్లీలో జరిగిన డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశంలో సత్వర న్యాయం అత్యంత అవశ్యకమని పేర్కొనడంతో న్యాయ వ్యవస్థల పనితీరు దేశంలో మరోసారి చర్చకు దారితీసింది. న్యాయస్థానంలో తీర్పులో జాప్యానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిబ్బంది కొరత వల్ల కక్షిదారులకు న్యాయాన్ని సరైన సమయంలో అందించడం లేదు. 2022 మే నెలలోని నేషనల్ జ్యుడిషియరీ డేటా గ్రిడ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులలో 400 జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కింది న్యాయస్థానాల్లో 2,431 మంది పోస్టులకుగాను కేవలం 1,928 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానాల్లో చూసినట్లయితే 5,343 పోస్టులు జిల్లా, సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఖాళీలున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మరోపక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా సరిగా లేకపోవడం వలన న్యాయస్థానాలు సత్వరంగా కేసులను తీర్పు అందించలేకపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదుల కొరత ఎక్కువగా ఉంది. అక్కడ 3,634 జడ్జిలు కావలసి ఉండగా కేవలం 2508 మందిమాత్రమే పనిచేస్తున్నారు. అనగా సుమారుగా 1,126పోస్టులు (21 శాతం)ఖాళీగా ఉన్నాయి. కాబట్టి ఈ విధంగా దేశంలోని కోర్టు, హైకోర్టులలో, జిల్లాస్థాయి న్యాయస్థానాల్లో తగిన స్థాయిలో జడ్జిల నియామకం జరగకపోవడం వలన కేసులు పెరగడానికి ఒక కారణంగా పేర్కొనవచ్చు. నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ ప్రకారం 2022 జులై 1 నాటికి దేశ అత్యున్నత న్యాయమైన సుప్రీంకోర్టులో 72,062 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా దేశంలోని 25 హైకోర్టులలో 1,59,55,872కేసులు పెండింగ్‌లోఉన్నాయి. అదేవిధంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 4,10,47,976 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి మార్కండేయా కట్జూ పేర్కొన్నట్లుగా ప్రస్తుతం ఉన్న ఈ కేసులను పూర్తి చేయడానికి ఎక్కువకాలం పడుతుందని పేర్కొన్నారు. చిన్నాచితక కేసులో కూడా కక్షిదారులు వారి జీవితకాలం న్యాయం కోసం పోరాడాల్సి వస్తుంది. ఆవేశంతో చేసిన నేరాలవలన ఉన్నతమైన జీవితాన్ని జైలులో గడపాల్సి వస్తుంది. తద్వారా వారికుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఎంతో వేదనకు గురవుతున్నాయి. దేశంలో ప్రారంభమైన 2005నాటి శాస్త్రసాంకేతిక విజ్ఞానం అనేక రంగాలలో అనూహ్యమైన మార్పులను తీసుకువచ్చింది. దీని ఆసరాగా మన న్యాయవ్యవస్థ కూడా 2007లో సమాచార సాంకేతిక ద్వారా వివిధ కోర్టులలో కంప్యూటర్ల ద్వారా కేసులను రిజిస్టర్ చేయడం, సంబంధిత కేసుల సమాచారాన్ని భద్రపరచడం ప్రారంభించారు. న్యాయవ్యవస్థలో సత్వర న్యాయానికై ఆగస్టు 7, 2013న న్యాయశాఖ 'నేషనల్ ఇ-పోర్టల్' ప్రారంభించింది. ఈకోర్టు మిషన్ మోడ్‌ప్రాజెక్టులో భాగంగారాష్ట్ర, జిల్లాకిందిస్థాయి న్యాయస్థానాల్లో 2020నాటికి 16845ఇ-కోర్టులు పనిచేస్తున్నాయి. జిల్లా, తాలూకా స్థాయిలో సుమారుగా 20,082 దిగువ న్యాయస్థానాలను ఈ పోర్టల్‌కి అనుసంధానం చేశారు. దీనితో పాటుగా కేసుల సత్వర పరిష్కారానికి ఆర్బిట్రేషన్ క్యాన్సిలేషన్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు ప్రయత్నం చేసింది. ఇందుకు గాను 1996 నాటి ఆర్బిట్రేషన్ అండ్‌కన్సిలేషన్‌చట్టాన్ని 2017లో కేంద్రప్రభుత్వం సవరించింది. ప్రస్తుతం దేశంలో 565 సబ్‌జైల్స్, 413 డిస్టిక్ జైళ్లు, 145 సెంట్రల్ జైలు, 44 స్పెషల్ జైలు, 88ఓపెన్ జైల్స్, 29ఉమెన్ జైళ్లు ఉన్నాయి. 2020 నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో లెక్కల ప్రకారం జైల్లో మగ్గుతున్న ఖైదీలసంఖ్యను చూసినట్లయితే 4,88,511 మంది ఖైదీలు ఉండగా, ఇందులో 3,71,848 మంది విచారణలోఉన్న ఖైదీలు ఉన్నారు. 1,12,589 మంది నేరం రుజువైనవారు ఉన్నారు. ఈ పెండింగ్ కేసులకి కారణాలు అనేకం ఉన్నాయి. ఇందులో కేసుకు సంబంధించిన సరైన పత్రాలు లేనివి 12,48,964 కేసులు, సాక్షాలు లేనివి 2,695,114, న్యాయవాదులు లేనివి 58,61,736, పరారీలో ఉన్ననిందితుడు315,821 కేసులు ఉన్నాయి. జైల్లో మరణాల సంఖ్య2020 నాటికి 1187 మంది మరణించక ఇందులో సహజమరణం పొందిన వారు 1,642 మంది అసహజ మరణం, 189 మందిమరణించారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 1,07,395 మంది ఖైదీలు ఉండగా దేశంలో ఖైదీలసంఖ్యలో 22శాతంగా ఉన్నారు. బీహార్‌లో 51,9344 మంది, మధ్యప్రదేశ్‌లో 45,484 మంది, మహారాష్ట్రలో 31,825 మంది, వెస్ట్‌బెంగాల్ 25,863, జార్ఖండ్ 22,190 మంది ఖైదీలుగా ఉన్నారు. వీరిసంఖ్య మొత్తంగా చూసినట్లయితే 58.3శాతం ఖైదీలు కేవలం ఈ ఆరురాష్ట్రాల్లోనే ఉన్నట్లుగా నివే దికలు పేర్కొంటున్నాయి. మహిళా ఖైదీల విషయానికి వస్తే1,427 మంది ఉండగా, 1,628మంది మహిళలు పిల్లలతో జైలు జీవితాన్ని గడుపుతున్నారు. ●

# పెరుగుతూనే ఉన్న పేదల జనాభా!

తిరుమలశెట్టి సాంబశివరావు

చైనా, జపాన్ వంటి దేశాల్లో యువకుల సంఖ్య తగ్గుతుంది. కనుక మన దేశానికి కూడా ఆ సమస్య తలెత్తుతుందేమోనని కుటుంబ నియంత్రణను మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అయితే విద్యావంతుల్లో జననాల రేటు తగ్గినా ప్రభుత్వాలు భయపడినంత తగ్గటం లేదు. జన సంఖ్యలో చైనాను సమీపిస్తున్నా ఆ దేశ విస్తీర్ణంలో మనది మూడో వంతు మాత్రమే. ఇప్పటికీ నిరక్షరాస్యతతో, మగబిడ్డ కోసమనో లేక ఇతర కారణాల వల్ల గ్రామీణ పేదలు సక్రమంగా కుటుంబ నియంత్రణ పాటించడం లేదు. నేడు అందరికీ సమాన అవకాశాలు ఉన్నా కూడా మైనారిటీలు, బిసిల్లో ఇప్పటికీ వెనుకబాటుతనానికి అది ఒక ముఖ్యకారణం. మత కలహాలు, అల్లర్లలో నష్టపోయేది ఇటువంటి పేదల పిల్లలే. ఈ పేదల అధిక సంతానపు బాధలను మాత్రం ఉచిత సలహాలిచ్చే పెద్దలు పట్టించుకోరు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడున్న 30 కోట్ల జనాభా నేడు 130 కోట్లకు చేరింది. ఇప్పటికైనా జనాభా నియంత్రించకపోతే ఇక్కట్లు తప్పవు. అధిక జనాభాలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో జన సాంద్రత జల, వాయు, కాలుష్యాలు విపరీతంగా పెరిగి ప్రజలు అంతులేని వ్యాధుల బారిన పడుతున్నారు. అడవుల విస్తీర్ణం, ప్రకృతి సంపద తరిగిపోతూ ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుంది. పెరుగుతున్న జనాభా కారణంగానే, ఇంధనం పొదుపు చేయాలనే ప్రభుత్వాలు కూడా ఉపాధి కోసం



పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఆటో, రియల్ ఎస్టేట్‌వంటి రంగాలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో పనికి ఆహార పథకాల వంటివి ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇక ఐటి, ఇంజినీరింగ్ చదివిన వారికి కూడా 15శాతం మందికి మాత్రమే తగిన ఉద్యోగం లభిస్తుంది. ఒకచిన్న ప్రభుత్వ ఉద్యోగానికి వేల మంది పోటీపడుతున్నారు. యేటా వేలమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడటం, కొందరు ప్రజాధనంతో ఉన్నత విద్యలు చదివి విదేశాలకు వెళ్లి అక్కడ సేవలు అందిస్తూ, ఉపాధి లభించక మరికొందరు సైబర్ నేరగాళ్లుగా మారటంచూస్తున్నాం. నేడు పెరుగుతున్న యాంత్రీకరణ, కంప్యూటరీకరణ, మన ప్రభుత్వాలు ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచడంవంటి చర్యలతో ఉద్యోగ అవకాశాలు తగ్గి సమాజంలో అశాంతి, అక్రమాలు, అరాచకాలు పెరుగుతున్నాయి. కనుక ఇకనైనా ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణపై ప్రజలను చైతన్యపరచి, ఒకరు, లేదాఇద్దరు అనే సూత్రాన్ని పాటిస్తూ ఆపరేషన్లు చేయించుకున్న వారికి నగదు ప్రోత్సాహాలు పెంచడమే గాక, మున్ముందు ఏ ప్రభుత్వ రాయితీలైనా ఒకరిద్దరు పిల్లలున్న వారికి మాత్రమే వర్తింపచేయాలి. ప్రభుత్వాలు భావిస్తున్నట్లు ఎప్పటికో, యువజనుల సంఖ్య భారీగాతగ్గి దేశంలో ఉద్యోగుల కొరత ఏర్పడితే, పదవీ విరమణల వయసు పెంచుకోవచ్చు. ఉద్యోగ అవకాశం లేక విదేశాల బాటపట్టిన వారెందరో మాతృభూమికి తిరిగి వస్తారు ఇంకా అవసరమైతే అప్పుడు పునఃసమీక్ష చేయవచ్చు. ●

# నేతన్నలను ఆదుకునే వారేరీ?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశభక్తితో విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపుతో వలస పాలకుల దోపిడీని ఎదుర్కొనే క్రమంలో నేతన్నలు నేసిన ఖద్దర్ బట్టలు ధరించాలని పిలుపు ఇవ్వడంతో ఖద్దర్ పంచ, ఖద్దర్చొక్కా, ఖద్దర్ టోపీతో ఆనాడు మన రాజకీయ నాయకులు స్వాతంత్ర్య పోరాటం చేయగా యావత్ దేశ ప్రజలకు కావలసిన ఖద్దర్‌బట్టలు నేతన్నలు వారి వారి మగ్గాలతో నేసి దేశానికి పెళ్లికళ కల్పించి, దేశానికి స్వాతంత్ర్య సంపాదించడంలో నేతన్నలు తమవంతు పాత్రను సగర్వంగా చాటుకున్నారు. స్వాతంత్ర్య తొలిరోజుల్లో పాలకులు ఆదరణతో చేనేత పరిశ్రమలో పెట్టుబడులు గణనీయంగా పెంచారు. మొదటి ప్రణాళికలో 11.1 కోట్ల రూపాయలు, రెండవ పంచవర్ష ప్రణాళికలో 1956-61లో 59.5 కోట్ల రూపాయలు, మూడవ పంచవర్ష ప్రణాళికలో 1961-66లో 32 కోట్ల రూపాయలు, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 1969-74లో 29.21 కోట్ల రూపాయల ఐదవ పంచవర్ష ప్రణాళికలో 1974-79లో 99.9 రెండు కోట్ల రూపాయల చేనేత పరిశ్రమకు కేటాయించగా ఉత్పత్తులలో ఉద్యోగితను కల్పించడంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ కీలకమైన రంగంగా మారగలిగింది. తమ పూర్వ వైభవాన్ని నిలబెట్టుకోగలిగింది. 1950-51లో చేనేత వస్త్రం 742 మిలియన్ మీటర్ల ఉత్పత్తుల నుంచి 1960-61 నాటికి 1900 మిలియన్ మీటర్ల ఉత్పత్తులకు పెరిగాయి. 1974 నాటికే మూడువేల మిలియన్ మీటర్స్, 1980నాటికే 4800 మిలియన మీటర్లకు చేనేత వస్త్రాలను ఆనాడు 20 లక్షల హ్యాండ్లూమ్స్ ఈ మేరకు ఉత్పత్తులు చేయగలిగాయి. 1952లో టెక్స్‌టైల్ ఎంక్వైరీ కమిషన్ వేసి నేతన్నలకు కావలసిన ముడి సరుకుల నుంచి మార్కెటింగ్ సౌకర్యాల వరకు పెట్టుబడులు అందించడం జరిగింది. చేనేత కార్మికులు కాశీలో ముస్లింలు, కాశ్మీర్లో ఖనీ నేతన్నలు, కేరళలో కాసవ్నేతన్నలు, గుజరాత్‌లో పటోల నేత కార్మికుల నుంచి ఆంధ్రాలో పద్మశాలి దేవాంగుల వరకు అనేకనేక అట్టడుగు వెనుకబడిన వర్గాల, కులాల నుంచి ఆదిమ తెగల వరకు ఈ చేనేత వృత్తి చేపట్టారు. ఒక సర్వే ప్రకారం ఈవృత్తిలో 45 శాతం వెనుకబడిన కులాలకు చెందిన వారు 18 శాతం షెడ్యూల్ తెగలవారు 10 శాతం, షెడ్యూల్ కులాల వారు మిగిలిన 27శాతం ఇతర కులాలవారు చేనేత ఉత్పత్తులు చేయడంలో పాలుపంచుకున్నారు. దీని ఫలితంగా 2013-14 సంవత్సరం నాటికి 7116 మిలియన్ల స్క్వేర్ మీటర్స్ చేనేత వస్త్ర ఉత్పత్తులు జరిగి ఇందులో పనిచేసేవారు. 87లక్షలకు పెరిగినారు. ఆలిండియా హ్యాండ్లూమ్ సెన్సెక్స్ ప్రకారం 31.45 లక్షల కుటుంబాలు ఈ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను చేస్తున్నారు. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే చేనేత



రంగం. ఇందులో కార్మికుల సంఖ్య 65లక్షలుగా ఉంది. విదేశీ ఎగుమతులలో 22శాతం చేనేత వస్త్రాల ఎగుమతులున్నాయి. ఇంత ప్రాముఖ్యత ఉన్న చేనేత పరిశ్రమ యాంత్రీకరణ వైపు మరల్చడం ఖర్చుతో కూడుకున్నవి. ఆ మేరకు పెట్టుబడులు నేతన్నలు దగ్గర లేవు. వీళ్లందరూ అట్టడుగు వర్గాలకు చెందినవారు. వారు నేసే బట్టలలో నవకల్పన ఉన్నప్పటికీ వారసత్వంగా వస్తున్న పరిజ్ఞానం ఉన్నప్పటికీ కడు పేదరికంలో ఉన్న నేతన్న పవర్‌లూమ్స్‌తోనో మిల్‌మేడ్ క్లాత్‌తోనో పోటీపడలేకపోతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఎలా ఆదుకోవాలని అనుకుంటున్నారో అలాగే నేతన్నలను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు. చేనేత అన్ని కులాలకు సంబంధించిన వృత్తి. ప్రభుత్వాలు ప్రత్యేకమైన విధానాలను అవలంబించి అశేష ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ వృత్తిని గణనీయంగా అభివృద్ధిపరచాలి. ఈ వృత్తిలో ఉన్నటువంటి ఉద్యోగకల్పన మరి ఏ రంగంలోనూ లేదు. అందుకే మహాత్మాగాంధీగారు ఆనాడు ఇలా అన్నారు. భారీగా ఉత్పత్తులు కాదు కావలసింది భారీసంఖ్యలో ప్రజలు ఉపాధి అవకాశాలు పొందే ఉత్పత్తులు జరగాలి. నేడు ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనాయి. నిరుద్యోగం పెరిగిపోతున్నది. చేనేత మేక్ ఇన్ ఇండియా వస్తు ఉత్పత్తి. చేనేత రంగంలో ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా ఉద్యోగకల్పన భారీగా పెరుగుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. మనదేశంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని అవి తొలగిపోవాలంటే పేదరికం తగ్గిపోవాలంటే ప్రభుత్వ పెట్టుబడులు చేనేత వస్తూఉత్పత్తి పెంచేందుకు మన నేతన్నలకు పని కల్పించడంలో ప్రభుత్వ పెట్టుబడి తక్షణ అవసరం. దీనినే పెట్టుబడుల సామాజీకరణ అనిఅంటారు. నేడు చేనేతరంగం చావుబతుకుల మధ్యఉంది. ప్రభుత్వాలు మాత్రం చేనేత పునరుద్ధరణకు ఎన్నో కమిటీలు వేసినప్పటికీ ఆచరణలో మాత్రం విఫలమైనందువలన నేతన్న నిరుద్యోగంతో పూట గడవని పరిస్థితి ఏర్పడింది. అన్నం పెట్టే రైతు ఎలా అల్లాడుతున్నాడో మనిషికి తిండి తర్వాత బట్టలు ముఖ్యం. బట్టలు కట్టుకోమని ఉత్పత్తి చేసే నేతన్నది ఇంకా దయనీయ పరిస్థితి. పవర్లూమ్స్ దెబ్బకు హ్యాండ్లూమ్స్ చితికిలపడిపోయాయి. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలో హ్యాండ్లూమ్స్‌కు చేరనీయకుండా పవర్లూమ్స్ మింగేస్తున్నాయి. 1964లో అశోక్‌మెహతా కమిటీ ఈ వస్త్రాల ఉత్పత్తిని హ్యాండ్లూమ్స్‌లో నేయాలని నిబంధన విధించారు. 10 సంవత్సరాల తర్వాత హైపవర్ కమిటీ శివరామన్ దీనిని గమనించి ఆరు హ్యాండ్లూమ్స్ చేసే పనిని ఒకే ఒక్క పవర్లూమ్ చేస్తుందని, దీని వలన భారీగా నేతన్నలు నిరుద్యోగంలోకి పోతున్నారని తెలియ చేశారు. 1985లోనే హ్యాండ్లూమ్స్ రిజర్వేషన్ యాక్ట్ తెచ్చారు. అయినప్పటికీ 1970లలో124లక్షల చేనేత కుటుంబాలు ఉండగా, 1995 నాటికి 65లక్షలకు తగ్గిపోయాయి. 2010 నాటికి అయితే 44 లక్షల కుటుంబాలకు తగ్గిపోయాయి. నేడు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ సెన్సెస్‌ప్రకారం 31.45లక్షల కుటుంబాలు మాత్రమే హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచానికి అన్నం పెట్టే రైతును ఆదుకోరు. నవకల్పనతో బట్టలు నేసే నేతన్నను ఆదుకోరు. తరతరాల సంస్కృతి నాగరికత లక్షణాలతో మనిషిని వాతావరణం నుంచి కాపాడే విధంగా 33 రంగాలను కలుపుకొని వాటిని ఆదుకునే విధంగా నిరంతర వృద్ధిని పర్యావరణ కాలుష్యరహితంగా బట్టలను నేసే నేతన్నలను ఆదుకునేందుకు మరో మహాత్మాగాంధీ రావాల్సిందేనా? ●

# సౌకర్యం & వేగం

# దక్షిణ భారతావనికి వందే భారత్ రైలు !



జెండా ఊపి ప్రారంభం

## మైసూరు-పురాచ్చి తలైవార్ డా॥ ఎం.జి. రామచంద్రన్ సెంట్రల్ రైల్వే స్టేషన్

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్

ను

## నరేంద్ర మోదీ

ప్రధానమంత్రి

ఘనమైన హాజరు యందు

**తావర్ చంద్ గెహ్లోట్**
గవర్నరు, కర్ణాటక

**బసవరాజ్ బొమ్మై**
ముఖ్యమంత్రి, కర్ణాటక

**అశ్వినీ వైష్ణవ్**
కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్లు & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి



11.11.22 | 10.20 AM | KSR బెంగళూరు రైల్వే స్టేషను

- 5వ స్వదేశీ సెమీ-హైస్పీడు రైలు
- కర్ణాటక మరియు తమిళనాడులలో పర్యాటకానికి ప్రోత్సాహం
- మెరుగైన ప్రయాణికుల సౌకర్యాలలో 2వ తరం
- దివ్యాంగుల కోసం ప్రత్యేక టాయ్‌లెట్లు
- గరిష్ట వేగం గం॥కి 160 కి.మీ.ల
- రైలు తాకిడుల నివారణకు కవచ్ పరికరం ఏర్పాటు
- సగటు ప్రయాణ సమయం 8 గం॥ 30 ని॥ల నుండి 6 గం॥ల 30 ని॥లకు తగ్గింపు
- 360° తిరుగగల సీట్లు & సమాచార వ్యవస్థ

**20607/20608 MGR Chennai - Mysuru Vande Bharat Express**

| 20607 MGR చెన్నై - మైసూర్ | | స్టేషన్లు | 20608 మైసూర్ -MGR చెన్నై | |
|---|---|---|---|---|
| చేరిక | బయలుదేరుట | | చేరిక | బయలుదేరుట |
| – | 05:50 | MGR చెన్నై | 19:30 | – |
| 07:21 | 07:25 | కాట్పాడి | 17:36 | 17:40 |
| 10:20 | 10:25 | KSR బెంగళూరు సిటీ | 14:55 | 15:00 |
| 12:20 | – | మైసూరు | – | 13:05 |

ఫ్రీక్వెన్సీ : వారంలో ఆరు రోజులు (బుధవారం మినహా)
స్టాపేజీలు : KSR బెంగళూరు & కాట్పాడి

కార్యక్రమాన్ని DD న్యూస్ పై ప్రత్యక్షంగా వీక్షించండి DD ప్రత్యక్ష ప్రసారం కోసం వెబ్ లింక్ : https://pmindiawebcast.nic.in/

భారతీయ రైల్వేలు
www.indianrailways.gov.in

ఫాలో చేయండి : /Railminindia

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చేయూత



హాట్సన్ ఆగ్రోయూనిట్‌ను ప్రారంభిస్తున్న పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఫుడ్ ప్రాసెసింగ్, పాడిపరిశ్రమ ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని గోవింద్‌పూర్‌లో ఏర్పాటుచేసిన హాట్‌సన్ ఆగ్రో ప్రొడక్ట్ కర్మాగారాన్ని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం నీటిపారుదల రంగానికి, విద్యుత్ ఉత్పత్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గుర్తుచేశారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో రైతులు, కూలీలు లబ్ధి పొందుతారన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యల సమిసిపోతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు 2015లో బెస్ట్ ఇండస్ట్రీస్ పాలసీని అమలు చేస్తున్నట్లు ఐటి పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ పేర్కొన్నారు. హాట్‌సన్ కంపెనీలో 4 వందల కోట్లతో కర్మాగారాన్ని ఏర్పాటు చేసినట్లు, కర్మాగారం ద్వారా 5 వందల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, జిల్లా ఎస్‌పి యం రమణకుమార్, కర్మాగార ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడేందుకు నో చాన్స్**

హాట్ సన్ ఆగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుకు మాట్లాడేందుకు కర్మాగారం అధికారులు అవకాశం కల్పించలేదు. మాట్లాడేందుకు అవకాశం దక్కకపోవడంతో ఎంపి, ఎమ్మెల్యేలు అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది. ప్రారంభోత్స వ కార్యక్రమానికి ఆహ్వానించి సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పించకపోవడం పట్ల పార్టీ నాయకులు సైతం కర్మాగారం యాజమాన్యంపై అసహనానికి గురయ్యారు.

## పాముకాటుతో ఇస్రో సైంటిస్ట్ మృతి



కిష్టయ్య (ఫైల్)

**టేక్మాల్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఇస్రో సైంటిస్ట్ పాముకాటుతో మృతి చెందిన సంఘటన టేక్మాల్ లో చోటుచేసుకుంది. టేక్మాల్ గ్రామానికి చెందిన ఇస్రో జూనియర్ శాస్త్రవేత్త బోయిని కిష్టయ్య (42) బెంగళూర్‌లో ఆయన ఉండే క్వార్టర్స్‌లో ఉంటు న్నారు. కిష్టయ్య బుధవారం సాయంత్రం వాకింగ్ చేస్తుం డగా పాముకాటుకు గురికాగా ఆయనను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. ఆయన మృతదేహాన్ని టేక్మాల్‌కు శుక్రవారం తీసుకువస్తున్నట్లు కుటుంబికులు తెలిపారు.

## రైతు సంక్షేమమే బిజెపి లక్ష్యం

కెసిఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పడే ఆర్‌ఎఫ్‌సిఎల్ మూతపడింది: ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనను అడ్డుకుంటున్న టిఆర్‌ఎస్, దాని కొత్త మిత్రులైన సిపిఐ, సిపిఎంలపై బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మండిపడ్డారు. అవినీతి తప్ప, అభివృద్ధి అంటే ఏంటో కూడా తెలీని మీరా మా ప్రధానిని అడ్డుకునేదని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వాల నిర్వాహకం వల్ల మూతపడిన రామగుడం ఎరువుల కర్మాగారాన్ని (ఆర్‌ఎఫ్‌సిఎల్) పునరుద్ధరించి, జాతికి అంకితమిచ్చేందుకు ఈనెల 12న ప్రధాని రామగుండం వస్తున్నారని సుభాష్ తెలిపారు. తెలంగాణ సిఎం కెసిఆర్, తన దోస్తులైన సిపిఐ, సిపిఎంలతో కలిసి సమస్యలను సృష్టిస్తున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, మోడి పర్యటనను అడ్డుకోలేరని మండిపడ్డారు. దేశంలో అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రధాని మోడిని అడ్డుకోవడం దొంగల ముఠా తరం కాదన్నారు. అసలు ఎరువల ఫ్యాక్టరీని ఎందుకు పునరద్దురించడాన్ని కెసిఆర్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ కర్మాగారం వల్ల తెలంగాణ రైతులకే కాకుండా యావత్ దేశ రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధాని మోడి చొరవతో రూ.6120 కోటన వ్యయంతో పునరుద్దరణ చేశారన్నారు.

## బిసి జనగణన జరగాలి.. రిజర్వేషన్లు పెంచాలి

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** దేశంలో బిసి జనగణన జరపాలంటూ గతంలో మూడు సార్లు ప్రధానమంత్రి నరేంద్రమోడిని కలిసి కోరినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అయినా ఇప్పటి వరకు దీనిపై ప్రధాని మోడి నిర్ణయం తీసుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల దేశంలో బిసిలకు అన్యాయం జరుగుతుందని, బిసి జనగణన జరగాలి, రిజర్వేషన్లు పెంచాలన్నారు. క్రిమిలేయర్ వల్ల బిసిలు నష్టపోతున్నారన్నారు. మోడి బిసి అయిఉండి ఆ వర్గాలకు ఏమీ చేయలేదన్నారు. కేవలం మంత్రి వర్గంలో బిసిలకు అవకాశం కల్పిస్తే న్యాయం జరగదన్నారు. బిసి జనగణన జరపకపోతే మోడిపై తిరుగుబాటు తప్పదన్నారు. ఇదే డిమాండ్‌తో మోడీని కలిసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రజల్లో చైతన్యం చేస్తామన్నారు. గవర్నర్ తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని చెప్పడం చూస్తుంటే, సామాన్యుల పరిస్థితి ఏమిటన్నారు. గవర్నర్ ఈ అంశాన్ని కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేయాలన్నారు. కేవలం మీడియాకు చెబితే లాభం ఏమిన్నారు. గవర్నర్ చెబుతున్న సమస్యలపై కేంద్రం స్పందించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికపై పిసిసి అధ్యక్షులు మాట్లాడిన తరువాత నేను మాట్లాడనని అన్నారు.

## తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలి

తెలుగు జాతి ఉన్నంత వరకు టిడిపి ఉంటుంది: చంద్రబాబు

టిడిపి తెలంగాణ అధ్యక్షుడుగా జ్ఞానేశ్వర్ బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలుగు జాతి అభివృద్ధి కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని, తెలంగాణ గడ్డపై తెలుగుదేశం పార్టీ పుట్టిందని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా



కాసాని జ్ఞానేశ్వర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. అతి తక్కువ సమయంలో అధికారంలోకి వచ్చిన పార్టీ టిడిపి అని గుర్తు చేశారు. అర్థిక అసమానతలు పోయే వరకు టిడిపి పనిచేస్తూనే ఉంటుందన్నారు. పాలనను పేదవాడి ఇంటిముందుకు తెచ్చి, రాజకీయాలకు కొత్త అర్థం ఇచ్చిన నాయకులు ఎన్టీఆర్ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. తెలంగాణలో ఇరిగేషన్ అభివృద్ధికి, హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి నాంది పలికింది టిడిపియే అని వివరించారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... 'చంద్రబాబు ఆదేశానుసారం టిడిపిలో చేరానని, ఆయన ఆశీస్సులతో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశాన'నని పేర్కొన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని, రెండు రాష్ట్రాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారని తెలిపారు. పార్టీకి పూర్వవైభవం రావడానికి గ్రామ గ్రామాన తిరిగి కృషి చేద్దామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపి విజయం సాధించబోతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మన నాయకుడు చంద్రబాబు చేసిన అభివృద్ధి పనులు చెబుతూ ముందుకు సాగుదామని, బడుగు, బలహీన వర్గాల ప్రజలు టిడిపికి అండగా ఉన్నారని పేర్కొన్నారు.

## మూడు నెలలుగా స్తంభించిన పాలన

**సిఎంఒలో పేరుకుపోయిన దస్త్రాలు : బిజెపి నేత ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్**

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత మూడు నెలలుగా పాలన స్తంబించిందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ కార్యాలయంలో వేలాదిగా దస్త్రాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా రాజకీయమయం చేశారన్నారు. టిఆర్‌ఎస్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు, ఎంపిల ఫోన్‌లు ట్యాప్ చేస్తున్న విషయాన్ని వారు ప్రైవేటుగా కలిసినప్పుడు చెబుతున్నారన్నారు. చివరకు గవర్నర్ కూడా తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారేమో అనే అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఇవన్నీ సిఎం కనుసన్నలలో జరుగుతున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఉన్నత స్థాయి విచారణ జరపాలన్నారు. ధరణి పేరుతో భూములను టిఆర్‌ఎస్ నేతలు మాయం చేస్తున్నారన్నారు. నయీం, డ్రగ్స్, ఈఎస్‌ఐ, మియాపూర్ భూములకేసుల్లో ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులు ఏమయ్యాయన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిని కబంధ హస్తాలలో పెట్టుకునేందుకు సిట్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొనేందుకు వస్తున్న ప్రధానిని అడ్డుకుంటారా అంటూ ప్రశ్నించారు. ప్రధానిని అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. నిజాం షుగర్స్, అజాం జాహీ మిల్లును ఎందుకు తెరిపించలేదో కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు.

## విదేశీ ఉద్యోగాల కోసం ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్

● ఉపాధి కల్పనపై అధికారులతో సిఎస్ సమీక్షా సమావేశం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** విదేశాలలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు విదేశీ ఉద్యోగాల కల్పనపై వివిధ శాఖలు చేపట్టిన చర్యలపై సిఎస్ బిఆర్‌కె భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి ఉన్న, సమర్థులైన అభ్యర్థులందరిని గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. టామ్‌కామ్ అభివృద్ధి చేసిన ప్రత్యేకయాప్‌లో నర్సింగ్ అభ్యర్థులను గుర్తించి, నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. విదేశాలకు వెళ్లడానికి ఆసక్తి చూపి నమోదు చేసుకున్న నర్సింగ్ ప్రాక్టిషనర్లు అభ్యర్థులందరికి ఎస్ఎంఎస్ ద్వారా సందేశంతో పాటు, కాల్‌సెంటర్ ద్వారా కూడా తెలియజేయాలన్నారు. నమోదిత అభ్యర్థులందరిని ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించాలని అన్నారు. విదేశాలలో ఉద్యోగం చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆటో మెకానిక్‌లు, నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ఇతర సారూప్య నిపుణుల కోసం ఇలాంటి ప్రక్రియను చేపట్టాలన్నారు.



టామ్‌కామ్‌లో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులను ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించేందుకు 20 దేశాల ప్రాధాన్య దేశాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులునమోదు చేసుకోవడానికి మొబైల్‌యాప్‌ను రూపొందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాణికుముదిని, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్, కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సిఎం ఓఎస్‌డి గంగధర్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మరో నూతన పార్టీ 'తెలంగాణ రక్షణ సమితి' ఆవిర్భావం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రఏర్పాటు సాధనే ధ్యేయంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుతం బిఆర్‌ఎస్‌గా రూపాం తరం చెందడంతో రాష్ట్రంలో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ పార్టీ అవశ్యకత గల కారణాలను వెల్లడించారు. వందలాదిమంది యువకుల ప్రాణత్యాగాలు, యేళ్లకొద్దిసాగిన తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రస్తుతం పాలన అస్తవ్యస్తంగా ఉందని సత్యనారాయణ విమర్శించారు. ఉద్యమ ఆకాంక్షలల్లో ఒకటి కూడా నెరవేరలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సమితిని స్థాపించినట్లు పేర్కొన్నారు.

## ఉద్యోగాల్లో ఎస్టీలకు రోస్టర్‌లో పాయింట్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఉద్యోగ నియామకాల్లో ఎస్టీలకు రోస్టర్ పాయింట్లను ఖరారు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొత్తగా 4 రోస్టర్ పాయింట్లను ఓపెన్ కేటగిరి నుండి గిరిజనులకు కేటాయింపు జరిపింది. తెలంగాణ సబార్డినేట్ సర్వీస్ రూల్ 22కు సంవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై నియమకాల్లో ప్రతీ పదో ఉద్యోగం ఎస్టీలకు దక్కనుంది. ప్రతీ వందలో ఎస్టీలకు 8, 15, 25, 33, 42, 58, 67, 75, 83, 92 చొప్పున రోస్టర్ పాయింట్లు కేటాయించారు. విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని పేర్కొంది.

## ఎమ్మెల్యేల కొనుగోళ్లలో సంబంధం లేకుంటే కోర్టుకెందుకు వెళ్లారు?

**సిట్‌ను వ్యతిరేకించడమంటే దొంగలన్నట్టు కాదా? బీజేపీ నేతలకు తమ్మినేని ప్రశ్న**

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల కొనుగోళ్లలో సంబంధం లేకుంటే కోర్టుకెందుకు వెళ్లారని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బీజేపీ నాయకులను ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని బీజేపీ నేతలను ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోళ్లలో సంబంధం లేకుంటే సిట్‌ను ఏర్పాటు చేసిన 24 గంటల్లోనే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో సింహయాజీ, రామచంద్ర భారతి, నందకుమార్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందేనని వారిని పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు నాంపల్లిలోని ఏసీబీ కోర్టు అనుమతిచ్చిందని గుర్తు చేశారు. నిందితుల తరపున న్యాయవాది సమక్షంలోనే సిట్ విచారణ చేపట్టనుందన్నారు. అయితే ఈ విచారణను సవాలు చేస్తూ బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారని తమ్మినేని గుర్తు చేశారు. సిట్‌ను వద్దంటున్నారంటే బీజేపీ నేతలు దొంగలన్నట్టే కదా? అని ప్రశ్నించాఉ. గుమ్మడికాయ దొంగలు ఎవరంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోళ్లకు సంబంధించి బీజేపీకి ఎలాంటి సబంధం లేదంటూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ యాదాద్రి వద్ద తడిబట్టలతో ప్రమాణం చేశారని గుర్తు చేశారు. సిట్‌ను ఎందుకు వద్దనుకుంటున్నారో చెప్పాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఎఫ్ఎస్ఎల్ సర్టిఫైడ్ వీడియో ఫుటేజ్ ఉందనీ, దాన్ని అన్ని సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని గుర్తు చేశారు. బీజేపీ వారి బాగోతం బయట పడుతుందనే సిట్‌ను వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించారని తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఇంకోవైపు ఈ వ్యవహారాన్ని సీబీఐతో విచారణ చేయించాలంటున్నారని తమ్మినేని గుర్తు చేశారు. ఇది బీజేపీ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీని కావాలనే ఇరికిస్తుందని దానిపై ఇంతకుముందు సుప్రీంకోర్టులోనూ పిటిషన్ వేశారని తమ్మినేని ప్రకటనలో గుర్తు చేశారు. దొంగలెవరో తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిట్ ద్వారా విచారణ చేపడుతుందని పేర్కొన్నారు. కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రాన్ని వశం చేసుకోవాలని బీజేపీ భావిస్తుందని తమ్మినేని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను ఈడీ, సీబీఐ, ఐటీ దాడులతో బెదిరిస్తుందని తెలిపారు.

## ప్రధాని పర్యటనకు నల్ల జెండాలతో నిరసనలు

తెలంగాణ గవర్నర్‌ను రీకాల్ చేయాలి: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను నల్లజెండాలతో నిరసన తెలియజేస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అలాగే ఈ నెల 11న విశాఖ ప్రజలు, 12న రామగుండం ప్రజలు బంద్‌ను పాటించి విభజన హామీలను అమలు చేయని ప్రదాని మోడీకి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. దేశంలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని.. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, ఈటీ నరసింహాతో కలిసి నారాయణ గురువారం హైదరాబాద్‌లోని ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు(శుక్రవారం) విశాఖపట్నం వచ్చి ఏమీ హామీ ఇస్తారని ప్రశ్నించారు. ఆంధ్రుల హక్కుల విశాఖ ఉక్కు అని ఉద్యమించి సాధించిన విశాఖ ఉక్కు పరిశ్రమను అంబానికి అమ్మకుండా నిలుపుదల చేస్తామని ప్రకటిస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే సగం కొండను తవ్విన రిషికొండను పరిశీలించి దానిపై మాట్లాడతారా? అని ప్రశ్నించారు. అలాగే ఈ నెల 12న తెలంగాణ రాష్ట్రంలో రామగుండంలో పర్యటించనున్న మోడీ ఏమీ చెస్తారని ప్రశ్నించారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఏమీ చెబుతారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా నల్లజెండాలతో నిరసన తెలియజేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. కలిసివచ్చే పార్టీలతోపాటు ఇతర సంఘాలతో కలిసి నిరసనలు తెలియజేయనున్నట్టు తెలిపారు. మోడీ పర్యటన సందర్భంగా విశాఖ, రామగుండం ప్రజలు బంద్‌ను పాటించి తమ నిరసనను తెలిపాలన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ఇప్పుడు తెలంగాణలోనూ ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను రీకాల్ చేయాలని రాష్ట్రపతిని కోరారు. మొత్తంగా ఈ వ్యవస్థలనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై బిజెపి దండయాత్ర: కూనంనేని సాంబశివరావు**

దేశంలోని దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దండయాత్ర చేస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ఇందుకోసం ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తోందన్నారు. గవర్నర్ వ్యవస్థనుక కూడా కేంద్రం ఉపయోగించుకుంటోందని విమర్శించారు. దేశాన్ని క్రిమినల్స్ పాలిస్తున్నారని.. ఆ క్రిమినల్స్ మైండ్ ప్రతిపక్షాలకు చెందిన ప్రభుత్వాలు, ప్రత్యర్థులపై దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



## జిఎస్ వరదాచారి, కె.ఎల్‌రెడ్డి నేటితరం పాత్రికేయులకు ఆదర్శం

శ్రద్ధాంజలి సభలో వక్తలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** సమాజంలోని సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారానికి కృషి చేసిన జిఎస్ వరదాచార్యులు, కెఎల్‌రెడ్డిలు నేటి పాత్రికేయులకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, వయోధిక పాత్రికేయ సంఘం, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కె.ఎల్‌రెడ్డి, వరదాచారి శ్రద్ధాంజలి సభ నిర్వ హించారు. దీనికి ముఖ్యఅతిథులుగా హర్యానా గరవ్నర్ దత్తాత్రేయ, రాజ్య సభ సభ్యుడు కేశవరావు, ఐజేయూ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయుడు, రవికాంత్‌రెడ్డి తదితరులు హాజరై వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ మాట్లాడుతూ ఇద్దరు పాత్రికేయులు నీతినిజాయితీకి మారుపేరుగా జీవిం చారన్నారు. ఎదుటి వారి భావజాలం అర్థం చేసుకునేవారు తప్పా విమర్శించే వారు కాదన్నారు. పాత్రికేయ రంగం తొలినాళ్లలో ఇదనదరూ జర్నలిజంలోకి అడ్డుపెట్టి ..ఎన్నో కొత్త ప్రయోగాలు చేస్తూ ఆరంగానికి వన్నె తెచ్చా రన్నారు. నేడు పాత్రికేయరంగంలోకి వస్తున్నవారు కె.ఎల్‌రెడ్డి, వరదాచారిని ఆదర్శంగా తీసుకుని సమాజశ్రేయస్సు కోసం పనిచేయాలని సూచించారు.

## నాగారంలో గొర్రెలమందపై అడవి జంతువుల దాడి

● ఐదు జీవాలు మృతి.. మరో 22 గొర్రెలకు తీవ్రగాయాలు

● ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వినతి

**దేవరకద్ర, నవంబరు 10, ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగారంలో బుధవారం రాత్రి ఓ గొర్రెలమందపై అడవి జంతువులు మూకుమ్మడి దాడిచేశాయి. ఈ సంఘటనలో 5 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. మరో 22 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఇందులో 12 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. మరో 15 గొర్రెలు గల్లంతయ్యాయి. బాధితుల కథనం ప్రకారం.. నాగారం గ్రామానికి చెందిన గొర్రెలకాపరి బెల్లం సాయిలు బుధవారం రాత్రి ఎప్పటిలాగానే తన 150 గొర్రెలతో కూడిన మందను వాటి చుట్టూ వలవేసి గ్రామసమీపంలోని దేవరగట్టు వద్ద ఆపాడు. అయితే రాత్రి 11 గంటల సమయంలో 4 అడవి జంతువులు బెల్లం సాయిలు గొర్రెల మందపై మూకుమ్మడి చేశాయి. శబ్దానికి బెల్లం సాయిలు లేచి చూసేటప్పటికి మందపై అడవిజంతువులు దాడులు చేస్తున్నాయి. దీంతో బెల్లం సాయిలు భయపడి గ్రామంవైపు పరుగెత్తుకువచ్చి సాటి కాపరులు, కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి సమాచారమందించాడు. వారంతా వచ్చేసరికి జరిగే నష్టం జరిగిపోయింది. ఈ ఘటనలో దాదాపు రూ.5లక్షల వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. అడవి జంతువుల దాడిలో బెల్లం సాయిలుకు చెందిన 5 గొర్రెలు మృతి మందలోనే చనిపోగా మరో 22 తీవ్రంగా గాయపడ్డాయి. వాటిలో 12 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మరో 15 గొర్రెలు పారిపోయాయి. విషయం తెలుసుకొన్న మండల పశువైద్యాధికారి జీషాన్‌అలి సిబ్బందితోవచ్చి గాయపడ్డ గొర్రెలకు చికిత్సలు చేశారు. అలాగే ఫారెస్ట్‌సెక్షన్ అధికారి నిరంజన్, బీట్ అధికారి విజయరాజు, నాగరాణి సంఘటన స్థలాన్ని సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. బాధితులను వారు అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు. అడవి జంతువుల దాడుల్లో గొర్రెలు మృతి చెందిన వాటి కాపరులను టీఆర్ఎస్ మండలపార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, శాంతన్న, గోవర్ధన్‌యాదవ్ తదితర గ్రామ నాయకులు వచ్చి గొర్రెల కాపరులను పరామర్శించారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి: బాధితుడు బెల్లం సాయిలు**

అడవిజంతువుల దాడిలో మృతిచెందిన, గాయపడిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి.




గొర్లపై అడవిజంతువులు దాడులు చేయడం కళ్లార చూడటంతో చాలా భయమేసింది. దాడులు చేసిన అడవి జంతువులు చిరుతపులులలాగే ఉన్నాయని గొర్రెల కాపరి బెల్లం సాయిలు అన్నారు. దేవరకద్ర మండలం నాగారంలో అడవిజంతువుల దాడిలో మృతి చెందిన, గాయపడ్డ గొర్లకు సంబంధించి వాటి కాపరులను ప్రభుత్వపరంగా ఆదుకొంటానని దేవరకద్ర ఎంపిపి కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ అన్నారు.

## మోడీ రాకకు నిరసనగా 12న రామగుండంలో విద్యాసంస్థల బంద్

పిలుపునిచ్చిన ఎఐఎస్ఎఫ్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** విభజన హామీలను అమలు చేయని భారతప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో అడుగుపెట్టే అర్హత లేదని అఖిల భారత విద్యార్థిఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. తెలంగాణ రాష్ట్ర విద్యారంగం పట్ల వివక్ష చూపిస్తున్న మోడీ ఈ నెల 12న రామగుండం పర్యటనను అడ్డుకుంటామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి రావల్సిన కేంద్ర విద్యాసంస్థలు రాకుండా మోకా లడ్డుతూ.. తెలంగాణకు మంజూరైన విద్యా సంస్థలను వేరే రాష్ట్రాలకు తరలిస్తూ తెలంగాణ విద్యార్థులకు, రాష్ట్ర విద్యారంగానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీకి తెలంగాణ వచ్చే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని.. ఇందుకు వ్యతిరేకంగా ఈ నెల 12న రామగుండంలో జరిగే పర్యటనను నిరసిస్తూ రామగుండంలో విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్టు వారు తెలిపారు.

# మాల్దీవుల్లో అగ్నిప్రమాదం 9 మంది భారతీయులు మృతి!



**మాలే, నవంబరు 10:** మాల్దీవుల రాజధాని మాలెలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం ఈ ఘటనలో 10 మంది మరణించారు. మృతుల్లో తొమ్మిది మంది భారతీయులున్నారని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. మరొకరు బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిని తెలిపారు. మాలెలోని కిక్కిరిసిన భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. వాహనాలు రిపేర్‌చేసే కింది ఫ్లోర్ నుంచి మంటలు పైకి ఎగిసిపడ్డాయని అధికారులు తెలిపారు. పై అంతస్తులో ఇప్పటి వరకూ 10 మృతదేహాలను గుర్తించినట్లు వెల్లడించారు. మంటలు ఆర్పడానికి నాలుగు గంటల సమయం పట్టినట్లు చెప్పారు. మాలె అత్యంత జనసాంద్రత కలిగిన నగరాల్లో ఒకటి. ఉపాధి కోసం వచ్చే విదేశీయులకు ఇక్కడ సరైన సదుపాయాలు ఉండవని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇక్కడ బంగ్లాదేశ్, భారత్, శ్రీలంక, నేపాల్, పాకిస్తాన్‌కు చెందిన వారు నివసిస్తుంటారు. కొవిడ్ సమయంలో స్థానికులతో పోలిస్తే, విదేశీ కార్మికుల్లో వైరస్ మూడు రెట్లు వేగంగా వ్యాపించినట్లు కథనాలు వెలువడ్డాయి. పార్లమెంటు స్పీకర్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌నషీద్ ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసి మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపిస్తామని అంటేకాకుండా కార్మికుల పరిస్థితులపై సమగ్ర చర్యలు తీసుకుంటామని ట్వీట్‌చేశారు. అగ్నిప్రమాదంలో పూర్తిగా ధ్వంసం అయిన భవనం పై అంతస్తునుంచి పది మృతదేహాలను రికవరీచేశామని అధికారులు తెలిపారు. వాస్తవానికి భవనంలోని కింది భాగానుంచే అంటే వాహన రిపేరు గ్యారేజినుంచే ఈ మంటలు ఎగిసిపడినట్లు అధికారులు చెపుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1016, మృతులు 3
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,63,968

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1016 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,63,968 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,20,267మంది కోలుకోగా 13,187మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,514కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449 మంది వరకు కోలుకున్నారు. 1,48,394 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు. 71,422 మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.

# మూడేళ్ల నుండి ముద్రణలో లేని రూ.2వేల నోట్లు




**న్యూఢిల్లీ, నవంబరు10:** పెద్ద నోట్ల రద్దు తర్వాత అమలులోకి తీసుకొచ్చిన రూ.2 వేల నోటును ప్రింట్ చేయడం లేదని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. గడిచిన మూడేళ్లలో 2 వేల నోటు ఒక్కటి కూడా ప్రింట్ చేయలేదని పేర్కొంది. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన వివరాలలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2019,20 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కొత్తగా 2 వేల నోట్లు ప్రింట్ చేయలేదని తెలిపింది. కొంతకాలంగా రూ.2 వేల నోటు చలామణిలో కనిపించడం లేదు. ఏటీఎంలలో కూడా రూ.500 వందలు, రూ.200, రూ.100 నోట్లు మాత్రమే వస్తున్నాయి. మార్కెట్లో రూ.2 వేల నోటు కనిపించడమే అరుదైపోయిందని పలువురు దుకాణదారులు చెబుతున్నారు. పాత నోట్ల రద్దు తర్వాత 2016,17, 2018,19 సంవత్సరాలలో రూ.2 వేల నోట్లను ముద్రించినట్లు ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుతం ఈ నోట్లలో ఎక్కువ భాగం బ్యాంకుల వద్దే ఉన్నాయని, మార్కెట్లో అతి తక్కువ సంఖ్యలోనే ఉన్నాయని సమాచారం. రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఉన్న మొత్తం నోట్ల విలువలో 2 వేల నోట్ల విలువ 2021 మార్చిలో 22.6 శాతం. ఇది 2022 మార్చి నాటికి 13.8 శాతానికి తగ్గింది. ఇదే కాలానికి మార్కెట్లో ఉన్న మొత్తం నోట్లలో 2000 నోటు వాటా 1.6 శాతం మాత్రమేనని వెల్లడించింది. పెద్ద నోట్ల వల్ల నష్టమే ఎక్కువని తెలిసిరావడంతోనే ప్రభుత్వం వాటి ముద్రణను నిలిపివేసిందని ప్రచారం జరుగుతోంది. భవిష్యత్తులో 2 వేల నోటు ప్రింట్ చేయడమా? మానడమా? అనే దానిపై ఆర్బీఐ కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. గతేడాది నోట్లను ముద్రించకపోవడంపై లోక్‌సభలో కేంద్రం వివరణ ఇచ్చింది. పెద్ద నోట్ల ముద్రణ ఆపేయడం ద్వారా నల్లధనాన్ని అరికట్టవచ్చని, నకిలీ నోట్ల బెడద నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది.

# గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి తొలి జాబితా

## 160 మంది అభ్యర్థులు - 38 మంది సిట్టింగ్‌లకు నోప్లేస్



**అహ్మదాబాద్, నవంబరు 10:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార బిజెపి 160 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను గురువారం వెల్లడించింది. తొలిజాబితాలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్, క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా, కాంగ్రెస్ నుంచి వైదొలగిన హార్దిక్ పటేల్ వంటి ప్రముఖులకు చోటుదక్కింది. 2019లో బిజెపిలో చేరిన రివాబా జడేజాను జామ్‌నగర్ (ఉత్తర) నియోజకవర్గం నుంచి అధికార పార్టీ బరిలోకి దింపింది. ప్రస్తుతం ఈ స్థానానికి చెందిన ఎమ్మెల్యే ధర్మేంద్రసిన్హా ఎం.జడేజాకు టికెట్ దక్కలేదు. అల్లర్లు, విధ్వంసం కేసులో ధర్మేంద్రసిన్హాపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను ఉపసంహరించేందుకు హైకోర్టు బుధవారం తిరస్కరించింది. దాంతో ఆయన్ను బిజెపి పక్కనబెట్టింది. పటీదార్‌నేత హార్దిక్ పటేల్‌ను బిజెపి విరామ్‌గ్రామ్ నుంచి బరిలోకి దింపింది. ఈ నియోజకవర్గం అహ్మదాబాద్ జిల్లాలో ఉన్నది. హార్దిక్‌పటేల్ పటీదార్‌లకు రిజర్వేషన్ల కోసం ఆందోళన చేపట్టడమే కాకుండా గత ఆగస్టులో అధికార బిజెపిలోకి మారకముందు ఆయన కాంగ్రెస్ పార్టీ గుజరాత్ శాఖ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా వ్యవహరించేవారు. వడ్గామ్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే మణిభాయి వాఘేలా పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ఈ స్థానం నుంచి ప్రముఖ దళితనేత జగ్నేష్ మేవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గత నెల 29న తీగల వంతెన కూలిపోయి 140 మంది అసువులు బాసిన అసెంబ్లీ నియోజకవర్గం మోర్బీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మంత్రి బ్రిజేశ్ మీర్జాను పార్టీ తప్పించింది. ఆ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే కాంతి అమృతియాను ఎంపిక చేశారు. ఆశ్చర్యకరంగా మీర్జా కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి 2020లో వలస వచ్చిన వారే. పార్టీ మారి బిజెపి తీర్థం పుచ్చుకోగానే ఆయనకు 2021లో అధికార బిజెపిలో మంత్రిపదవి వరించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన వారిలో ప్రద్యుమ్నసిన్హా, గిరిజన ఎమ్మెల్యే అశ్విన్ కొత్వాల్ ఉన్నారు. గత నెలలోనే హర్షద్ రిబాడియా కూడా కాషాయతీర్థం తీసుకున్నారు. అలాగే భాగబరాద్ బుధవారమే పార్టీలో చేశారు. అలాగే రాజేంద్రసింగ్ రత్వా కూడా గత మంగళవారం బిజెపిలో చేరారు. ఇదిలా ఉండగా అధికార బిజెపి 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వలేదు. వీరిలో అసెంబ్లీ స్పీకర్ నిమాబెన్ అచార్య, మంత్రులు ప్రదీప్ పర్మార్, రాజేంద్ర త్రివేది తదితరులు ఉన్నారు. పార్టీ ప్రకటించిన మొదటి జాబితాలోని 160 మంది అభ్యర్థుల్లో 14 మందికి మహిళలకు స్థానం దక్కింది. వీరిలో పలువురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. తొలి జాబితాలో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మొండిచేయి చూపినట్టయింది. తద్వారా 43 శాతం మంది అభ్యర్థులను మార్చడం ద్వారా అధికార పార్టీ విప్లవాత్మక చర్యకు దిగింది. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చడం ద్వారా పార్టీలో కొత్త నీరు తెచ్చారే తప్ప మిగతా అంతా యథాతథంగా ఉన్నదని బిజెపి వర్గాలు తెలిపాయి. అధికార బిజెపిలో చోటుచేసుకుంటున్న అంతర్గగ ప్రక్షాళన అంతా ఈసారి బిజెపిని అధికారంలోకి తేవడానికి యువతరం ఓట్లను దక్కించుకునేందుకు తప్పనిసరి అయిందని బిజెపి పార్టీ వ్యవహారాల సీనియర్ నేత అన్నారు. ఇదిలా ఉండగా తొలి జాబితా అభ్యర్థులను ఖరారు చేసేందుకు పార్టీ అగ్రశ్రేణి నాయకులు ఢిల్లీలో సమావేశం కావడానికి ముందే బుధవారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ విముఖతను వ్యక్తం చేస్తూ గుజరాత్‌లోని పార్టీ సీనియర్ నేతలు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సిఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్, నితిన్‌భాయిపటేల్ పార్టీ సీనియర్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేయడమే కాకుండా, పార్టీ కోసం తమ సేవలు అందిస్తామన్నారని భూపేందర్‌యాదవ్ తెలిపారు.




# అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం

## రిక్టర్‌స్కేలుపై 5.7గా నమోదు

**ఇటానగర్, నవంబరు 10:** భారత్‌ను వరుసభూకంపాలు భయపెడుతున్నాయి. నేపాల్‌తోపాటు ఉత్తరాఖండ్‌లోనూ భూమి కంపించగా గురువారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రెండుసార్లు భూమి కంపించింది.ఉదయం 10.31 సమయంలో వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో భూకంపం వచ్చింది. భూమికి పది కిలోమీటర్ల లోతున భూకంపకేంద్రాన్ని గుర్తించారు. రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 5.7గా నమోదయింది. తర్వాత కాసేపటికే మరో భూకంపం వచ్చింది. ఉదయం 10.59 సమయంలో అదే వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో మళ్లీ భూమి కంపించింది. ఈ భూకంప కేంద్రం కూడా భూమినుంచి పది కిలోమీటర్ల లోతులో ఉంది. రిక్టర్‌స్కేల్‌పై దాని తీవ్రత 3.5గా నమోదయింది. భూకంపాలు వచ్చిన ప్రాంతం లిపారాడాజిల్లాలోని బాసర్‌పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.రెండోసారి వచ్చిన భూకంపం వచ్చింది చిన్నదే అయినా ప్రజలు వణికిపోయారు. ఇళ్లన్నీ ఊగినట్లుగా అనిపించడంతో బయటకు పరుగులుతీసారు. అండమాన్ నికోబార్‌దీవుల్లోకూడా గురువారం భూమి కంపించింది. అర్థ రాత్రి తర్వాత 2.29 గంటలకు 4.3 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. పోర్టుబ్లయిర్‌సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి పదికిలోమీటర్ల లోతున ఉన్నట్లు నేషనల్ సీస్మాలజీ సెంటర్ తెలిపింది. ఇప్పటికే నేపాల్‌లో మంగళ, బుధవారాల్లో సంభవించిన భూకంపం కారణంగా ఢిల్లీ ఎన్‌సిఆర్‌సహా ఉత్తరభారత దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు నమోదయ్యాయి. రాత్రి 1.57 గంటలసమయంలో భూమికి పదికిలోమీటర్లలోతున భూకంపం వచ్చింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గానమోదయింది. నేపాల్‌తోపాటు ఢిల్లీ, ఎన్‌సిఆర్; ఉత్తరప్రదేశ్, బీహార్, మణిపూర్‌లలోకూడా భూమి కంపించింది. భూకంపకేంద్రం ఉత్తరాఖండ్‌లోని భారత్;నేపాల్ సరిహద్దుల్లో ఉంది.

# పతంజలి అయిదు ఔషధాలు నిలిపివేయాలి ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశం

**డెహ్రాడూన్, నవంబరు 10:** ప్రముఖ ఆయుర్వేద ఔషధ సంస్థ, బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి దివ్య ఫార్మసీకి ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ నియంత్రణ మండలి షాక్ ఇచ్చింది. అయిదు ఔషధాల తయారీని నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. మధుగ్రిట్, ఐగ్రిట్, థైరోగ్రిట్, బిపి గ్రిట్, లిపిడామ్ వీటిల్లో ఉన్నాయి. తమ అనుమతులు పొందిన తర్వాతే వీటి తయారీని తిరిగి ప్రారంభించాలని ఆదేశించింది. మధుమేహం, గ్లకోమా, థైరాయిడ్, రక్తపోటు, కొలెస్ట్రాల్ అధిక రక్త పోటుకు ఈఔషధాలు ఫలితమిస్తాయంటూ పతంజలి దివ్య ఫార్మసీ ప్రచారం చేస్తున్నది.ఇటువంటి ప్రకటలను వెంటనే నిలిపివేయాలని ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ ఔషధ మండలి ఆదేశించింది.



# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు - ఐదుగురు మృతి

**చెన్నై, నవంబరు 10:** తమిళనాడులోని చెన్నైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మధురైలోని ఓ క్రాకర్స్ తయారీ కేంద్రంలో పేలుడు జరిగింది. ఈ ఘనటలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. మధురైలోని తిరుమంగళంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పారు. బాధితులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈగు జైలు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ బాణాసంచా తయారీ కర్మాగారంలో కార్మికులు రోజువారీగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 15 మందికిపైగా కార్మికులు పనిలో ఉన్నారు. అయితే ఒక్కసారిగి ఊహించిన ప్రమాదం జరిగింది. మంటలు చెలరేగి భవనం కుప్పకూలింది. 10 మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న తిరుమంగళరం ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలో భవనం నేలమట్టమైంది. కొన్ని మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# హిమాచల్‌లో ముగిసిన ప్రచారం
# ఓటుబ్యాంకు పటిష్టంపై అభ్యర్థుల కసరత్తులు



**సిమ్లా, నవంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రచారాలు ముగిసాయి ఇక అభ్యర్థులంతా తమ తమ పరిధిలో ఓటుబ్యాంకును పదిలం చేసుకునే కసరత్తులు ముమ్మరంచేసారు. ఉన్నతస్థాయిలో కీలక రాజకీయాలుచేసిన నాయకులు,చక్రం తిప్పిన నేతలు కూడా ఇపుడు ఓటరు బాబును చూసి జడుసుకుంటున్నారు. కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటి వాగ్దానాలతోపాటు డబుల్‌ఇంజన ప్రభుత్వాలనే ఎన్నుకోండి అంటూ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ రెండుసార్లు రాష్ట్రంలోపర్యటించి పలుచోట్ల ర్యాలీలునిర్వహించారు. ముందురోజే రెండు చోట్ల తన చివరి ఎన్నికల సభలను నిర్వహించారు. జైరామ్‌ఠాకూర్ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అనితరసాధ్యమైన ప్రణాళికలను ప్రజలకు వెల్లడించింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్రలో బిజీగా ఉండటంతో రాష్ట్రంలో పర్యటనకు ప్రచా రానికి రాలేదు. ప్రియాంక గాంధీ వాద్రా తనవంతుగా రాష్ట్రంలో ప్రచారం నిర్వ హిం చారు. గురు వారం సాయం త్రంతో ప్రచారం గడువు ముగియ డానికి కొద్దిసేపటి క్రితమే ఆమె సిరమౌర్‌లో తన ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్టీ దృక్షుడు జెపినడ్డాలు కూడా హిమాచల్‌లో చివరిరోజు ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రస్తుత అసెంబ్లీలో బిజెపికి 43 స్థానాలున్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపిలు ప్రత్యామ్నాయ తరహాలో ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తూ వచ్చాయి. 1982నుంచి ఇదే తీరు కొనసాగుతోంది. నిజం చెప్పాలంటే ఇపుడు విపక్షం వంతు వచ్చింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చినప్పటినుంచి హిమాచల్ ప్రదేశ్‌లో ప్రధాన ప్రతిపక్షానికి గడ్డురోజులే ఎదురయినట్లు చెప్పాలి. హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న ఒక్కొక్కరు ఒక్కోసారి రివాజును తిరగరాయాలని బిజెపి ఈసారి ధీమాగా ఉంది. వాస్తవానికి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే విపక్షానికి ఈరాష్ట్రంలో అధికారం అప్పగిస్తారు. బిజెపి ప్రభుత్వం కొత్త పెన్షన్‌స్కీం అమలునే వ్యతిరేకి స్తున్నారు. 52 పేజీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పాత పింఛన్‌విధానాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. ఆమ్ ఆద్మీపార్టీ పరంగాచూస్తే 300 యూనిట్లు విద్యుత్ ఉచితం అదే కాంగ్రెస్ పార్టీకూడా ఇచ్చింది. మహిళలకు 1500 నెలసరి పింఛన్ ఇస్తామని రెండుపార్టీలుకూడా ప్రకటించాయి. బిజెపి మేనిఫెస్టోను పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా విడుదలచేసిన సంగతి తెలిసిందే. ఉమ్మడి పౌరస్మృతితో పాటు మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో అమలుచేస్తామని ఎనిమిది లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని బాలికలకు సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు బహూకరించనున్నట్లు తెలిపారు. వీటన్నింటికంటే పార్టీ ఎక్కువగా ప్రధానిమోడీ ప్రచారంపైనే ఆధార పడింది. చివరిరోజు సోలన్‌లోజరిగిన ర్యాలీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లా డుతూ మోడీ నాయకత్వంలో భారత వ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. ఓటర్లు అభ్యర్థుల పేర్లను పట్టించుకోవాల్సిన పనిలేదని, కేవలం కమలం గుర్తును చూసి ఓట్లు వేయాలని ఆయన సూచించారు. కమలం గుర్తు ఉంటే అది బిజెపి పార్టీయేనని అంటే ప్రధాని మోడీ మీవద్దకు వచ్చినట్లే భావించాలని ఆయన ప్రచారంలో హైలైట్‌చేసారు.

## పూరీ జగన్నాథ దర్శనానికి రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ



**భువనేశ్వర్, నవంబరు 10:** రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గురువారం భువనేశ్వర్ చేరుకున్నారు. ఈ ఉదయం వాయుసేన ప్రత్యేక విమానంలో బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రథమ పౌరురాలికి రాష్ట్ర గవర్నర్ గణేశీ లాల్, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సాదర స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళాల నుంచి ఆమె గౌరవవందనం స్వీకరించారు. అక్కడి నుంచి రాష్ట్రపతి ముర్మ హెలికాప్టర్‌లో నేరుగా పూరీ క్షేత్రానికి చేరుకున్నారు. ఆలయానికి కాన్వాయ్‌లో బయల్దేరారు. అయితే కొంత దూరం వెళ్లాక బొడో దండో ప్రాంతంలో కాన్వాయ్‌ని ఆపని రాష్ట్రపతి అక్కడి నుండి కాలినడక ఆలయానికి వెళ్లారు. దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి జగన్నాథుడిని దర్శించుకున్నారు. మార్గ మధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె ముందుకు సాగారు. ఆమెకు స్వాగతం పలికిన చిన్నారులను పలకరించారు. ఆమె వెంట కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఉన్నారు. దాదాపు గంట పాటు ఆమె ఆలయ సన్నిధిలో గడిపి ప్రత్యేక పూజలు చేశారు. దేశ ప్రథమ మహిళగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముర్మ తన సొంత రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి రాక సందర్భంగా నేడు భువనేశ్వర్‌లో స్కూళ్లు, ఆఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

రాష్ట్రపతి రెండు రోజుల పాటు ఒడిశాలో పర్యటించనున్నారు. పర్య టనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని మూడు స్కూళ్లు, ఆదివాసీ బాలల ఆశ్రమాన్ని సందర్శి స్తారు. ఆ తర్వాత జయదేవ్ భవన్ వెళ్లి అక్కడ ఓ సాఫ్ట్‌వేర్‌ని ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ తిరుగుపయనమవుతారని అధికారులు తెలిపారు.

## గౌతమ్ నవలఖకు సుప్రీంకోర్టులో ఊరట
### గృహ నిర్బంధానికి అనుమతి



**న్యూఢిల్లీ, నవంబరు10:** మానవ హక్కుల కార్యకర్త గౌతమ్‌నవలఖకు సుప్రీంకోర్టులో ఉపశమనం లభించింది. నవలఖకు నెల రోజులపాటు గృహనిర్బంధంలో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. తమ ఆదేశాలను 48 గంటల్లోగా అమలు చేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యంపై ఇచ్చిన వైద్య నివేదికను తిరస్కరించడానికి ఎలాంటి కారణం కనిపించలేదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. నవలఖ పిటి షన్‌పై గురువారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. గౌతమ్‌నవలఖ నెల రోజులపాటు గృహ నిర్బంధంలో ఉండే సమయంలో ఆయనకు పోలీస్ సిబ్బందిని రక్షణగా ఉంచేందుకు దాదాపు రూ.2 లక్షల 40 వేలు ఖర్చవుతుందని జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) అంచనా వేసింది. ఆ మొత్తాన్ని చెల్లించాలని నవలఖను సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేగాక పలు షరతులు విధించింది. మొబైల్‌ఫోన్, కంప్యూటర్, ఇంటర్‌నెట్ వినియోగించొద్దని ఆదేశించింది. రోజుకు ఒకసారి ఫోన్‌లో మాట్లాడే అవకాశం పోలీసులు ఇవ్వవచ్చునని, అది కేవలం 10 నిమిషాలకే పరిమితం చేయాలని ఆదేశించింది. నవీ ముంబయిని విడిచి వెళ్లరాదని ఆదేశించింది. ఇద్దరు కుటుంబసభ్యులు వారానికోసారి మూడు గంటలపాటు మాత్రమే ఆయనతో మాట్లాడవచ్చునని తెలిపింది.

# 63.90 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
# ప్రపంచదేశాల్లో 66.10 లక్షల కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ కేసుల పెరుగుదల ఆందోళన కలిగి స్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి మొత్తం 63.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.10 లక్షలమంది చనిపోయారు. మరో 35,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.87 వరకూ నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.48 లక్షల మంది చనిపోయారు. మరో 7688మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లమందికికరోనాసోకి 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7901 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదు కాగా మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.53 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9157 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.81 కోట్లకుపైగా నమోదు కాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు.

మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.70 లక్షలమందికి ఇప్పటికీ మృత్యువుతోపోరాటం తప్పడంలేదు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 2,57,953 మరణాలునమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,17,164 మందిపరిస్థితి ఆందోళనగా మారింది. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 21,779 మంది చనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా 1,57,615 మంది ఆసుపత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# ఆస్ట్రేలియా బీమా కంపెనీపై హ్యాకర్ల దాడి!
## కోటిమంది సమాచారం బహిర్గతం

**కాన్‌బెర్రా, నవంబర్ 10:** ఆస్ట్రేలియాలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై హ్యాకర్లు దాడిచేసి వినియోగదారుల సమాచారాన్ని తస్కరించారు. ఆ వివరాలను బహిర్గతం చేయకుండా ఉండాలంటే తాము అడిగినంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సదరు కంపెనీ నిరాకరించడంతో వాటిలోని కొంత సమాచారాన్ని డార్క్‌వెబ్‌లో బహిర్గతం చేశారు. వీటిని బీమా సంస్థ ధృవీకరించింది. ఆ కంపెనీకి చెందిన కోటి మంది ప్రస్తుత, పూర్వ వినియోగదారుల వ్యక్తిగత సమాచారం హ్యాకర్ల చేతుల్లో చిక్కుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన మెడిబ్యాంక్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై గత నెల హ్యాకర్ల దాడి జరిగింది. ఆ సమయంలోనే పూర్తి సమాచారాన్ని హ్యాకర్లు తస్కరించినట్లు సంస్థ భావిస్తోంది. అయితే ఆ వివరాలు బహిర్గతం కాకుండా ఉండేందుకు భారీ స్థాయిలో నగదు డిమాండ్ చేశారు. వాటిని ఇన్సూరెన్స్ సంస్థ చెల్లించలేదు. దీంతో వందమందికిపైగా సమాచారాన్ని నాటీ లిస్ట్ పేరుతో డార్క్‌నెట్‌లో విడుదల చేసిన ఓ హ్యాకర్ ఇది శాంపిల్ మాత్రమేనని పేర్కొన్నాడు. అందులో హెచ్‌ఐవి నిర్ధారణ అయినవారితో పాటు మద్యం, డ్రగ్స్‌కు బానిసలైన వారు, మానసిక ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతోన్న వారి వివరాలు ఉన్నాయి. దీంతో మరింత మంది వినియోగదారుల సమాచారాన్ని బహిర్గతం చేసే ప్రమాదం ఉందని ఆ సంస్థ అనుమానిస్తోంది. తమ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన సున్నితమైన వివరాలు బహిర్గతం కావడంపై మెడిబ్యాంక్ సిఇఒ డేవిడ్ కాక్జ్‌కర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యతగా కస్టమర్లకు క్షమాపణలు చెప్పిన ఆయన మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మరోవైపు ఈ వివరాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి కాకుండా సదరు సంస్థలు చర్యలు చేపట్టాలని ఆస్ట్రేలియా సైబర్ సెక్యూరిటీ మంత్రి క్లేర్ ఓ నీల్ స్పష్టం చేశారు. ఈయన కూడా మెడిబ్యాంక్ కస్టమర్ కావడం, హ్యాకింగ్‌కు గురైన జాబితాలో ఆయన ఆరోగ్య సమాచారం కూడా ఉంది.




## మస్క్ విదేశీ సంబంధాలపై అమెరికా డేగ కన్ను!

**న్యూఢిల్లీ, నవంబరు10:** టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్‌కు ఇతర దేశాలతో ఉన్న వ్యాపార సంబంధాలపై డేగ కన్ను వేయాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ఇతర దేశాలతో మస్క్ సంబంధాలు అమెరికా జాతీయ భద్రతా సమస్యలు తెచ్చిపెడతాయా? అనే కోణంలో పరిశీలించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సౌదీ అరేబియాకు చెందిన వ్యక్తులతో కలిసి మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అమెరికా ప్రభుత్వం దర్యాప్తు చేయవలసి ఉందా? అని మీడియా ప్రశ్నకు బైడెన్ స్పందించారు. ఎలాన్ మస్క్ సహకారం, ఇతర దేశాలతో సాంకేతిక సంబంధాల విషయంలో ఆయన ఏవైనా అనుచిత పనులు చేస్తున్నారా? లేదా? దానిని పరిశీలించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను అని అన్నారు. మస్క్ గత నెలలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు.

# జాన్ అబ్రహం మాత్రమే మా ఛాయిస్



షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలోనటిస్తున్న భారీయాక్షన్ థ్రిల్లర్ పఠాన్.. రీసెంట్‌గా ఈ సినిమా టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. టీజర్‌లో గమనిస్తే పఠాన్‌చిత్రంలో జాన అబ్రహం షారూక్‌ఖాన్ బద్ధ శత్రువు పాత్రలో నటించారు.. తన లుక్ కూడ కూల్‌గా కన్పిస్తుంది.. అయితే అతను తన శత్రువు పూర్తి నాశనం చేయాలనుకునే సైనికుడు.. ఎలాన్‌తో కలిసి జాన్ మాత్రమే అలాంటి పాత్రలో నటించగలని భావించారు. నిజంగానే ఆయనతన నటనతో మమ్మల్ని థ్రిల్ చేశారని డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ అన్నారు. పఠాన్ చిత్రం లార్జర్ దేన్ లైఫ్ మూవీ అన్నారు. అలాంటి సినిమాలో ధీటైన విలన్ ఉండాలని మేం భావించామని, స్క్రీన్‌పై అతని ప్రజెన్స్ ఓ కరెంట్ లాగా ఉండాలని , క్రూరత్వంతో కూడినట్టు ఉండాలని మేం ఆశించా మన్నారు. అందుకనే జాన్ అబ్రా హంను దృష్టిలో

## సిద్ధార్థ్ ఆనంద్

పెట్టుకునే ఆ పాత్రను రాసుకున్నాను అని అన్నారు.. తను ఇంకా మాట్లాడు తూ, జాన్ ఈసినిమాకు మా మొదటి ప్రాధాన్యతే కాదు. అతను మాత్రమే ఆ పాత్రకు న్యాయం చేస్తాడని, అతన్నే తీసుకోవాల నుకున్నానని అన్నారు. ఎందుకంటే సినిమాలో ఓ పవర్‌ఫుల్ ప్రతినా యకుడు ఉన్నపుడు ప్రేక్షకులు దాన్ని ఎంజాయ్ చేస్తారని, అందుకు తగ్గట్టే టీజర్‌లో ప్రతి సన్నివేశానికి ప్రేక్షకుల నుంచిఅమేజింగ్‌స్పందన వచ్చింద న్నారు.. షారూక్‌ఖాన్ కు పాత్ర ఢీకొట్టే నరరూప రాక్షసుడి లాంటి జాన్‌తనదైన నటనతో ప్రాణం పోశాడని అన్నారు. షారూక్,జాన్ అబ్రహం మధ్య సన్నివేశాలు సీట్ ఎడ్జ్‌గా ఉంటూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయన్నారు. కాగా ఈచిత్రం జనవరి 25, 2023 న హిందీ, తెలుగు,తమిళ భాషల్లో విడుదల కానుంది.

## ఇంటివాడు కాబోతున్న యంగ్ హీరో నాగశౌర్య

## 20న అనూషతో బెంగళూరులో వివాహం

యంగ్ హీరో నాగశౌర్య ఓఇంటి వాడు కాబో తున్నారు.. ఈనెల 20న అనూషతో ఆయన వివాహం జరగనుంది.



బెంగళూరు జెవివి మారియట్ వివాహ వేడుకకు వేదిక కానుంది.. ఆరోజు ఉదయం 11.25 గంటలకు పెళ్లి ముహూర్తం ఖరారుచేశారు. కాగా నవంబర్ 19న మెహందీ వేడుకతో ప్రీ వెడ్డింగ్ వేడుకలు ప్రారంభంకానున్నాయి.. బెంగళూరులో రెండు రోజులపాటు ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.

# 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ నటించిన తాజా చిత్రం ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం ఈనెల 25న థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ట్రైలర్‌తో టీమ్ ప్రమోషన్ వర్క్‌ను స్టార్ట్ చేయబోతోంది.. ట్రైలర్‌కు సంబంధించి థియేట్రికల్ , డిజిటల్ రిలీజ్ కోసం మేకర్స్ వేర్వేరు తేదీలను లాక్ చేశారు.. నవంబర్ 11న థియేట్రికల్ ట్రైలర్‌విడుదల కానుండగా, డిజిటల్ వెర్షన్ నవంబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను సమంత నటించిన యశోద,



హాలీవుడ్ యాక్షన్ అడ్వెంచర్ బ్లాక్ పాంథర్, వాకండ ఫరెవర్ చిత్రాలను ప్రదర్శించే అన్ని థియేటర్లలో విడుదల చేయ నున్నారు. ట్రైలర్ రిలీజ్ పోస్టర్‌లో అల్లరి నరేష్ అడవిలో గిరిజనులతో కలిసి నడుస్తూ సీరియస్‌గా కన్పిస్తున్నారు.. అతని పక్కనే ఒక వ్యక్తి నరేష్ చేయిపట్టుకుని రావటం కన్పిస్తోంది.. పోస్టర్ విడుదల తేదీని చూపిస్తోంది.. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో కన్పించనున్నారు.. ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రంలో వెన్నెల కిశోర్, ప్రవీణ్, సంతప్ రాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు..

# 'నేను స్టూడెంట్ సార్'..



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సార్. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్నఈచిత్రాన్ని 'నాంది' సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు.ఫస్ట్ లుక్ పోస్టర్ల ద్వారా ప్రధాన పాత్రలం దరినీ పరిచయంచేసిన మేకర్స్ తాజాగా ఓ ఫన్నీ వీడి యో ద్వారా సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈవీడియోలో గణేష్‌ను నేను స్టూడెంట్ సార్ టీజర్ గురించి వేర్వేరువ్యక్తులు అడగటం, ఫైనల్‌గా అతను తేదీని రివీల్ చేయటం ఆసక్తిగా ఉంది.. నేను స్టూడెంట్ సార్ టీజర్ నవంబర్ 12న విడుదలకానుంది.. పోస్టర్‌లో గణేష్ సీరియస్ లుక్‌లోకన్పిస్తున్నారు.అలాగే గణేష్ పై ఎటాక్ చేసేందుకు బస్‌లు చుట్టుముట్టటం గమనించ వచ్చు.. ఈచిత్రంతో అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సాని హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# ధనుష్ 'సార్' మాస్టారు ..మాస్టారు

ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న ప్రసిద్ధ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్. చిత్రాన్ని శ్రీమతి సౌజన్య '(ఫార్చ్యూన్ ఫోన్ సినిమాస్ సంస్థ)తో కలిసి



నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్ కు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సార్ ధనుష్‌తో సంయుక్తమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో నిర్మిస్తున్న ఈ ద్విభాషాచిత్రం సార్ (తెలుగు),వాతి(తమిళం) నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి. మరోవైపు చిత్రం పాటల ప్రచార పర్వం వైపు మేకర్స్ అడుగులువేశారు. ఇందులో భాగంగా చిత్రానికి సంబంధించిన తొలి గీతాన్ని గురువారం విడుదలచేశారు.. మాస్టారు.మాస్టారు. నా మనసును గెలిచారు.. అంటూ సాగే ఈ గీతానికి తమిళంలో ధనుష్, తెలుగులో రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించటం విశేషం.. జివి ప్రకాష్ స్వరాలు , శ్వేతా మోహన్ గళం పోటీపడ్డాయని అన్పిస్తోంది. పాట చిత్రీకరణ కూడ అంతే నాయక, నాయికల భావోద్వేగాలు, కన్పించే దృశ్యాలు, వారి అభినయం ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా ఉన్నాయి.. కళాశాల నేపథ్యలో శేఖర్ మాస్టర్ నేతృత్వంలో చిత్రీకరించనున్న ఈ గీతం చిత్ర కథానుసారం హీరో ప్రవర్త, అతని మంచి మనస్తత్వం, గొప్పతనం గుర్తెరిగిన హీరోయిన్ సంయుక్త మీనన్ మనసు ప్రేమైక భావనకు గురైన సందర్భం.. ఆ ఊహల్లో. అలాంటి నేపథ్ యంలో వచ్చే గీతమిది.. కాగా ఇటీవలవిడుదలైన ప్రచార చిత్రాలు సార్ చిత్రంపైమంచి అంచనాలు పెంచేశాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీదుగాహీరో సాగించే ప్రయాణం అందులోని సమస్యలు,సంఘటనలు సార్ జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది ఆసక్తి కల్గిస్తుందని నిర్మాతలు తెలిపారు.

# సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం





సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజాకార్యక్రమాలు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. విశ్వంత్ హీరోగా, శిల్పా మంజునాథ్ , రియా సచ్‌దేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న ఈచిత్రం ద్వారా బసిరెడ్డి రానా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్, సుద్దాల అశోక్ తేజ ఈచిత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈసినిమాకు రామ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. హైదరాబాద్, కర్నూలు పరిసర ప్రాంతాల్లో ఈసినిమా షూటింగ్ జరుపుకోనుది.. నాగేంద్ర బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈనెల14 నుంచి ప్రారంభం కానుంది.. సీనియర్ నటుడు సాక్షి రంగారావు తనయుడు సాక్షి శివ, శ్రీధర్‌రెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం టైటిల్‌ఫస్ట్‌లుక్‌ను త్వరలో విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. సీట్‌ఎడ్జ్ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందనుంది.

# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ'.. ఆకట్టుకుంటుంది..



ఉదయ్ శంకర్ హీరోగా నటించిన రొమాంటిక్ థ్రిల్లర్ మూవీ నచ్చింది గాళ్ ఫ్రెండూ.. జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ నాయిక గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. గురుపవన్ దర్శకత్వం వహించారు. ఈనెల 11న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను నిర్మాత అట్లూరి నారాయణరావు తెలిపారు.. ఆయన మాటల్లోనే.. హీరో నారా రోహిత్ నాకు మంచి మిత్రుడు. నిర్మాతగా ఫిల్మ్ ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న పుడు ఆయనకు చెబితే ముందు డిస్ట్రిబ్యూషన్ సైడ్ ఇన్వాల్వ్ అవటం, బిజినెస్ తెలుసుకున్నాక ప్రొడ్యూసింగ్ చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.. అలా నారా రోహిత్ నటించిన సావిత్రి సినిమాను కొన్ని ఏరియాలు పంపిణీ చేశాం.. తర్వాత శ్రీవిష్ణు హీరోగా నీదీ నాదీ ఒకే కథ చిత్రాన్ని నిర్మించాం.. ఈసినిమా మంచి విజయాన్ని అందుకుంది.. మా సంస్థకు కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలుకూడ దక్కాయి.. ఉదయ్ శంకర్‌నాన్న శ్రీరామ్ గారు మా గురువుగారు. ఉదయ్ నటించిన ఆటగదరా శివా... మిస్ మ్యాచ్ , క్షణ క్షణం వంటిచిత్రాలు చూశాక..ఆయన హీరోగా మంచిథ్రిల్లర్ హ్యూమర్ సినిమాలు చేయొచ్చు అన్పించింది.. చెన్నైలో కొందరు దర్శకులు, రచయితలు చెప్పిన కథలు విన్నా అవి ఆకట్టుకోలేదు.. గురుపవన్ తనకుచెప్పిన కథ గురించి ఉదయ్ మాతో డిస్కస్ చేశారు.. ఆ కథను మేమూ విన్నాం. బాగా నచ్చటం తో ఈసినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లాం.. ఉదయ్ కామెడీబాగా డీల్ చేయగలడు.. అందుకే ఈచిత్రాన్ని కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో కాకుండా కామెడీ, రొమాన్స్ చేర్చాం. .లవ్‌స్టోరీ అంటేకేవలం ఒకఅబ్బాయి అమ్మాయి వెంట పడటం , బాధ్యత లేకుండా తిరగటం చూపిస్తుంటారు. ఈసినిమా అలా ఉండదు.. మన యువతకూ కొన్ని లక్ష్యాలు, బాధ్యతలు, దేశంపట్ల ప్రేమ ఉన్నాయని చెబుతున్నాం..అదే ఈ మూవీలో ప్రత్యేకత.. ఉదయ్ రాజారాం పాత్రలో ఆకట్టుకునేలా నటించాడు.. హీరో యిన్‌క్యారెక్టర్ కూడ బాగుంటుంది.. మధునందన్ ఫ్రెండ్ రోల్ చేశాడు.. ఈ మూడు పాత్రల మధ్యే మేజర్ సినిమా సాగుతుంది.. ఇది రోడ్ జర్నీ మూవీ కాదు. కొన్ని సీన్స్ ఉంటాయి. సినిమాషూటింగ్‌లోమేం ఎక్కడా ఇబ్బంది పడలేదు. సొంతంగా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం.. దర్శకుడు గురుపవన్ కత ఎలా చెప్పాడో అలాగే బాగా తెరకెక్కించాడు..చెప్పిన షెడ్యూల్స్ చెప్పినట్టు కంప్లీట్ చేశాడు..ఒక టీంలా కష్టపడ్డాం..సినిమా బాగా వచ్చింది. మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం..త్వరలో ఉదయ్‌తో మరోసినిమా చేస్తున్నాం..అలాగే నారా రోహిత్ హీరోగా ఓచిత్రాన్ని, ఓ పెద్ద హీరోతో ఇంకో సినిమా ప్లాన్ చేస్తున్నాం.. ఇవన్నీ నెక్ట్స్ ఇయర్ సెట్స్ మీదకు వస్తాయి.

# లవ్,సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'



కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమినేని శివప్రసాద్-తన్నీరు రాంబాబు నిర్మాతలుగా, నిర్ణయ్ పల్నాటి దర్శకత్వం వహించిన చిత్రం 'నేనెవరు'.. పూనమ్ చంద్-కుమావత్ కిరణ్‌కుమార్ మోటూరి సహ నిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో సాక్షిచౌదరి హీరో యిన్. తనిష్క రాజన్, గీత్‌షా సహాయపాత్రల్లో నటిస్తున్నారు. బాహుబలి ప్రభాకర్ విలన్‌గా నటిస్తున్నారు. రాధ గోపి తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవు తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని ఈనెల 25నప్రేక్షకులముందుకు తీసుకొస్తు న్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని, లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లరగా రూపందిన ఈచిత్రం కచ్చితగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచు తుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు. హీరో కోలా బాలకృష్ణ , దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు అర్‌జి సారధిలకు చాలామంచి పేరు తెస్తుందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలో రాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎల్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి,నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.



# రోజంతా పరిమళభరితంగా..

చక్కని స్ప్రే లేదా పెర్ఫ్యూమ్ ఉపయోగిస్తే దాని ప్రభావంతో పరిమళాలు వెదజల్లడమే కాదు.. మనసు కూడా కాస్త ఉత్సాహంగా మారుతుంది. అయితే ఇలా చేయడం వల్ల వచ్చే పరిమళం కొద్ది



సమయం మాత్రమే ఉంటుంది. మరి, రోజంతా పరిమళభరి తంగా ఉండాలంటే మనం ఉపయోగించే బ్యూటీ ఉత్ప త్తులు, వేసుకునే దుస్తులు. తదితర విషయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం రండి.

- ఉదయం స్నానం చేసిన తర్వాత సాయంత్రం వరకు రకరకాల పనుల మీద బయటకి వెళ్లి వస్తుంటాం. అటువంటప్పుడు ముఖం జిడ్డుగా అనిపిస్తే సబ్బుతో ఫేస్‌వాష్ చేసుకోవడం కంటే బేబీ వైప్స్‌తో తుడుచుకోవడం మేలు. ఫలితంగా మురికి తొలగిపోయి ముఖం తాజాగా కనిపించడమే కాదు. పరిమళభరితంగా కూడా ఉంటుంది.
- రోజంతా పరిమళభరితంగా ఉండాలనుకున్నప్పుడు అలంకరణలో భాగంగా ఉపయోగించే నెయిల్ పాలిష్ వంటివి కూడా సెంటెడ్ ఉత్పత్తులని ఎంపిక చేసుకోవడం మంచిది. అలాగే హెయిర్ స్ప్రే, బాడీ స్ప్రే.. వంటి వన్నీ ఉపయోగించి చెమట వాసన రాకుండా జాగ్రత్తపడాలి.
- చాలామందిలో పాదాకలు చెమట పట్టి వాసన వస్తుంటుంది. మీరూ ఇదే సమస్యతో సతమతమవు తున్నారా? అయితే స్నానం చేసిన తర్వాత కాళ్లను బాగా ఆరనిచ్చి



సెంటెడ్ మాయిశ్చరైజర్ అప్లై చేయండి. అలాగే సాక్సులు ధరించేవారు వాటిలో పరిమళాలు వెదజల్లే పౌడర్ వేసినట్లయితే పాదాల నుంచి చెమట వాసన రాకుండా చెక్ పెట్టవచ్చు.

- శరీరం పరిమళభరితంగా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా సుమాసనలు వెదజల్లడం చాలా ముఖ్యం. అందుకే దుస్తులు ఉతికేటప్పుడు ఫ్యాబ్రిక్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల్ని వాడుతూనే, వార్డ్‌రోబ్‌లో భద్రపరిచేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- చేతులు, మణికట్టు, మెడ భాగాల్లో తప్పకుండా పెర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి. అలాగే స్ప్రే చేసుకున్న వెంటనే దాన్ని చేత్తో తాకకూడదు. అప్పుడే ఆ పరిమళం ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది.

# గ్రామీణ మహిళల జీవితాల్లో వెలుగులు



**బాగా చదివి.. అయిదంకెల జీతమిచ్చే కొలువును సాధించింది. కానీ నైపుణ్యాలెన్ని ఉన్నా.. ఆర్థిక చేయూత లేక వెనుకబాటులోనే మగ్గిపోతున్న గ్రామీణ మహిళలను చూసిన ఆమె. వారి జీవితాల్లో వెలుగులు నింపాలనుకుంది. తన పథాన్ని మార్చుకుంది. ఆవిడ చేయూతతో ఇప్పుడు వెయ్యిమందికిపైగా మహిళలు వ్యాపార మార్గంలో రాణిస్తున్నారు. మంజరి శర్మ స్ఫూర్తి కథనమిది.**

ఐఐఎంలో చదివేటప్పుడు ప్రాజెక్టులో భాగంగా 2016లో బిహార్ ప్రభుత్వంతో కలిసి మంజరి మహిళా సాధికారతకు సంబంధించి పని చేసింది. ఇందు కోసం బెగుసారై, ఖగారియా, పాట్నా జిల్లాల్లోని మారుమూల గ్రామాలకు వెళ్లేది. అక్కడి మహిళలను కలుసుకునేది. వారి సాధికారతపై చర్చలు, అధ్యయనాలు జరిపేది. అప్పుడే స్థానిక మహిళల్లో చాలా నైపుణ్యాలున్నట్లు గుర్తించింది. ఇంటి పనులు, వ్యవసాయంతోపాటు పచ్చళ్లు, అప్పడాలు వంటివెన్నో చాలా రుచిగా తయారు చేసే వారిని చూసి ఆశ్చర్యపోయేది. స్వయం సహాయక బృందాలుగా ఉన్నా వారికి సరైన ఆర్థిక చేయూత లేదు. అదే వారు అభివృద్ధి సాధించలేకపోవడానికి కారణమని అర్థమైంది. ప్రాజెక్టు పూర్తయ్యాక ఓ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగిగా చేరింది మంజరి.

**ఆలోచనతో..** ఉద్యోగంలో భాగంగా దేశమంతా పర్యటించేది మంజరి. ఎక్కడకు వెళ్లినా స్వయం సహాయక బృందాల కార్యకలాపాలను పరిశీలించేది. అన్ని చోట్లా అదే సమస్య. అందుకే గ్రామీణ మహిళలకు తనే సాధికారత కల్పించాలనుకున్నా అంటుంది మంజరి. 'ఆ ఆలోచన వచ్చాక ఉద్యోగానికి రాజీనామా చేశా. కొల్హాపూర్, సతారా, ఔరంగాబాద్, పుణె, అమరావతిలోని స్వయం సహాయక బృందాలను కలిశా. వారికి ఆహార భద్రత, రసాయనాల రహిత, పోషక విలువలున్న ఆహార పదార్థాల తయారీ గురించి వివరించా. ఆ ఉత్పత్తుల విక్రయ విధానాలనూ నేర్పించా. మార్కెటింగ్ మెలకువలపై శిక్షణ ఇచ్చా. వారందరికీ ఆర్థిక చేయూత కోసం 'ఫార్మ్ దీదీ' పేరుతో 2019లో ఫుడ్‌టెక్ స్టార్టప్ ప్రారంభించా. దీదీ బిజినెస్ యాప్‌లో వారి ఉత్పత్తులను పొందుపరిచి, వినియోగదారులకు నేరుగా విక్రయించుకునేలా చేశా. మహిళలందరూ వారికి తెలిసిన పచ్చళ్లు. చట్నీలు, చిరుధాన్యాలతో అప్పడాల వంటి ఉత్పత్తులను చేసి అమ్ము కోగలుగుతున్నారు. వీరికి సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులనూ అనుసంధానం చేశాను. 'ఫార్మ్ దీదీ' ద్వారా స్థానిక ఎన్జీవోలతో స్వయం సహాయక బృందాలను అనుసంధానం చేసి, అవసరమైన



ఆలోచనలు అందించేలా ఏర్పాటు చేశాం. దీంతో నా పరిధి 80 గ్రామాలకు విస్తరించింది. ఇప్పుడు వీళ్ల ఆహార ఉత్పత్తులు సహా ప్రమిదలు, రాఖీలు, పండుగ గిఫ్ట్‌బాక్సులు వంటి 20 రకాలకుపైగా ఉత్పత్తులను చేస్తున్నారు. ప్రస్తుతం 40 గ్రామాలకు చెందిన 108 స్వయం సహాయక బృందాల్లో సభ్యులుగా ఉన్న వేల మంది మహిళలు ఈ సంస్థ ద్వారా ఆర్థిక స్వాలంబన పొందారు. లక్షమందిని గ్రామీణులను వ్యాపార మార్గాన నడింపిచాలనేదే లక్ష్యం' అంటోంది మంజరి. ❑

# గుడ్డు పెంకుతోనూ ఆరోగ్యం

**కోడిగుడ్డు ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలుసు. దాని పెంకుతోనూ బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా!**

- గుడ్డు సొనను ముఖానికి మాస్క్‌లా వేస్తుంటాం కదా! ఇకనుంచి గుడ్డు పెంకుల్ని పొడిచేసి రోజూ కొద్దిగా తీసుకోండి. దీనిలోని హ్యాలురోనిక్ ఆసిడ్ ముఖాన్ని మెరిసేలా చేస్తుంది. ఇతర పోషకాలు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి.
- అప్పుడప్పుడూ శరీరాన్ని డిటాక్స్ చేస్తుంటాం. ఆ పని గుడ్డు పెంకులూ చేస్తాయట. వీటి పొడిని రోజూ గ్లాసునీటిలో చిటికెడు కలుపుకొని తాగితే మలినాలు తొలగుతాయట.
- ముప్పయ్‌లోకి వచ్చినప్పటి నుంచే మనకు క్యాల్షియం తగ్గుతుంది. పిల్లలు పుట్టాక ఈ సమస్య మరీ బాధిస్తుంది. అందుకే క్యాల్షియం సప్లిమెంట్లు సూచిస్తుం టారు. బదులుగా ఈ పెంకుల పొడిని తీసుకుంటే క్యాల్షియం అందడమే కాదు రక్తంలోని మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం స్థాయుల్నీ క్రమబద్ధం చేస్తుంది. మెటబాలిజాన్ని మెరుగుపరచి ఆస్టియోపోరోసిస్‌నూ దూరం చేస్తుంది.



- థైరాయిడ్ సమస్యలకూ చక్కని మందు,ర గుడ్డు పెంకుల పొడికి నిమ్మరసం కలిపి ఓ వారం ఫ్రిజ్‌లో ఉంచాలి. దీన్ని స్పూను చొప్పున తీసుకొని నీరు లేదా ఏదైనా జ్యూస్‌కు కలుపుకొని తాగాలి. కావాలంటే తేనెనీ జోడించుకోవచ్చు. పాలల్లో చిటికెడు పొడిని కలిపి తాగుతుంటే గ్యాస్ట్రిక్, అల్సర్ సమస్యలూ దూరమవుతాయి. కాబట్టి, ఇకనుంచి కూర, ఆమ్లెట్‌లో పొరపాటున చిన్న పెంకు పడినా ఇంట్లో వాళ్ల ఆరోగ్యం కోసమేనని చెప్పేయొచ్చన్న మాట. ❑

## చెలి చిట్కా

చెవుల్లోకి నీరు పోయి మూసుకుపోయాయా? డ్రైయ్యర్‌తో చెవుల్లోకి గాలి వెళ్లేలా చూసుకోండి. నిమిషంలో సమస్య దూరం. ❑



# చలిలో జొన్న పొత్తుల రుచులు



కణకణలాడే బొగ్గులపై.. మొక్కజొన్న కంకులని ఎర్రగా కాల్చి, వేడివేడిగా తింటూ ఉంటే వచ్చే ఆనందంకోట్లతో కొలవలేదనిది. మాటల్లో చెప్పలేనిది. దాంతో మాత్రమే సరిపెట్టుకోవడం ఎందుకు?

### మసాలా గింజలు..



**కావాల్సినవి:** మొక్కజొన్న గింజలు-కప్పు, బటర్-రెండు చెంచాలు, కారం-అరచెంచా, చాట్‌మసాలా- పావుచెంచా, నిమ్మరసం-చెంచా, సన్నగా తరిగిన కొత్తిమీర-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

**తయారీ:** ముందుగా మొక్కజొన్న గింజలని ఉడికించుకుని ఈ నీళ్లని వార్చుకోవాలి. గింజలు వేడి ఉండగానే అందులో బటన్, చాట్ మసాలా, ఉప్పు, కారం, కొత్తిమీర వేసుకుని బాగా కలుపుకోవాలి. ఒక వేళ చాట్ మసాలా అందుబాటులో లేకపోతే మిరియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా వంటివాటిని ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు.



### మొక్కజొన్న, టొమాటో పచ్చడి....

**కావాల్సినవి:** టొమాటోలు-రెండు, మొక్కజొన్న గింజలు-అరకప్పు, ఉల్లి పాయ-ఒకటి, పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-తగినంత, పసుపు, పావుచెంచా, ఆవాలు-అరచెంచా, ఇంగువ-చిటికెడు, చింతపండు పేస్ట్-పావుచెంచా, నూనె-చెంచా, నిమ్మరసం-చెంచా.

**తయారీ:** టొమాటోలని ఉడికించకుని పైనున్న తొక్కలని ఒలిచి పక్కన పెట్టుకోవాలి. ఆ నీళ్ల వంపకుండా అందులోనే ఉల్లిపాయ ముక్కలు, మొక్కజొన్న గింజలు వేసి ఐదునిమిషాలపాటు ఉడికిచంఉకోవాలి. చల్లారాక టొమాటోలు, ఉల్లిపాయ, మొక్కజొన్న గింజలు, చింతపండు, ఉప్పు వేసి అన్నింటినీ కలిపి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఒక కడాయిలో కొద్దిగా నూనె వేసుకుని వేడెక్కాక అందులో ఆవాలు, ఇంగువ, పసుపు వేసుకోవాలి. అవి చిటపటలాడుతున్న ప్పుడు అందులో రుబ్బి పెట్టుకున్న పేస్ట్ వేసి ఐదునిమిషాలపాటు ఉడికించుకున్నాక దింపేసి చల్లా రాక అందులో నిమ్మరసం వేసుకోవాలి. ఇడ్లీల్లోకి బాగుంటుంది.

### పాయసం...



**కావాల్సినవి:** స్వీట్‌కార్న్ గింజలు-కప్పు, పాలు- అర లీటర్, తురుమిన బెల్లం- అరకప్పు, నెయ్యి-మూడు చెంచాలు, యాలకులు- రెండు

**తయారీ:** రెండు చెంచాల గింజలని పక్కన పెట్టుకుని, తక్కిన వాటిని మిక్సీలో వేసి మెత్తగా మరపట్టించుకోవాలి. ఒక పాన్‌లో పాటు పోసుకుని వాటిని బాగా మరిగించుకోవాలి. మరో పాన్‌లో నెయ్యివేసి మనం పక్కన పెట్టుకున్న మొక్కజొన్న గింజలని వేయించుకోవాలి. ఇష్టమైతే కాసిన ఎండుద్రాక్షలు, జీడిపప్పులు కూడా నెయ్యిలో వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇదే పాన్‌లో మరికొంత నెయ్యి వేసుకుని మిక్సీ పట్టి పెట్టుకున్న మొక్కజొన్న పిండిని వేసి తక్కువమట మీద పచ్చిపోయేంతవరకు వేయించుకోవాలి. బాగా వేగాక ఇందులో మరిగించుకున్న పాలను పోస్తూ ఉండలు లేకుండా కలుపుకోవాలి. ఆ తర్వాత బెల్లం తురుము వేసి అది కరిగేంతవరకూ గరిటెతో తిప్పుకోవాలి. ఆ తర్వాతే వేయించిన గింజలు, జీడిపప్పులు, యాలకులు వేసుకోవాలి. కావాల్సిన చిక్కదనం వచ్చాక పై నుంచి కాసింత నెయ్యి వేసి స్టా కట్టేయాఇ. రుచికరమైన కార్న్ పాయసం సిద్ధం.

### దోసెలు....



**కావాల్సినవి:** మొక్కజొన్న గింజలు - కప్పు, సెనగపిండి-ఐదు చెంచాలు, పచ్చి మిర్చి-రెండు, ఉప్పు-తీగినంత, సన్నగా తరిగిన కొత్తిమీర - రెండు చెంచాలు, నూనె-తగినంత.

**తయారీ:** మొక్కజొన్న గింజలు, పచ్చిమిరప కాయలని మెత్తగా మిక్సీ పట్టించుకోవాలి. అవసరమైతే కాసిని నీళ్లు కలుపుకోవచ్చు. ఒక పాత్రలో ఈ మిశ్రమం, సెనగపిండి, ఉప్పు కొత్తిమీర వేసి కలుపుకొంటే దోసెల పిండి సిద్ధం. ఇవి కొబ్బరి చట్నీతో రుచిగా ఉంటాయి.

### వడలు...

**కావాల్సినవి:** నానబెట్టిన సెనగపప్పు, అరప్పు, మొక్కజొన్న గింజలు-కప్పు, పచ్చిమిర్చి రెండు, అల్లం ముక్కలు - చెంచా, ఎండుమిర్చి-రెండు, ఉల్లిపాయముక్కలు-అరకప్పు, జీలకర్ర-అరచెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు, కొత్తిమీర తరుగు-నాలుగు చెంచాలు, సెనగపిండి-పావుకప్పు, ఉప్పు-తగినంత, నూనె-తగినంత

**తయారీ:** ఒక పాత్రలో సెనగపప్పు, మొక్కజొన్న గింజలు, అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు, ఎండుమిర్చి వేసి బరకగా రుబ్బుకోవాలి. ఒకపాత్రలోకి ఈ మిశ్రమాన్ని తీసుకుని సెనగపిండి, కొత్తిమీర , జీలకర్ర, కొన్ని మొక్కజొన్న గింజలు, ఉప్పువేసి కలుపుకోవాలి. ఒక కడాయిలో నూనెపోసుని అందులో వడలు ఒత్తుకుని డీప్ ఫ్రై చేసుకోవాలి.



గిన్నెలో అడుగున టిష్యూ పేపర్ వేసుకుంటే అధికంగా ఉన్న నూనె పీల్చు కుంటుంది. ❑

# వారెదుట వాదనలొద్దు..

**పిల్లలకు మార్కులు తక్కువ వచ్చినప్పుడు కారణం నువ్వే అంటూ తల్లి దండ్రులు ఒక్కరికి ఒకరు నిందించు కొంటారు. తండ్రి వారికి భయం చెప్పడంలేందంటే భార్య విరుచుపడుతారు. ఇలా అమ్మా నాన్నల మధ్య గొడవతో చిన్నారులు తీవ్రంగా ప్రభావింతులవుతారని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.**

ప్రతి చిన్న విషయానికి వాదించుకునే దంపతుల పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఉండలేరు. స్కూల్, చదువు వంటి విషయాలే ఆ చిన్నారుల మెదడుపై ఒత్తిడి కలిగిస్తుంటాయి. దానికితోడు తల్లిదండ్రులు నిత్యం అరుచుకుంటూ, తీవ్రంగా వాదించుకోవడం పిల్లల మనసు గాయపడుతుంది. వారి ఆలోచనలు, అనుభవానలు అమ్మానాన్నలతో పంచుకోవడానికి వెనుకడుగు వేస్తారు. ఇది పిల్లల్లో ఒంటరితనాన్ని నింపుతుంది. క్రామేపీ ఆత్మన్యూనతకు దారి తీసే ప్రమాదమూ లేకపోలేదు.

**తామే ఎక్కువంటూ...** తల్లిదండ్రుల్లో తామే ఎక్కువ, తమకే అన్నీ తెలుసని, ఒకరనుకుంటే, తాము చెప్పిందే సరైందంటూ మరొకరు భావించడం.. ఈ రెండు పద్ధతుల్లో ఏదీ సరి కాదంటున్నారు నిపుణులు. ఏ ఒక్కరూ సంపూర్ణ వ్యక్తులుగా ఉండటం కుదరదు. చిన్నారులను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత దంపతులిద్దరిదీ అనే విషయాన్ని మరవకుండా, ఒకరికొకరు గౌరవాన్ని ఇచ్చిపుచ్చుకోవడం నేర్చుకోవాలి. ఎదుటివారి లోపాలవల్ల సమస్యలెదురవుతుంటే దానికి చర్చావేదిక పిల్లఎదుట కాదు. వాళ్లు లేనప్పుడు మాట్లాడుకోవాలి. లేదంటే ఈ ప్రభావంతో చిన్నారుల మనసులో తల్లిదండ్రులపై గౌరవం తగ్గుతుంది. లేదా ఎవరో ఒకరికే తమ మద్దతు ఇవ్వడానికి పిల్లలు అలవడతారు. పెద్దవాళ్ల మాటకు మర్యాదనివ్వడం మానేస్తారు.



**అనుబంధ....** రోజూ తల్లిదండ్రులు ఏదో ఒక విషయంపై వాదించుకుంటూ, నిందలు వేసుకుంటుంటే ఈ ప్రభావం పెద్దవాళ్లు, పిల్లల అనుబంధంపైనా పడుతుంది. ఇరువురి నడుమ దూరం పెరుగుతుంది. తమ గురించి కన్నా, వారి భావోద్వేగాలకే విలువ నిస్తున్న అమ్మానాన్న అంటే చిన్నారుల హృదయాల్లో కోపం మొదలవుతుంది. ప్రేమరాహిత్యానికి గురై, బయటి వారి అభిమానం కోసం ఎదురుచూస్తారు. అది మరిన్ని సమస్యలకు దారితీస్తుంది. అలాగే పిల్లల విషయంలో తల్లి దండ్రుల భాగ స్వామ్యం ఉండాలి. చిన్నారులు ఏ విషయంలోనైనా వెనుక ఒడినప్పుడు పెద్ద వాళ్లు దాన్ని ఎదుటివారి తప్పుగా నిందించడం మానేయాలి. సమస్య గురించి పరిష్కరించడానికి కృషి చేయాలి. వీలైనంత ఎక్కువ సమయం వారితోగడపాలి. అప్పుడే వాళ్లకు పెద్దవాళ్లపై ప్రేమ, గౌరవం పెరుగుతుంది. ❑

# కపోతోపాఖ్యానం

ఆధ్యాత్మికం

సేవ, దానం, త్యాగం- ఇవన్నీ ఆత్మోన్నతికి దోహద పడేవే. శారీరకంగా, ధన రూపంగా, మంచి మాటల రూపంలో సేవలందించవచ్చంటారు. పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు. దానాన్ని ప్రశంసించిన శాస్త్రాలు పుచ్చుకోవడాన్ని తక్కువగా చేసి చూపించాయని అంటారు ఆయన. ఇవ్వడంలో గొప్పతనముందంటారు. ఆత్మోన్నతికై ఉపయోగించని, మనలోమార్పు తీసుకొని రాలేని సంఘసేవ వ్యర్థమంటారు. త్యాగాన్ని గూర్చి వివరిస్తూ భారతంలోని కపోతోపాధ్యానం కథను చెబుతారు ఇలా-

ఒకవేటగాడు అరణ్యంలో వలపన్నాడు. దానిలో ఆడపావురం చిక్కుకొంది. వర్షం బోరున పడుతోంది. ఇతడు మగ పావురమున్న చెట్టుక్రింద నిలబడ్డాడు. వర్షం వెలిసింది. చీకటి పడింది. అపైన చలిగా ఉంది. కదిలే అవకాశం లేదు. వణుకుతూ అక్కడే ఉండిపోయాడు ఇతడు తన పెంటిన బాధించాడని కనుక ఇతడు బాధపడాలని చెట్టుపై నున్న మగపావురం భావించ లేదు. ఇతడు తన ఇంటికి వచ్చిన అతిథియని భావించింది. ముందు అతనికి చలి బాధను పోగొట్టాలని తన గూటినే పడగొట్టి అతనికి ఎదురుగా చితుకులనుంచింది. చెకుముకి రాళ్ళను తెచ్చి అతని ముందుంచింది. రాళ్ళను రాపిడి చేశాడు వేటగాడు. మంటవచ్చింది. చితుకుల మంటతో చలికాగాడు. ఇట్లా తనకు ఉపకారం చేసిన పావురాన్ని చూసి క్రూర ప్రవృత్తిపోయి బుట్టలోనున్న పావురాన్ని విడిచాడు. వచ్చిన అతిధి ఆకలితో బాధపడటం వల్ల తనకు పాపం చుట్టుకొంటుందని ఆడపావురం భావించి ఆ అగ్నిలో పడి ఆహుతై పోయింది. మగపావురమూ ఆత్మార్పణ చేసుకొంది. ఇతర ప్రాణులకోసం తమ ప్రాణాలనైనా త్యాగం చేయాలని కురల్ వంటి గ్రంథాలున్నాయి. పరోపకారార్థమిదం శరీరం అని కొన్ని వేల ఏండ్ల క్రిందటే మన మహర్షులు చెప్పారు. సేవ, దానం చేసిన రోజు, సుదినమే అవిలేని రోజు దుర్దినమే. త్యాగ గుణంలేని మనిషి మనిషేకాదు, పవుకాదు పక్షి కూడాకాదు అతని బ్రతుకే వ్యర్థం.

- రాచమడుగు శ్రీనావాసులు

# సెమీస్‌లో బోల్తాపడిన భారత్

ఆట

## పది వికెట్ల తేడాతో ఇంగ్లండ్ అద్భుత విజయం

## బ్యాటింగ్, బౌలింగ్‌లో గతితప్పిన టీమిండియా



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సెమీస్‌పోరులో భారత జట్టు ఘోరంగా తడబడి ఓటమి పాలయింది. ఇంగ్లండ్‌చేతిలో చిత్తుగా ఓడి ఘోరపరాభవం ఎదుర్కొంది. భారత్ నిర్దేశించిన 169 పరుగులను ఇంగ్లండ్ ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా గెలిచింది. నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు అలెక్స్ హేల్‌స 86 పరుగులు, కెప్టెన్ జోస్ బట్లర్‌లు 80 పరుగులతో చెలరేగి ఆడారు. ఇంగ్లండ్ ముందు టీమిండియా బౌలింగ్ తేలిపోయింది. పేసర్లు, స్పిన్నర్లు ఏ ఒక్కరు కూడా ప్రభావంచూపించలేకపోయారు. పవర్‌ప్లేలో భారత్‌కేవలం 38 పరుగులు మాత్రమేచేసింది. చివరిలో విరాట్‌కోహ్లీ, పాండ్యా ఆదుకోవడంతో ఆమాత్రం స్కోరయినా దక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 168 పరుగులుచేసింది. ఓపెనర్లు కెఎల్‌రాహుల్ రోహిత్‌శర్మ మరోసారి నిరాశపరిచారు. ఓపెనింగ్‌జోడీ కేవలం తొమ్మిది పరుగులుమాత్రమేచేసింది. క్రిస్‌వోక్స్ వేసిన రెండో ఓవర్ నాలుగో బంతికే రాహుల్ ఐదు పరుగులుచేసాడు. నిర్లక్ష్యంగా ఆడి ఔట్ అయ్యాడు. రోహిత్‌శర్మ ఓర్పుతో ఉన్నట్లే కనిపించినా జోర్డాన్ వేసిన 8వ ఓవర్‌లో భారీషాట్ కొట్టబోయి బోల్తాపడ్డాడు. ఈ టోర్నీలో ఒక్కమ్యాచ్‌లోకూడా బోణి ఇవ్వని రాహుల్ రోహిత్ జోడీపై నెటిజన్లు విమర్శలు కురిపిస్తున్నారు. ఆడిన ఆరుమ్యాచ్‌ల్లో ఓపెనింగ్ అధ్వాన్నంగా ఉంది. ఈ టోర్నీలో రోహిత్ నెదర్లాండ్స్‌పై తప్ప మరే మ్యాచ్‌లోను చెప్పుకోదగ్గస్కోరు చేయలేదు. ఆరు మ్యాచ్‌లు కలిపి రోహిత్‌చేసిన పరుగులు 116 మాత్రమే. కీలకమైన సెమీఫైనల్‌లోనైనా చెలరేగుతారనుకుంటే తీవ్ర నిరాశపరిచారు.

ఇక చిన్న జట్లపైనే ఆడతాడనే అపవాదున్న కెఎల్‌రాహుల్ కీలకమైన సెమీస్‌లో మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్‌చేరాడు. రాహుల్ కెరీర్‌లో ఇది రెండో టి20 ప్రపంచకప్ సెమీఫైనల్. 2019లో కివీస్‌పై జరిగినప్రపంచకప్ సెమీఫైనల్‌లోనూ కేవలం ఒకపరుగుమాత్రమే చేసాడు. టీమిండియా ఓటమి పాలయినా కోహ్లీ మాత్రం మరో రికార్డు సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో నాలుగువేల పరుగులుసాధించిన తొలి ఆటగాడిగా కోహ్లీ ఘనత సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొత్తం 115 మ్యాచ్‌ల్లో 4008 పరుగులతో కోహ్లీ నంబర్‌వన్‌గా ఉన్నాడు. ఒక సెంచరీ, 36 అర్థసెంచరీలుకూడా ఉన్నాయి. ప్రస్తుత సిరీస్‌లోనూ అత్యధిక పరుగుల రికార్డు విరాట్‌దే కావడం విశేషం. ఆరుమ్యాచ్‌ల్లో 296 పరుగులుచేసి అగ్రస్థానంలోనిలిచాడు. టి20 ప్రపంచకప్‌పోటీల్లో 100 బౌండరీలుసాధించిన ఆటగాడిగా కోహ్లీ మరో రికార్డుసాధించాడు.

ఈమ్యాచ్‌లో భారత్‌తరపున హార్థిక్‌పాండ్యా, కోహ్లీ మాత్రమే ప్రతిభను చూపారు. చివరి ఓవర్లలో చెలరేగి ఆడిన పాండ్యా 33 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఐదు సిక్సుల సాయంతో 63 పరుగులుచేసాడు. కోహ్లీ 50 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27పరుగులు, సూర్యకుమార్ యాదవ్14, పరుగులుమాత్రమేచేసారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోర్డాన్ మూడు వికెట్లు, వోక్స్,రషీద్ తలో వికెట్‌తీసారు.



## టీమిండియాను వెంటాడిన వైఫల్యాలు

### ఓపెనర్ల వైఫల్యమే సెమీస్ ఓటమికి కారణం

**అడిలైడ్:** వరుసవిజయాలతో జోరుమీదున్న టీమిండియాకు ఇంగ్లీష్‌జట్టు బ్రేకులు వేసింది. ఓపెనర్లు ఇద్దరే వికెట్‌నష్టపోకుండా మ్యాచ్‌గెలిచి ఇంగ్లీష్ సత్తాచూపించారు. ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరి పాక్‌ను కూడా ఓడించి టైటిల్ గెలవాలన్న లక్ష్యంతోఉన్న టీమిండియాకు సెమీస్ మ్యాచ్ తీవ్రంగా నిరాశపరిచింది. టీమిండియా పది వికెట్లతేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఓపెనింగఝోడీ కెఎల్‌రాహుల్, రోహిత్‌లు ఆకట్టుకోలేకపోయారు. ఒకరురాణిస్తే మరొకరు విఫలం అయ్యారు. పాకిస్థాన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, జింబాబ్వే, ఇంగ్లండ్‌లపై ఆశించినస్థాయిలో వీరు రాణించలేదు. పవర్‌ప్లేలో ఇద్దరూ నిర్లక్ష్యంచూపించారు. పెద్దగా స్కోరు కూడా జట్టుకు రాలేదు. ఓపెనర్లు విఫలం కావడంతో వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ, మిడిలార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌పైనే భారం పడింది. వీరికి ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యకూడా తోడయ్యాడు. పాక్‌తోమ్యాచ్‌లో కోహ్లీ 82 పరుగులతో అజేయంగా నిలిస్తే పాండ్యా 40 పరుగులతో రాణించాడు. దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా ఓటమి చెందినా సూర్య 68 పరుగులతోరాణించాడు. నెదర్లాండ్స్‌పై 51, కోహ్లీ 62 పరుగులుచేసారు. బంగ్లాదేశ్‌తో కోహ్లీ 64 పరుగులచేసి నాటౌట్‌గా నిలిస్తే సూర్య 30 పరుగులుచేసి ఇన్నింగ్స్‌లోరాణించాడు. ఇక ఇంగ్లండ్ మ్యాచ్‌లో కోమ్లీ అర్థశతకం బాదినా భారీ అంచనాల నడుమ బరిలోకి దిగినసూర్య 14 పరుగులకే పెవిలియన్‌చేరడం తీవ్ర ప్రభావంచూపింది. హార్థిక్ పాండ్యా 33 బంతుల్లో 63 పరుగులుచేసాడు. టీమిండియా అతికష్టం మీద 168 పరుగులుచేసింది. పేసర్ లేకుండానే టీమిండియా ప్రపంచకప్ బరిలోకి దిగింది. సీనియర్‌పేసర్ షమీ జట్టులోకి వచ్చాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్టు భువనేశ్వర్‌కుమార్, యువ ఫాస్ట్‌బౌలర్ అర్షదీప్‌సింగ్, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్; పేస్ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యాలతో బలంగానే ఉన్నా బౌలింగ్ విభాగం విఫలం అయింది. లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను బెంచ్‌కేపరిమితంచేసారు. ఫైనల్‌కు చేరాల్సిన సెమీస్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో బౌలర్ల తీరు ఎంత తక్కువ చెప్పితే అంత మంచిది. టోర్నీ ఆసాంతం పవర్‌ప్లేలో దూకుడు చూపించలేకపోయింది. ఫీల్డింగ్‌కూడా చెత్తగా ఉంది. ఒకటిరెండు మ్యాచ్‌ల్లో కొన్ని సూపర్‌క్యాచ్‌లు మినహా అద్భుతాలేమీ జరగలేదు. ఇంగ్లండ్‌తోసెమీస్‌లో ఆడుతుంది టీమిండియాయేనా అన్న సందేహం వచ్చింది. పవర్‌ప్లేలో అయితే వికెట్‌నష్టపోయి 38 పరుగులేచేసింది. పాండ్యా మెరుపులు ఒక్కటే ఈమ్యాచ్‌లో టీమిండియా ఫ్యాన్స్‌కు కాస్త ఊరటనిచ్చింది. ఈ పరిణామాలతో ఓవైపు దాయాది పాక్ ఫైనల్‌కు చేరడం, టీమిండియా సెమీస్‌లోనే ఇంటిబాట పట్టడంతో రోహిత్‌శర్మ కెప్టెన్సీపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది కోహ్లీసేన సెమీస్ చేరకుండానే వెనుదిరిగిన అంశం తెలిసిందే. ఈసారైనా ట్రోఫీ సాధిస్తారన్న ఆశలను టీమిండియా రోహిత్‌సేన ఆవిరిచేసింది. ఆశలన్నీ అడియాసలుగానే మిగిలిపోయాయి.



## ఒత్తిడిని జయించలేకపోవడం వల్లే ఓటమి

### పోస్ట్‌మ్యాచ్ ఇంటర్వ్యూలో కెప్టెన్ రోహిత్

**అడిలైడ్:** ఇంగ్లండ్‌తో సెమీస్ గెలవలేకపోవడం ఘోర వైఫల్యం అని రోహిత్‌శర్మ అంగీకరించాడు. బంతితో ఏమాత్రం రాణించలేకపోయామని రోహిత్‌శర్మ అంగీకరించాడు. నాకౌట్ దశలోకి వచ్చేసరికి ఒత్తిడిని జయించాల్సిన అవసరం ప్లేయర్లకు ఉంటుందని, ఇక్కడ అది ఫలించలేదని విశ్లేషించాడు. ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై ఇంకా పాఠాలనునేర్పించాల్సిన అవసరం లేదనీ గుర్తుచేసాడు. ఐపిఎల్ ప్లే ఆఫ్స్ వంటి ఒత్తిడి మ్యాచ్‌లు ఆడిన అనుభవం తమ జట్టుప్లేయర్లకు ఉందని ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం వారికి ఉందని అన్నాడు. కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించిన విధానంకూడా సరిగ్గాలేదని రోహిత్ అన్నాడు. కొంత నెర్వస్ ఫీలయ్యారన్నాడు. అదేసమయంలో ఇంగ్లండ్ ఓపెనర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు. భువనేశ్వర్ సంధించిన తొలి ఓవర్ స్వింగ్ అయినా బంతిని సరైన చోట ల్యాండ్‌చేయలేకపోయినట్లు అంగీకరించాడు. బ్యాటర్లు ఎలాంటి షాట్లు ఆడకుండా కట్టిపడేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నామని అయితే అమలుచేయలేకపోయామన్నాడు. స్క్వేర్‌లెగ్ దిశగా భారీ పరుగులను ఇంగ్లండ్‌ఓపెనర్లురాబట్టుకున్నారని, అక్కడ కట్టడిచేయలేకపోయామని అన్నాడు. తాము ముందుగానే పసిగట్టినా బ్యాటర్ల దూకుడును నిలువరించలేకపోయినట్లు చెప్పాడు. బంగ్లా మ్యాచ్‌లో ఈ విషయంపై సక్సెస్ అయ్యామని, ఎక్కువ నెర్వస్ ఫీలవడంకూడా మ్యాచ్ ఓటమికి దారితీసిందని రోహిత్‌శర్మ అన్నాడు.



## ఐసిసి నంబర్‌వన్ ఎస్కైవై!

### 869 పాయింట్లతో టి20 ఫస్ట్‌ర్యాంక్

**న్యూఢిల్లీ:** టీమిండియా ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, అర్షదీప్‌సింగ్‌లు మంచి ర్యాంకులతో కొనసాగుతున్నారు. ఐసిసి విడుదలచేసిన టి20 బ్యాటింగ్ ర్యాంకుల్లో సూర్యకుమార్ అగ్రస్థానం సుస్థిరంచేసుకున్నాడు. ఆసీస్‌వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లోనూ కేవలం ఐదు మ్యాచ్‌ల్లో 200కిపైగా స్ట్రైకరేట్‌తో 225 పరుగులుచేసాడు. ఐసిసి ర్యాంకుల్లో 869 పాయింట్లుసాధించి తన తొలిర్యాంక్‌ను సూర్య నిలబెట్టుకోగలిగాడు. సూర్య తర్వాత మహ్మద్‌రిజ్వాన్ 830, దేవాన్ కాన్వే 779, బాబర్ ఆజమ్ 762, ఐడెన్ మార్క్రమ్ 748, టాప్ ఐదుగురి జాబితాలో ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక గ్రూప్‌స్టేజ్‌నుంచే వెనుదిరిగింది. ఆజట్టు టాప్ స్పిన్నర్ వనిందు హసరంగా మాత్రం ఐసిసి ర్యాంకుల్లో దూసుకుపోయాడు. బౌలింగ్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న రషీద్‌ఖాన్ 698 పాయింట్లను అధిగమించి హసరంగ 704 పాయింట్లుసాధించాడు. భారత యువబౌలర్ అర్షదీప్‌సింగ్ తన కెరీర్‌లోనే ఉత్తమ 23వ ర్యాంక్‌కు చేరాడు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో హార్థిక్ పాండ్య 187పాయిట్లతో మూడో ర్యాంక్‌తో టాప్‌ఐదులో ఉన్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 252 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

# వాణిజ్యం

## డిపాజిట్ల రూల్స్ మార్చిన ఆర్‌బిఐ



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఆర్‌బిఐ కొంతకాలం క్రితం ఎఫ్‌డికి సంబంధించిన నిబంధనలను మార్చింది. రెపోరేటును పెంచుతూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న తర్వాత అనేక ప్రభుత్వ, ప్రభుత్వేతర బ్యాంకులు కూడా ఎఫ్‌డిలపై వడ్డీరేట్లను పెంచడం ప్రారంభించాయి. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిబంధనలలో పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత మీరు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే, మీరు దానిపై తక్కువ వడ్డీని పొందుతారు. ఈ వడ్డీ సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీకి సమానంగా ఉంటుంది. ప్రస్తుతం బ్యాంకులు సాధారణంగా 5 నుంచి 10 సంవత్సరాల సుదీర్ఘకాల వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5శాతం కంటే ఎక్కువ వడ్డీని అందిస్తాయి. పొదుపు ఖాతాపై వడ్డీరేట్లు 3శాతం నుంచి 4శాతం వరకు ఉంటాయి. ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. ఆర్‌బిఐ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయి ఆ మొత్తాన్ని చెల్లించకపోయినా లేదా క్లెయిమ్ చేయకపోయినా పొదుపు ఖాతా ప్రకారం దానిపై వడ్డీ రేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిపై నిర్ణయించిన వడ్డీరేటు, ఏది తక్కువ అయితే అది ఇవ్వబడుతుంది. ఈ కొత్త నిబంధనలు అన్ని వాణిజ్య బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, సహకార బ్యాంకులు, స్థానిక ప్రాంతీయ బ్యాంకుల్లో డిపాజిట్లపై వర్తిస్తాయి. ఇంతకు ముందు మీ ఎఫ్‌డి మెచ్యూర్ అయినప్పుడు, మీరు దానిని ఉపసంహరించుకోకపోతే లేదా క్లెయిమ్ చేయకపోతే, మీరు ఇంతకుముందు ఎఫ్‌డిచేసిన అదే కాలానికి బ్యాంకు మీ ఎఫ్‌డిని పొడిగించేది. కానీ ఇప్పుడు మెచ్యూరిటీలో డబ్బును విత్‌డ్రా చేయకపోతే దానిపై ఎఫ్‌డి వడ్డీ లభించదు.

## ఇండిగో పెయింట్స్‌లో 'ఐసిఐసిఐ ప్రు' వాటా పెంపు

**ముంబై, నవంబరు 10:** ఇటీవల భారత కంపెనీల్లో అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, సెక్యూరిటీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ గోల్డ్‌మన్ శాచ్స్ ఇండిగో పెయింట్స్ లిమిటెడ్ షేర్లను కొనుగోలు చేసింది. గోల్డ్‌మన్ శాచ్స్ కన్ను ఇండిగో పెయింట్స్‌పై పడింది. తాజాగా కంపెనీకి సంబంధించిన 2,67,000 షేర్లను ఒక్కొక్కటి 1,343 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసింది. దీంతో మొత్తం పెట్టుబడి విలువ 35.85 కోట్ల రూపాయలకు చేరింది.



ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా ఇండిగో పెయింట్స్‌లో తన వాటాను పెంచుకుంది. ఒక్కో షేరును రూ.1,343 చొప్పున బ్లాక్ డీల్‌లో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఐసిఐసిఐ ఏకంగా 2,50,000 షేర్లను కొనుగోలుచేసింది. దీంతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ వాటాల విలువ రూ.33.57 కోట్లకు చేరుకుంది. జులై-సెప్టెంబర్ 2022 కాలంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో బీమా కంపెనీ 6,75,906 షేర్లు లేదా 1.42 శాతం వాటాను కలిగి ఉంది. తాజా కొనుగోలుతో మరో 0.53 శాతం వాటా పెరగనుంది. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అశోక ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, స్మాల్-క్యాప్ వరల్డ్ ఫండ్, ఇండిగో పెయింట్స్‌లో వాటాను కలిగి ఉన్న ఇతర ప్రముఖ విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు. జులై-సెప్టెంబర్ 2022 త్రైమాసికంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 6,41,953 షేర్లు లేదా 1.35 శాతం కలిగి ఉంది. ఇండిగో పెయింట్స్ జనవరి 2021లో ఐపిఓగా మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో షేర్ ధర బ్యాండ్ రూ.1488-రూ.1490 మధ్య కంపెనీ నిర్ణయించింది. అయితే ఫిబ్రవరి 2021లో స్టాక్ ఎక్చేంజీల్లో రూ.2607.50 వద్ద లిస్ట్ చేయబడింది.

## మార్కెట్లను వీడని నష్టాలు



**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు అప్రమత్తమయ్యాయి. ఆసియా-పిసిఫిక్ సూచీలు అదే దారిలో కొనసాగాయి. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు కూడా అప్రమత్తత పాటిస్తున్నాయి. చివరికి సెన్సెక్స్ 419.85 పాయింట్లు నష్టపోయి 60,613.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.80 పాయింట్లు క్షీణించి 18,028.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.76 రూపాయల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రూ.55,575 కోట్ల జిఎస్‌టి ఎగవేత

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రెండేళ్లలో 55,575 కోట్ల రూపాయలు విలువ చేసే జిఎస్‌టి మోసాలను గుర్తించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఖాజానాకు ఈ రకంగా నష్టం కలిగించిన దాదాపు 700 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జిఎస్‌టి ఇంటెలిజెన్స్‌కు చెందిన డైరెక్టరేట్ జనరల్ (డిజిజిఐ) అధికారులు 22,300 నకిలీ జిఎస్‌టి ఐడి నంబర్లను గుర్తించినట్లు వెల్లడించారు. జిఎస్‌టి సంబంధిత మోసాలను గుర్తించేందుకు 2020 నవంబరు 9న ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. నాటి నుంచి ఇప్పటి వరకు ఈ మోసాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసుల్లో ఎంత మొత్తం రికవరీ చేశారనే అంశాన్ని జిఎస్‌టి అధికారులు




వెల్లడించలేదు. విశ్వసనీయ సమాచారం, డిజిజిఐ, డిఆర్ఐ, ఆదాయ పన్ను, ఇడి, సిబిఐ మధ్య సమన్వయం వల్లే నిందితుల గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. జిఎస్‌టి ఎగవేతను అరికట్టేందుకు అధికారులు పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. రిజిస్ట్రేషన్ తనిఖీ, ఇ-వే బిల్లులు, జిఎస్‌టి రిటర్నుల ధ్రువీకరణ, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయింపై పరిమితి వంటి చర్యలతో ఎగవేతను అరికడుతున్నారు. ఫలితంగానే నెల వారీ జిఎస్‌టి వసూళ్లు రికార్డుస్థాయిలో పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

## క్షీణించిన టాటా మోటార్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టాటా మోటార్స్ ఫలితాలు అనుకున్నస్థాయిలో లేకపోవడంతో గురువారం సంస్థ షేరు 5శాతం పతనమైంది. జాగ్వార్ ల్యాండ్ ఓవర్ అమ్మకాలు ఆశ్చర్యపరిచినా, దేశీయ లాభాలు ఈ అంచనాలను అందుకోలేక మార్కెట్‌ను నిరాశపరిచాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర నష్టాలు భారీగా తగ్గి రూ.945 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయంలో ఏకంగా రూ.4,442 కోట్ల నష్టం వచ్చింది. ఆదాయం కూడా రూ.62,246 కోట్ల నుంచి 80,650 కోట్ల రూపాయలకు చేరింది. ఇక స్టాండెలోన్ నికర నష్టాలు కూడా రూ.659 కోట్ల నుంచి తగ్గి రూ.293 కోట్లకు పరిమితయ్యాయి. మొత్తం ఆదాయం 11,197 కోట్ల రూపాయల నుంచి 15,142 కోట్ల రూపాయలకు చేరింది.


## యాక్సిస్ బ్యాంకు షేర్లు డల్

**ముంబై, నవంబరు 10:** యాక్సిస్ బ్యాంకు షేర్లు భారీగా నష్టపోయాయి. గురువారం బ్యాంకు షేరు దాదాపు 3శాతం క్షీణించి, 848.20 రూపాయల వద్ద ఉంది. అయితే మార్కెట్లో స్టాక్ నష్టాలకు కేంద్ర ప్రభుత్వం తన వాటాలను విక్రయించాలని ఆలోచనలో ఉండడమేనని వెల్లడైంది. యాక్సిస్‌లో ప్రభుత్వం స్పెసిఫైడ్ అండర్‌టేకింగ్ ఆఫ్ ద యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కింద దాదాపు 1.55శాతం వాటాను కలిగి ఉంది. అంటే మొత్తం 4.65 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ పెట్టుబడుల విలువ దాదాపు రూ.4 వేల కోట్ల కంటే పైనే. ఒకవేళ ఇదే గనుక జరిగితే ప్రభుత్వం పూర్తిగా యాక్సిస్‌బ్యాంకు నుంచి వైదొలిగినట్లువుతుంది. అమెరికాలోని బోస్టర్ ఆధారితబైన్ కేపిటల్ ఈ రోజు మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా యాక్సిస్ బ్యాంకులో 1.24శాతం వాటాను విక్రయించింది. ఈ షేర్ల విక్రయ విలువ దాదాపు రూ.3,400 కోట్లుగా ఉంది. వరుసగా కంపెనీ షేర్ల ధర పతనం కావడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా తమ సంపదను కోల్పోయారు. పదిరోజులకాలంలో యాక్సిస్‌బ్యాంకు పెట్టుబడిదారుల్లో కలవరం మొదలైంది. ప్రస్తుతం యాక్సిస్ బ్యాంకు మార్కెట్ విలువ రూ.2.61 లక్షల కోట్లుగా ఉంది.



## బేయర్ షేరుకు రూ.100 డివిడెండ్

**ముంబై, నవంబరు 10:** దేశంలో పంట రక్షణలో బేయర్ అగ్రో కెమికల్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది. పంట సంరక్షణ, విత్తనాలు, పర్యావరణ శాస్త్రాల్లో కంపెనీకి మంచిగుర్తింపు ఉంది. తాజాగా ఫలితాలు విడుదల చేసిన కంపెనీ ఒక్కో షేరుకు రూ.100 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించి కంపెనీ బోర్డు డైరెక్టర్లు సెబీకి తెలిపారు. దీనికి ఈ నెల 19ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. షేర్‌హోల్డర్లకు డిసెంబర్ 8న డివిడెండ్ బదలీ చేయబడుతుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ 21,344.80 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో కంపెనీ లాభం 162.6 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత సంవత్సరం ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.154.1 కోట్లుగా ఉంది. ఈ కాలంలో లాభాల్లో 5.51 శాతం వృద్ధి నమోదైంది. గురువారం ఎన్ఎస్ఇలో ఈ షేరు రూ.4,735 వద్ద ట్రేడయింది. షేర్ యేడాది గరిష్ట ధర రూ.5,667.75 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.4,218.05గా ఉంది.



## ట్విట్టర్ ఖాతాలకు 'అధికారిక' ట్యాగ్..మళ్లీ వెనక్కి

**వాషింగ్టన్, నవంబరు 10:** ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన అపర కుబేరుడు ఎలాన్ మస్క్, ఇప్పటికే ఈ మాధ్యమంలో అనేకమార్పులకు శ్రీకారం చుట్టారు. ట్విట్టర్ ఖాతాల బ్లూ టిక్ కోసం నెలకు 8 డాలర్లు వసూలు చేస్తామని వెల్లడించారు. అయితే దీని వల్ల నకిలీ ఖాతాలు కూడా బ్లూ టిక్‌ను పొందే ప్రమాదముందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో ట్విట్టర్ 'అధికారిక' ట్యాగ్ అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది. ప్రభుత్వ అధికారిక ఖాతాలు, ప్రముఖ వ్యాపార ప్రొఫైళ్లకు ఈ ట్యాగ్‌ను జత చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అన్నట్లుగానే బుధవారం సాయంత్రం నుంచి కొన్ని ఖాతాలకు ఈ అధికారిక ట్యాగ్‌ను జత చేశారు. భారత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు పలు మీడియా సంస్థల ఖాతాలకు ఈ ట్యాగ్ కనిపించింది. అయితే వీరితో పాటు కొందరు ప్రభుత్వేతర వ్యక్తుల ఖాతాలకు కూడా ఈ బ్యాడ్జ్ జతచేయడం గందరగోళానికి దారితీసింది. దీంతో గంటల వ్యవధిలోనే ఈ ఫీచర్‌ను ట్విట్టర్ తొలగించింది. ఈ మార్పును గుర్తిస్తూ అమెరికన్ యూట్యూబర్ మార్కస్ బ్రౌన్‌లీ ట్వీట్ చేశారు. తొలుత తన ఖాతాకు అధికారిక ట్యాగ్ వచ్చిందని పేర్కొన్న బ్రౌన్‌లీ ఆ తర్వాత అది కనిపించకుండా పోయిందని తెలిపారు. దీనికి ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. ఇప్పుడే దాన్ని తొలగించామని రాసుకొచ్చారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.